RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in



14 మే 2025 బుధవారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:20 | సంచిక:296

## జమ్ముకశ్మీర్‌లో భారీ ఎన్‌కౌంటర్ ముగ్గురు ఉగ్రవాదుల హతం

శ్రీనగర్ మే 13 : పహల్‌గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడి తర్వాత భారత సైన్యం ఉగ్రవాదులను మట్టుపెట్టే పనిలో పడింది. ఈ క్రమంలోనే ఆపరేషన్ సింధూర్ నిర్వహించి.. పాకిస్థాన్, పిఒకెలలోని ఉగ్రవాద స్థావరాలపై భారత్ దాడి చేసింది. మరోవైపు భద్రతా బలగాలు భారత్‌లో తలదాచుకున్న ఉగ్రవాదలను అంతం చేస్తున్నారు. తాజాగా జమ్ముకశ్మీర్‌లో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. షోపియాన్ ప్రాంతంలో జరిగిన ఈ ఎన్‌కౌంటర్‌లో లష్కరే తోయిబాకు చెందిన ముగ్గురు ఉగ్రవాదులను మట్టుబెట్టారు. ఈ ఘటనలో మరో ఇద్దరు ఉగ్రవాదులను అదుపులోకి తీసుకున్నారు. తొలుత కుల్గాం ప్రాంతంలో భద్రతా బలగాలు, ఉగ్రవాదుల మధ్య కాల్పులు ప్రారంభమయ్యాయి. అవి అలా పెరుగుతు షోపియాన్ వరకూ విస్తరించాయి. ఉగ్రవాదలను హతం చేసేందుకు ఆర్మీ, పారామిలిటరీ బలగాలు కొన్ని గంటలుగా కృషి చేస్తున్నాయి.



### ఆదంపుర్ ఎయిర్బేస్కు వెళ్లిన ప్రధాని మోదీ

పంజాబ్ ప్రధాని నరేంద్రమోదీ మంగళవారం పంజాబ్లోని ఆదంపుర్ ఎయిర్బేస్ను సందర్శించారు. అక్కడ ఉన్న సైనికులతో మాట్లాడారు. ఆపరేషన్ సిందూర్, భారత్-పాక్ కాల్పుల విరమణకు అంగీకరించిన నేపథ్యంలో ఆయన పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది.

## భారత్-పాక్ మధ్య ఉద్రిక్తత.. చైనా కీలక వ్యాఖ్యలు



న్యూ డిల్లీ మే 10 ;ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు నేపథ్యంలో చైనా కీలక వ్యాఖ్యలు చేసింది. ఇరు దేశాలు సంయమనం పాటించాలంటూ చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రకటన విడుదల చేసింది. రెండు దేశాల మధ్య పరిస్థితులను ఎప్పటికప్పుడు నిశితంగా గమనిస్తున్నామన్నారు. సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకోవాలని సూచించారు. అవసరమైతే, సమస్యను పరిష్కరించేందుకు నిర్మాణాత్మక పాత్ర పోషించేందుకు చైనా సిద్ధమేనని పేర్కొన్నారు.కాగా, ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్ లోని పహల్గామ్ లో జరిగిన ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత సాయుధ దళాలు.. పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్ లోని 9 ప్రధాన ఉగ్రస్థావరాలను లక్ష్యంగా దాడులు చేశారు. ఇందులో భారీగా ఉగ్రవాదులు మరణించారు. దీంతో పాక్.. భారత్ పై డ్రోన్లు, మిస్సైల్స్ తో దాడులకు తెగబడుతోంది. పాక్ దాడులను భారత సైన్యం సమర్ధవంతంగా

# హరీష్ రావు అబద్దాలు మానుకో

**నిజాలు ఇదిగో... అబద్ధాలు మానుకో**

**హరీష్ రావుకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హితవు**

**యాసంగిలో ధాన్యం కొనుగోళ్లలో రాష్ట్ర ప్రభుత్వం రికార్డు**

**ఇప్పటి వరకు కొనుగోళ్లు 65 శాతం పూర్తి**

**కిందటేడాది కంటే 44 శాతం అధికం**

**రెండేళ్ల యాసంగి సీజన్ తో పోల్చి చూస్తే 120 శాతం అధికంగా కొనుగోళ్లు**

**నేటి సాయంత్రానికి కొనుగోలు చేసిన ధాన్యం 43.10 లక్షల మెట్రిక్ టన్నులు**

**2022-23 తో పోల్చి చూస్తే కొనుగోలు చేసిన ధాన్యం 23.48 లక్షల మెట్రిక్ టన్నులు అధికం**

**గతేడాదితో పోల్చి చూస్తే 13.22 లక్షల మెట్రిక్ టన్నులు అధికం**

**రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం ప్రారంభించిన కొనుగోలు కేంద్రాలు 8,245**

**గతేడాదితో పోల్చి చూస్తే అదనంగా 1,067 కొనుగోలు కేంద్రాలు**

**6.58 లక్షల రైతులనుండి ధాన్యం కొనుగోలు**

**కొనుగోలు చేసిన ధాన్యంలో 27.75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దొడ్డు రకాలు,15.35 లక్షల మెట్రిక్ టన్నులు సన్నాలు**

**ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యం విలువ 9999.36 కోట్లు**

**ఇప్పటి వరకు ప్రభుత్వం చెల్లించింది 6,671 కోట్లు ,యాసంగి లోనూ సన్నాలకు 500 బోనస్ చెల్లించాల్సిన బోనస్ మొత్తం 767 కోట్లు**

**సోషల్ మీడియా వేదికగా మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి**



ధాన్యం కొనుగోలు అంశంలో అబద్దాలు మానుకోవాలని మాజీ మంత్రి హరీష్ రావుకు రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి హితవు పలికారు. ప్రతిరోజు అబద్దాలను ప్రచారం చేస్తూ అవే నిజాలుగా ప్రజలను భ్రమింపచేసే ప్రయత్నం మానుకోవాలని ఆయన ఉద్భోధించారు.

ఉన్నది లేనట్లు లేనిది ఉన్నట్టు అసత్య ప్రచారం చేస్తూ ప్రజలను ధాన్యం కొనుగోలు విషయంలో హరీష్ రావు తప్పు దోవ పట్టిస్తున్నారని ఆయన విరుచుకుపడ్డారు

ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ఆయన ఒక ప్రకటన పోస్ట్ చేశారు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక మీరు గొప్పగా ప్రచారం చేసుకున్న కాళేశ్వరం నిరుపయోగంగా మారిన ఖరీఫ్, రబి సీజన్లను కలిపి దిగుబడి అయిన ధాన్యం 281లక్షల మెట్రిక్ టన్నులని ఆయన వివరించారు.

యాసంగి సీజన్ లో ఇప్పటికే 65 శాతం మేర ధాన్యం కొనుగోళ్లు పూర్తి అయ్యాయని కిందటేడాది కంటే 44 శాతం అధికమని గడిచిన రెండేళ్ల యాసంగి సీజన్ తో పోల్చి చూస్తే 120 శాతం అధికంగా కొనుగోళ్లు జరిగాయని ఆయన వివరించారు.

యాసంగి సీజన్ లోనూ ధాన్యం దిగుబడి లో తెలంగాణా రాష్ట్రం రికార్డు సాదించిందని ఆయన పేర్కొన్నారు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఖరీఫ్ సీజన్ లో 66.7 లక్షల ఎకరాలు సాగు చేస్తే 153.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అయ్యిందని, ప్రస్తుత యాసంగి సీజన్ లో 55 లక్షల ఎకరాల్లో సాగుచేస్తే 127 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అంచనా వేస్తున్నామన్నారు.అంటే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరం వ్యవదిలోనే ఖరీఫ్, రబీ సీజన్ లు కలిపి దిగుబడి అయ్యో మొత్తం కలిపి 280 లక్షల మెట్రిక్ టన్నులన్నారు. ధాన్యం దిగుబడి లో ఇదో చారిత్రాత్మకమైన రికార్డు గా ఆయన అభివర్ణించారు

ఈ యాసంగి సీజన్ లో రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు 65 శాతం మేర ధాన్యం కొనుగోలు పూర్తి చేసిందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

ఈ రోజు సాయంత్రం వరకు ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యం 43.10 లక్షల మెట్రిక్ టన్నులని ఆయన వెల్లడించారు.

ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా విడుదల చేసిన ప్రకటనలో ధాన్యం కొనుగోలు వివరాలను సమగ్రంగా వివరించారు.

2023-24 యాసంగి సీజన్ తో పోల్చి చూసినప్పుడు ఈ యాసంగి సీజన్ లో ప్రభుత్వం ఈ రోజు సాయంత్రం వరకు కొనుగోలు చేసింది 23.48 లక్షల మెట్రిక్ టన్నులు అధికంగా ఉన్నాయాన్నారు.

అదే విదంగా 2023-24 అంటే గతేడాదితో పోల్చి చూస్తే కూడా ప్రభుత్వం తాజగా కొనుగోలు చేసింది 13.22 లక్షల మెట్రిక్ టన్నులు అధికంగా కొనుగోలు చేశామన్నారు

రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం ప్రారంభించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలు 8,245 అని గతేడాది కంటే అదనంగా 1,067 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామన్నారు.

ఈ యాసంగి సీజన్ లో 60.14 లక్షల ఎకరాలలో రైతులు సాగు చేయగా లక్షా 29 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అవ్వుతుందని అంచనా వేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు

అందులో 70.13 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తున్నట్లు ప్రభుత్వం అంచనా వేస్తోందన్నారు

ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 6.58 లక్షల మంది రైతుల నుండి ప్రభుత్వం ధాన్యాన్ని కొనుగోలు చేసిందన్నారు.

ప్రభుత్వం కొనుగోలు చేసిన 43.10 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యంలో 27. 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాం దొడ్డు రకాలని,15.35 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాం సన్నాలు ఉన్నట్లు ఆయన తెలిపారు.

ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యాం మొత్తం విలువ 9,999.36 కోట్లు అని ఇప్పటి వరకు ప్రభుత్వం రైతులకు చెల్లించిన మొత్తం 6,671 కోట్లు అని ఆయన తెలిపారు.

ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల వ్యవధిలోనే రైతుల ఖాతాలలో నగదును జమ చేస్తున్నామన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం సన్నాలను ప్రోత్సాహించేందుకు గాను అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సన్నాలకు బోనస్ పథకం యాసంగి లోనూ అమలు పరుస్తున్నట్లు ఆయన చెప్పారు.

సన్నాలకుజి

క్వింటా ఒక్కింటికీ 500 రూపాయల బోనస్ ను చెల్లిస్తున్నట్లు ఆయన తెలిపారు

ప్రభుత్వం కొనుగోలు చేసిన సన్నాలకు అందించాల్సిన బోనస్ మొత్తం 767 కోట్లు అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆ ప్రకటనలో తెలిపారు.వివరాలు ఇలా ఉంటే హరీష్ రావు చేసిన ప్రకటన ప్రజలను తప్పు దోవ పట్టించే విదంగా ఉందని ఆయన ఆక్షేపించారు.

## రాజాపూర్ వాసుల పూర్తిస్థాయిలో సమస్యలు పరిష్కరిస్తా రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు.



వార్తా 2 లో

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది.

### పలు అంశాలపై ముఖ్యమంత్రితో చర్చించిన, ఆది శ్రీనివాస్.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మంగళవారం రోజున హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ ముఖ్యమంత్రితో పలు విషయాలపై చర్చించడం జరిగింది. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధిపై, జిల్లాకు సంబంధించిన పలు అంశాలపై ముఖ్యమంత్రితో చర్చించడం జరిగింది. ఆలయ అభివృద్ధికై ఇటీవల శృంగేరి పీఠం వెళ్లి అనుమతులు తీసుకొని రావడం జరిగింది అని త్వరలోనే టెండర్ ప్రక్రియ పూర్తి కానున్నట్లు ఆయన తెలిపారు. అలాగే జరుగుతున్న పలు పరిణామాల గురించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. రేవంత్ రెడ్డి త్వరితగతిన అభివృద్ధి పనులు ప్రారంభించాల్సిందిగా ఆయన సూచించారు.



## అభివృద్ధి పనులను ప్రారంభించిన కోలన్ హన్మంత్ రెడ్డి

**కుత్బుల్లాపూర్ ప్రజాబలం ప్రతినిధి:**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి పరిధిలోని రాజీవ్ గాంధీ నగర్ లో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో బస్తి వాసులు తీవ్ర ఇబ్బంది గురవడంతో బస్తి వాసులు గత నెల కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి దృష్టికి తీసుకు రాగ సదురు కమీషనర్ తో మాట్లాడి స్పెషల్ ఫండ్స్ ద్వారా మంజూరు చేయించి మంగళవారం నాడు డ్రైనేజీ పనులను ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొని అభివృద్ధి పనులను ప్రారంభించారు అనంతరం బస్తి వాసులు హర్షం వ్యక్తం చేస్తూ కోలన్ హన్మంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంసీ జనరల్ సెక్రటరీ కోలన్ జీవన్ రెడ్డి, డివిజన్ టి సాయి రాజ్, శ్రీనివాస్ గౌడ్, మేడ్చల్-మల్కాజ్గిరి యూత్ కాంగ్రెస్ సెక్రటరీ ఏరోళ్ల విష్ణు, శ్రీశైలం, వీరేష్, గంగాధర్, ఎండి ఫరీద్, ఎండి అలీ, ఎండి ముజుబ్, కాబ్రల్, లక్ష్మి నారాయణ, రామ, నవ్య, చిన్న సాయిలు పాల్గొన్నారు

ప్రజాబలం

14 మే 2025 బుధవారం

# రిజర్వేషన్లపై కులగణన ప్రభావం

భారత దేశంలో బ్రిటిష్ పాలనా కాలం నుండే జనాభాను లెక్కించడం మొదలైంది. 1881లో మొదలైన జనగణన ప్రతి పదేళ్ళకోసారి లెక్కించడం జరుగుతున్నది. 1931 జనగణన వరకు కులాల వివరాల్ని కూడా సేకరించేవారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 1951లో జరిగిన జనగణన నుండి షెడ్యూల్డు కులాలు, తెగల వారిని మినహాయించి మిగిలిన కులాల వివరాల్ని నమోదు చేయడం లేదు. 2021 లో జరగాల్సిన జనగణన కరోనా మహమ్మారి వల్ల జరగలేదు. వివిధ రాష్ట్రాలో అసెంబ్లీ ఎన్నికలు, తదనంతరం లోక్‌సభ ఎన్నికలు జరగడంతో జనాభా లెక్కలు వాయిదా పడుతూ వచ్చాయి. దేశవ్యాప్తంగా జనగణనతో పాటు కులగణన కూడా చేయాలని కాంగ్రెస్ పార్టీతో సహా అన్ని ప్రతిపక్ష పార్టీలు డిమాండ్ చేస్తూ వస్తున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్రం అనూహ్యంగా జనాభా లెక్కలతోపాటు కులగణన కూడా చేయనున్నట్లు ప్రకటించింది. జనాభా లెక్కలు అనే అంశం భారత రాజ్యాంగంలోని కేంద్ర జాబితాలో పేర్కొనబడిన అంశం కాబట్టి కేంద్రమే సమగ్రంగా జనగణన చేస్తామని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రకటించారు. భారత దేశమంటే భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక. వివిధ మతాలు, కులాలు, ప్రాంతాలు, భాషలు, సంస్కృతులు, ఆచార వ్యవహారాలు ఎన్ని ఉన్నా మనమంతా భారతీయులమనే భావన ఇక్కడి ప్రజల్లో బలంగా ఉంటుంది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత జరిగే ఎనిమిదో జనగణన ఇది. దీంట్లో కులాలవారీగా వివరాల్ని సేకరించడం ద్వారా దేశంలో ఉన్న 28 రాష్ట్రాలు, 8 కేంద్ర ప్రాంత పాలిత ప్రాంతాల్లో ఆయా సామాజిక వర్గాల్లోని కులాల జనాభాతోపాటు వారి సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులు, విద్య, ఉద్యోగ ఉపాధి అవకాశాల్లో వారి వాటా కూడా తెలిసే అవకాశం ఉంటుంది. దేశంలో జనాభాను ఒసి, బిసి, ఎస్‌సి, ఎస్‌టి సామాజిక వర్గాలుగా వర్గీకరించారు.

అయితే ఒక్కో కులం, ఒక్కో రాష్ట్రంలో, ఒక్కో వర్గంలో ఉంటుంది. వివిధ రాష్ట్రాల్లో ఆయా కులాల సామాజిక, ఆర్థిక వెనకబాటు ఆధారంగా ఈ విధంగా వర్గీకరించబడ్డాయని చెప్పవచ్చు. ఒక రాష్ట్రంలో ఒక సామాజిక వర్గం ఒసి జాబితాలో ఉంటే మరో రాష్ట్రంలో బిసి జాబితాలో చేర్చబడింది. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో 1976 వరకు బిసి జాబితాలో ఉన్న కొన్ని కులాల్ని ఎస్‌టి జాబితాలోకి చేర్చడం జరిగింది. ఇప్పటికీ చాలా కులాలు తమను బిసి, ఎస్‌సి, ఎస్‌టిల జాబితాలో చేర్చాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్ని డిమాండ్ చేస్తున్నాయి. జనాభా లెక్కలతోపాటు కులాల వారీగా వివరాల్ని సమగ్రంగా సేకరించడం వల్ల దేశవ్యాప్తంగా ఏయే కులాలు సామాజిక, ఆర్థిక, రాజకీయ వెనకబాటుకు గురయ్యాయో తెలుసుకునే అవకాశం ఉంటుంది. దీని ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూపొందించే సంక్షేమ పథకాలకు అర్హులైన లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరిగే వీలుంటుంది. గత లోక్‌సభ ఎన్నికల్లో దేశ వ్యాప్తంగా కులగణన జరపాలని పెద్ద ఎత్తున కాంగ్రెస్ ప్రచారం చేసింది. తాము అధికారంలోకి వస్తే రిజర్వేషన్ పరిమితిని తొలగిస్తామని కూడా చెప్తోంది. దేశవ్యాప్తంగా పౌరులందరికీ విద్య, ఉద్యోగావకాశాలతోపాటు, సామాజిక, ఆర్థిక, రాజకీయ సమానత్వాన్ని కల్పించడం రిజర్వేషన్ ముఖ్య ఉద్దేశంగా చెప్పవచ్చు. 2011 జనగణన ప్రకారం దేశంలో ఎస్‌సి సామాజిక వర్గజనాభా 16.6% అయితే వారికి 15% రిజర్వేషన్, ఎస్‌టి జనాభా 8.6% అయితే వారికి 7.5% రిజర్వేషన్ అమలవుతుంది. ఒబిసి జాబితాలో ఉన్న వారికి 27% రిజర్వేషన్ అమలు అవుతుంది. అయితే ఒబిసి జనాభా ఒక్కో రాష్ట్రంలో ఒక్కోలా ఉంది. పేదరికానికి కులం, వర్గంతో సంబంధం లేదని 2019 లో కేంద్ర ప్రభుత్వం ఒసిల్లోని పేదల కోసం ఎస్‌సి, ఎస్‌టి, బిసి వర్గాల రిజర్వేషన్ ప్రయోజనాలకు నష్టం వాటిల్లకుండా 103 వ రాజ్యాంగ సవరణ ద్వారా ఇడబ్లుఎస్ చట్టం తీసుకువచ్చి 15(6), 16(6) ఆర్టికల్స్ ప్రకారం 10% రిజర్వేషన్‌ను కల్పించింది. దీంతో దేశంలోని ఒసి, బిసి, ఎస్‌సి, ఎస్‌టి వర్గాల్లో అర్హులైన ప్రతి వ్యక్తికి రాజ్యాంగబద్ధంగా రిజర్వేషన్ ఫలాలు దక్కేందుకు అవకాశం ఏర్పడింది. రిజర్వేషన్ అనే అంశం సమాజంలోని సామాజిక న్యాయం, సమానత్వం, చట్టపరమైన పరిమితుల మీద ఆధార పడి ఉంటుంది. ఈ అంశం పై భారత సుప్రీంకోర్టు 1992లో ఇందిరా సాహ్నీ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో 50% పరిమితిని నిర్దేశించింది. తెలంగాణలో కాంగ్రెస్ 2023 ఎన్నికల్లో బిసిలకు కామారెడ్డి డిక్లరేషన్‌లో 42% రిజర్వేషన్ హామీ ఇచ్చింది. అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ వ్యాప్తంగా కులగణన నిర్వహించి రాష్ట్ర జనాభా 3.70 కోట్లని తెలిపింది. దేశంలో రిజర్వేషన్ పెంపు అంశం తెర మీదకు వచ్చినపుడు అందరికీ తమిళనాడులో అమలవుతున్న రిజర్వేషన్ విధానం గుర్తుకు వస్తుంది. కానీ అక్కడ ఈ అంశాన్ని రాజ్యాంగంలోని 9 వ షెడ్యూల్‌లో చేర్చడం వల్ల న్యాయ సమీక్షకు అతీతంగా మారింది. 2007లో వచ్చిన ఐ.ఆర్ కోయల్హో కేసులో సుప్రీం కోర్టు తీర్పు చెబుతూ 9 వ షెడ్యూల్‌లో చేర్చిన అంశాలు రాజ్యాంగ మౌలిక స్వరూపానికి విరుద్ధంగా ఉండరాదని, అవి న్యాయ సమీక్షకు అతీతం కావని పేర్కొంది. రిజర్వేషన్ పెంపు అంశం కేంద్ర పార్లమెంటు అధికార పరిధిలో రాజ్యాంగ సవరణతో ముడిపడి ఉంటుంది. దేశవ్యాప్తంగా జనగణనతో పాటు కుల గణన కూడా నిర్వహించనున్నట్లు కేంద్రం ప్రకటించిన నేపథ్యంలో ఈ ప్రభావం రిజర్వేషన్ల పై ఏ విధంగా ఉండబోతుందో అన్నదానికి కాలమే సమాధానం చెప్తుంది.

# రాజాపూర్ వాసుల పూర్తిస్థాయిలో సమస్యలు పరిష్కరిస్తా రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు.

కమాన్ పూర్ రామగిరి మండలంలోని రాజాపూర్ వాసుల భూ నిర్వాసితుల సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరిస్తానని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. హైదరాబాద్ లోని సచివాలయంలో రాజాపూర్ గ్రామం సింగరేణి తో ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్న వాటి గురించి తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి తెలయపరుస్తున్న మంథని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోట్ల తిరుపతి యాదవ్ మరియు రాజపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు పుల్లల కొమురయ్ అది విన్న మంత్రి సింగరేణి సీ అండ్ ఎండి బలరామ్ నాయక్ తో ఫోన్ లో మాట్లాడి రాజాపూర్ కి సంబంధించిన రాజపూర్ గ్రామానికి తరలించే ఫైల్ రెడీ చెయ్యమని చెప్పడం మంత్రి చెప్పడం జరిగింది.రాజపూర్ గ్రామ సమస్యలు సింగరేణి తో ఎదుర్కొంటున్న సింగరేణి ఆర్జీ 3 ఓసిపి 2 ఉపరితల గనీ వలన రాజాపూర్ గ్రామానికి జరుగుతున్న తీవ్రమైన అనర్థాల గురించి, పెద్దపెల్లి జిల్లా రామగిరి మండలం రాజాపూర్ గ్రామం మంథని నియోజకవర్గం ఓసిపి టు ఉపరితల గనికి 200 మీటర్ల దూరంలో ఉన్నది ఉపరితల గని గ్రామానికి అతి చేరువలో ఉన్నందున గనిలో నిర్వహిస్తున్న భారీ పేలుళ్ల వలన అట్టి గ్రామంలో ఇండ్లపై పెద్ద పెద్ద రాళ్లు వచ్చి పడడంతో పాటు గ్రామంలో ఇండ్లు బీటలు వారుతున్నాయి. బ్లాస్టింగ్ మూలంగా వెలువడిన దుమ్ము దూళి నేరుగా వచ్చి గ్రామంలో చేరుతున్నది దీంతో గ్రామ ప్రజలు తీవ్రమైన అనారోగ్య సమస్యల పాలవుతున్నారు. సింగరేణి అధికారులకు గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందుల సమస్యలను ఎన్నోసార్లు విన్నవించుకున్నా గాని వారు కనీసం కూడా పట్టించుకున్న పాపాన పోలేదు అని తెలిపారు. సింగరేణి బ్లాస్టింగ్ మూలంగా ఇండ్లకు పగుళ్లు ఏర్పడితే దానిని భూకంపంగా చిత్రీకరిస్తూ జిల్లా కలెక్టర్ గారికి తప్పుడు నివేదికలను సింగరేణి అధికారులు అందించారు. దీనిపై విచారణ నిర్వహించిన జిల్లా కలెక్టర్ అవి సింగరేణి బ్లాస్టింగ్ వల్లనే ఇండ్లకు పగుళ్లు ఏర్పడినవి అని నిర్ధారించారు. ఈనెల 27రోజున జరిగిన సింగరేణి బ్లాస్టింగ్ సమయంలో నేరుగా పెద్ద పెద్ద బండ రాళ్లు వచ్చి గ్రామం పై పడగా ఓ మహిళకు గాయం అయింది అని పేర్కొన్నారు. అక్కడే ఉన్న చిన్న బాలుడికి ప్రాణాపాయం తప్పింది అనే గ్రామస్తులు మంత్రిగా వివరించారు. ఆ సమయంలో ప్రజలు అక్కడ లేకపోవడం వలన పెను ప్రమాదం తప్పింది. సింగరేణి అధికారులు అడుగడుగునా మానవ హక్కులను ఉల్లంఘిస్తున్నారు అంతేగాక అట్టి గ్రామానికి సంబంధించిన ఇళ్ల రికార్డులను అధికారులు 2015-16 ఆర్థిక సంవత్సరం లో తీసుక వెళ్ళినారు. దానివలన గ్రామ ప్రజల వాళ్ళ అవసరాలకు ఇండ్లను నిర్మించుకుందామనుకుంటే గ్రామపంచాయతీ పర్మిషన్లు ఇవ్వడం లేదు అదేవిధంగా గ్రామ ప్రజలు తమ వ్యక్తిగత అవసరాల కోసం ఇండ్లను తనాఖా పెట్టి లోన్లు తీసుకుందామని బ్యాంక్ అధికారుల దగ్గరికి వెళితే మీది సింగరేణి ప్రభావిత గ్రామమని దానికి మేము ఎలాంటి లోన్లు మంజూరు చేసేది లేదని తేల్చేసి చెప్పిస్తున్నారు అని పేర్కొన్నారు. దీనివలన గ్రామ ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా సింగరేణి సంస్థ అభివృద్ధికి వ్యతిరేకం కాదు కానీ గ్రామ ప్రజల ఇబ్బందులను సమస్యలను పట్టించుకొని రాజపూర్ గ్రామాన్ని పూర్తిస్థాయి నిర్వాసిత గ్రామంగా ప్రకటించి పునర్నివాసం కల్పించి ప్రభుత్వం తరఫున న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో రామగిరి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రోడ్డ బాపన్న,మాజీ సర్పంచ్ ఎరుకల బాపూరావు, మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య, పొన్నం శ్రీనివాస్ గ్రామ బీసీ సెల్ అధ్యక్షుడు మాటేటి సాగర్ పుల్లెల శ్రీనివాస్ కాంగ్రెస్ నాయకులు పుల్లెల సతీష్ కలవేన శ్రీకాంత్, కన్నూరి పర్వతాలు, పాశం కొమురయ్య, కాశెట్టి తిరుపతి ఎండి చోటమియా గద్దం రోహిత్ పుల్లెల రాజేశం పుల్లెల సదానందం, లింగం రాజయ్య, పుల్లెల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యానవన సాగుతోనే రైతుకు అత్యధిక ఆదాయం

**ఐదేళ్లలో సాగు రెట్టింపయ్యేలా ప్రణాళికల అమలు**

**11 ప్రాధాన్య పంటలు - 24 క్లస్టర్లుగా అభివృద్ధి**

**త్వరలో డ్రిప్ ఇరిగేషన్‌కు ఆటోమెషిన్ పరికరాల ఏర్పాటు**

**పండ్లతోటల రైతులకు సబ్సిడీపై ఫ్రూట్ కవర్ల పంపిణీ**

**హార్టికల్చర్ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు**



అమరావతి, మే 13 : గోదావరి, కృష్ణా డెల్టా మినహా రాష్ట్రంలో మిగిలిన అన్ని ప్రాంతాల్లోనూ హార్టికల్చర్ సాగును విస్తృతంగా ప్రోత్సహించాలని... రైతుకు ఎకరాకు ఏడాదికి కనీసం లక్ష రూపాయలు ఆదాయం ఆర్జించడమే లక్ష్యం కావాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులతో అన్నారు. మంగళవారం సచివాలయంలో హార్టికల్చర్‌పై సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి అధికారులకు పలు సూచనలు చేశారు. మిరప, అరటి, మామిడి, ఆయిల్ పామ్, కోకో, డ్రాగన్ ఫ్రూట్, జీడిమామిడి, కాఫీ, కొబ్బరి, టొమాటో, ఉల్లి.. ఈ 11 ప్రాధాన్య పంటలతో రాష్ట్రంలో 24 క్లస్టర్లు ఏర్పాటు చేసి రైతులకు తోడ్పాటు అందించాలని చెప్పారు.

**లక్ష ఎకరాల్లో కోకో సాగుకు చర్యలు :**

'ప్రస్తుతం రాష్ట్రంలో 18.23 లక్షల హెక్టార్లలో ఉన్న ఉద్యానవన సాగును, వచ్చే ఐదేళ్లలో రెట్టింపు చేయాలి. ఆయిల్ పామ్, కోకో, కొబ్బరి పంటల డిమాండ్ దృష్ట్యా రైతులకు ఈ పంటల సాగు విషయంలో అవగాహన కల్పించాలి. ప్రపంచంలో కోకో సాగులో 1 శాతం కన్నా తక్కువగా మన దేశంలో సాగు అవుతోంది. ప్రపంచ మార్కెట్‌లో ఉన్న డిమాండ్‌ను అందిపుచ్చుకునేలా లక్ష ఎకరాల్లో కోకో సాగు చేసేలా చూడాలి. కోకో పంట కోసిన తర్వాత నాణ్యత విషయంలో రైతులు జాగ్రత్తలు తీసుకునేలా శిక్షణ ఇవ్వాలి. అలాగే వీటికి అనుబంధంగా చిన్నతరహాలో ప్రాసెసింగ్ యూనిట్లు రైతులే నెలకొల్పేలా చేస్తే మరింత ఆదాయానికి అవకాశం ఉంటుంది. రైతులు పండించే పంటలకు అధిక విలువ తీసుకురావడంపై దృష్టి పెట్టాలి.' అని సీఎం అన్నారు.

**మైక్రో ఇరిగేషన్‌కు అత్యధిక ప్రాధాన్యత :**

'మైక్రో ఇరిగేషన్‌కు కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తున్న సబ్సిడీని రాష్ట్రంలో రైతులు వినియోగించుకునేలా చూడాలి. ఎస్సీ, ఎస్టీ, చిన్న రైతులకు డ్రిప్ ఇరిగేషన్‌లో ప్రాధాన్యత ఇవ్వాలి. అలాగే ఇప్పటికే రైతులు ఏర్పాటు చేసుకున్న డ్రిప్ ఇరిగేషన్‌కు ఆటోమెషిన్ పరికరాలు అమర్చాలి. దీని ద్వారా నీరు, ఎరువులు ఆదా అవుతాయనే విషయం రైతులకు తెలియజేయాలి.' అని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.

**ఫ్రూట్ కవర్ల పంపిణీతో ఉత్తమ ఫలితాలు :**

మరోవైపు ఉద్యానవనరంగానికి ఉన్న అవకాశాలను వివరిస్తూ ప్రతి నెలా అన్ని జిల్లాల్లో కాంక్లేవ్‌లు నిర్వహిస్తున్నట్టు అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. అలాగే 10 వేల హెక్టార్లలో పండ్ల సాగు చేస్తున్న రైతులకు రూ.32 కోట్ల వ్యయంతో ఫ్రూట్ కవర్లు సబ్సిడీపై అందించామని, దీంతో రైతులకు రూ.120 కోట్లు అదనంగా ఆదాయం వచ్చిందని వివరించారు. ఈ సమీక్షలో మంత్రి అచ్చెన్నాయుడు, అగ్రికల్చర్ మిషన్ కార్పొరేషన్ చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్రానికి వచ్చేందుకు 91 పెద్ద కంపెనీలు సిద్ధంగా ఉన్నాయి

**ప్రతి పెద్ద కంపెనీకి ఒక నోడల్ ఆఫీసర్ ను నియమించండి!**

**వేగవంతంగా యూనిట్ల స్థాపనకు యంత్రాంగం చర్యలు చేపట్టాలి**

**ఐటి, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో 5లక్షల ఉద్యోగాలే ప్రభుత్వ లక్ష్యం**

**నెలాఖరుకు మన మిత్ర ద్వారా అందుబాటులోకి 400 రకాల సేవలు**

**అన్ని ప్రభుత్వశాఖల యాప్ లు, జిఓలు సింగిల్ ప్లాట్ ఫాంపైకి తేవాలి**

**ఐటి, ఎలక్ట్రానిక్స్, ఆర్ టిజిఎస్ అధికారులతో మంత్రి లోకేష్ సమీక్ష**



అమరావతి: రాష్ట్రంలో కొత్తగా తమ సంస్థలను ఏర్పాటుచేయడానికి ముందుకు వచ్చిన పెద్ద కంపెనీలకు అవసరమైన అనుమతులను త్వరితగతిన మంజూరుచేసేందుకు ప్రతికంపెనీకి ఒక నోడల్ ఆఫీసర్ ను నియమించాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. ఉండవల్లి నివాసంలో ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల ఉన్నతాధికారులతో లోకేష్ సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... విశాఖ నగరాన్ని అత్యాధునిక సాంకేతికతల కేంద్రంగా, ఐటి హబ్ గా తీర్చిదిద్దాలన్నది ప్రభుత్వ లక్ష్యమని, ఇందుకోసం ప్రణాళికలు రూపొందించాలని కోరారు. రాష్ట్రంలో యూనిట్ల స్థాపనకు ఆసక్తిచూపుతున్న కంపెనీల పెట్టుబడులు, ఉద్యోగాలపై మంత్రి సమీక్షిస్తూ ఇప్పటివరకు 91 ఐటి, ఎలక్ట్రానిక్స్ కంపెనీలు రూ.91,839 కోట్ల పెట్టుబడులు, 1,41,407 ఉద్యోగాలు కల్పించేందుకు ముందుకు వచ్చాయి, వాటికి త్వరితగతిన అనుమతులు మంజూరుచేయాలి, సాధ్యమైనంత త్వరగా కంపెనీలు ఏర్పాటుచేసేలా సంబంధిత కంపెనీల ప్రతినిధులతో సంప్రదింపులు జరపాలి. రాష్ట్ర ఆర్థికాభివృద్ధిలో ఐటి, ఎలక్ట్రానిక్స్ ఉద్యోగాలు కీలకపాత్ర పోషిస్తాయి, రాబోయే అయిదేళ్లలో ఐటి, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో 5లక్షల ఉద్యోగాలు కల్పించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని లోకేష్ అన్నారు. ఐటి కంపెనీలకు చెల్లించాల్సిన ప్రోత్సాహక బకాయిలను వెంటనే చెల్లించండి. రాష్ట్రవ్యాప్తంగా వీడియో కాన్ఫరెన్స్ ఎక్విప్ మెంట్ ను ఆధునీకరించండి. రతన్ టాటా ఇన్నొవేషన్ హబ్ ఏర్పాట్లను వేగవంతం చేయండి.

ప్రభుత్వానికి సంబంధించిన పౌరసేవలన్నీ వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా అందుబాటులో ఉంచాలని మంత్రి లోకేష్ ఆదేశించారు. ప్రస్తుతం 317రకాల సేవలు మనమిత్ర యాప్ లో అందుబాటులో ఉన్నాయి. నెలాఖరుకు 400రకాల సేవలకు విస్తరించండి. రెవిన్యూశాఖతో పాటు వివిధరకాల సేవల సమయాన్ని తగ్గించేలా చర్యలు తీసుకోవాలి. ప్రతి సర్టిఫికెట్ బ్లాక్ చెయిన్, క్యూఆర్ కోడ్ తో నిర్ధారించుకునేలా టెక్నాలజీతో అనుసంధానం చేయాలి. మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీలు, పంచాయితీల్లో పన్నుల బకాయిల వివరాలు వాట్సాప్ లో వచ్చేలా ఏర్పాట్లు చేయాలి, బకాయిలకు సంబంధించి ఎప్పటికప్పుడు అలర్ట్ మెసేజ్ లు పంపేలా చూడాలి. ఆర్ టిజిఎస్ కు సంబంధించి డేటా పాయింట్లు, కెపిఐలను ఇంటిగ్రేట్ చేయాలి. భారత ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రాధాన్య పథకాలనకు సంబంధించి రియల్ టైమ్ సమాచారాన్ని ఆర్ టిజిఎస్ లో పొందుపర్చాలి. సచివాలయం నుంచి గ్రామస్థాయి కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ ను అనుసంధానం చేయండి. తుపానులు, వరదలు, పిడుగులు పడటం వంటి వాతావరణ సమాచారాన్ని రియల్ టైమ్ లో అందించేలా చర్యలు తీసుకోండి. జూన్ 9,10 తేదీల్లో విశాఖపట్నంలో జరిగే ఈ-గవర్నెన్స్ జాతీయ సదస్సుకు విస్తృత ఏర్పాట్లు చేయండి. వివిధ శాఖలకు సంబంధించి సమాచారాన్ని అంతటినీ ఏకీకృతం చేసి ఒక వెబ్ సైట్ లో పొందుపర్చి ఎఐ ఎనేబుల్ చేసేలా చర్యలు తీసుకోవాలి. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ను మరింత సరళతరం చేసేలా చర్యలు చేపట్టాలి. వివిధ రకాల చిరు వ్యాపారాలు, చిన్న పరిశ్రమలకు సంబంధించి సింగిల్ సర్టిఫికేషన్ ఉండేలా క్యూఆర్ కోడ్, బ్లాక్ చెయిన్ టెక్నాలజీ అనుసంధానించాలి. ప్రభుత్వానికి సంబంధించి అన్నిరకాల జిఓలు, యాప్ లను సింగిల్ ప్లాట్ ఫాంపైకి తెచ్చి ఒకే వెబ్ సైట్ లో అందుబాటులోకి తేవాలని మంత్రి లోకేష్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఐటి అండ్ సి సెక్రటరీ కాటంనేని భాస్కర్, స్పెషల్ సెక్రటరీ బి.సుందర్, ఎకనమిక్ డెవలప్ మెంట్ బోర్డు సిఇఓ సాయికాంత్ వర్మ, ఎపి టెక్నాలజీ సర్వీసెస్ ఎండి సూర్యతేజ్, ఆర్ టిజిఎస్ సిఇఓ ప్రకార్ జైన్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సమానత్వానికి మార్గదర్శి

తెలంగాణ చరిత్రలో నిజాం పాలన వ్యతిరేకంగా సాగిన ఉద్యమాలు ప్రజల హక్కుల సాధనకు, సామాజిక సమానత్వానికి మార్గాన్ని చూపినవిగా నిలిచాయి. ఆ ఉద్యమాలకు ప్రాణం పోసిన వారు అనేకమందే ఉన్నా, వారిలో నూతి విశ్వామిత్ర వంటి నాయకులు ప్రత్యేక గుర్తింపు పొందారు. ఆయన ఆర్యసమాజ తత్త్వాల ప్రభావంతో ఆక్రమిత రాజ్యాన్ని ఎదిరించిన నాయకుడిగా చరిత్రలో నిలిచారు. ఆయన జీవితం- శీలవంతమైన తపన, సాంఘిక స్పృహ, ధర్మ నిష్ఠకు ప్రతీక. ఆయన ఆర్యసమాజం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించి, నిజాం పాలనను వ్యతిరేకించారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో చురుగ్గా పాల్గొన్నారు. నల్గొండ జిల్లాకు చెందిన ఆయన, ఆ ప్రాంతంలో ఉద్యమాన్ని నడిపించారు. నూతి విశ్వామిత్ర (1926-2005) నిజాం పాలన వ్యతిరేక ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించిన ఆర్యసమాజ నాయకుడు. ఆయన 1926 మే 14న జన్మించారు.నూతి విశ్వామిత్ర జన్మించిన నల్గొండ జిల్లా అప్పట్లో నిజాం పాలనలో ఉన్నది. ప్రజలపై ఆ పాలకుల దమన విధానాలు తీవ్రంగా ఉండేవి. సామాన్యులకు న్యాయం దొరకని పరిస్థితుల్లో మతపరమైన వివక్షలు, సామాజిక అసమానతలు తీవ్రమయ్యాయి. ఈ నేపథ్యంలో ఆయన ఆర్యసమాజ ప్రభావంతో ప్రజలకు అక్షర జ్ఞానం, స్వాతంత్ర్యం, సమానత్వం అనే విలువల పట్ల అవగాహన కలిగించారు. ఆర్యసమాజం ద్వారా వచ్చిన వేదాధారిత సమాజ దృష్టితో ఆయన గ్రామగ్రామాన ప్రచారం సాగించారు. శుద్ధి ఉద్యమం ద్వారా మార్పిడులను తిరిగి హిందూ మతంలో చేర్చే ప్రయత్నాలు, సమాజ పునర్నిర్మాణానికి ఊపిరిలా పనిచేశాయి. ఆర్యసమాజం ద్వారా మతపరమైన చైతన్యం కలిగించిన ఆయన, రాజకీయంగా కూడా ప్రజల్లో ఉద్యమ తీవ్రతను కలిగించారు. నిజాం రాజ్యంలో హిందూ ప్రజలపై ఉన్న ఒత్తిడిని గమనించిన విశ్వామిత్ర, మొదట ప్రజల్లో ధైర్యం నూరిపోశారు. తర్వాత వారి ఆత్మ బలాన్ని రాజనీతిక మార్గంలో మార్చేందుకు కృషిచేశారు. ఆయన ప్రసంగాలు, భిన్న వర్గాల మధ్య సమభావనకు నాంది పలికాయి. ఆయన అభిప్రాయంలో మతం ఎప్పుడూ మానవ హితం కోసం ఉండాలి కాని అధికారిక హింసకు అడ్డం కాలేదు. 1940లలో ఆయన స్థానిక యువకులతో కలిసి ఆరెంజ్ ఆర్మీ అనే రహస్య విప్లవ సంస్థను ఏర్పాటు చేశారు. ఇందులో యువకులు, రైతులు, దళితులు పాల్గొని, నిజాం ప్రభుత్వం చేసిన అన్యాయాలను ఎదుర్కొనే ప్రయత్నం జరిగింది. ఈ ఆర్మీ సంస్థ ప్రభుత్వ భూముల ఆక్రమణ, జమీందార్ల దోపిడీని వ్యతిరేకించే కార్యక్రమాలు చేపట్టింది.  దేశవ్యాప్తంగా గాంధీ ప్రారంభించిన అసహకార ఉద్యమం ప్రభావం ఆయన పైనా పడింది. కానీ, నిజాం రాజ్యంలో బ్రిటీష్ శాసనాల కన్నా బలమైన ఉగ్ర నిర్బంధాలు ఉండటంతో, ఉద్యమం గుప్తంగా, సాయుధంగా మారాల్సిన అవసరం ఏర్పడింది. 1946 నుండి ప్రారంభమైన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం సమయంలో ఆయనకు నాయకత్వం లభించింది. నిజాం రాజ్యంలో భూములు దళారుల చేతిలో ఉండి, రైతు దాస్య జీవితం గడిపేవాడు. మున్సిపాలిటీలలో, పోలీస్ వ్యవస్థలో, విద్యా సంస్థలలో మతపరమైన వివక్షా చెలామణిలో ఉండేది. ఈ నేపథ్యంలో కమ్యూనిస్టు భావజాలం, ఆర్యసమాజ సిద్ధాంతాలు కలిసిపోయి ప్రజలలో తిరుగుబాటుకు రూపమిచ్చాయి. నూతి విశ్వామిత్ర ఆ ఉద్యమాలకు నైతిక మార్గదర్శకుడిగా నిలిచాడు. ఆయుధాన్ని చేతబట్టి పోరాడే వారికి ఆయన మాటలే స్ఫూర్తిగా నిలిచాయి. అన్ని దిక్కుల నుంచీ వచ్చిన ఒత్తిడులను ఎదుర్కొంటూ, ఆయన భయపడకుండా ప్రజల పక్షాన నిలిచారు. ఆయన పరోక్షంగా ప్రజలకు 'ఆత్మరక్షణ హక్కు' అనే భావనను బలంగా బోధించారు. ఆయన తన మతసామరస్య ప్రసంగాల్లో ఎక్కడా ద్వేష భావన రేకెత్తించ లేదు. హింసను ప్రేరేపించలేదు. కానీ అబలుల పరిరక్షణ కోసం ధైర్యంగా నిలవాలన్న సందేశాన్ని ఇచ్చారు. నిజాం పాలన అంతరించాక కూడా ఆయన జీవితం ప్రజల మధ్యనే సాగింది. రాష్ట్రంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వాలపై తన సూచనలు, విమర్శలు ఓ స్వచ్ఛతను కలిగి ఉండేవి. ఆయన విద్యాభివృద్ధిపై, బాలికా విద్యపై ఎక్కువ దృష్టి పెట్టారు. గ్రామాల్లో యువతను సంఘటనలుగా మారుస్తూ, వారిని ప్రజాసేవకు సిద్ధం చేసారు. ఆయనకు పదవుల పట్ల ఆశక్తి లేకపోయినా, ప్రజల మన్నన సంపాదించడంలో ముందుండేవారు. ఆర్యసమాజం నిర్వహించిన పాఠశాలలు, వేద పాఠశాలలు ఆయన ఆశయాల ప్రతిరూపాలుగా నిలిచాయి. ఆయన 2005 డిసెంబర్ 3న హైదరాబాద్లో తల గాయంతో మరణించారు. నూతి విశ్వామిత్రకు తగిన స్థాయిలో చరిత్ర రికార్డుల్లో స్థానం దక్కలేదు. కానీ ఆయన జీవితం మౌనంగా ప్రసారమైన ఉద్యమ గాథ. ఆయన రాసిన కొన్ని ఆత్మపరిశీలనాత్మక రచనలు, భాషణలు ఇంకా వ్యక్తిగత డైరీలు ఇప్పుడు కూడా విద్యార్థి పరిశోధకులకు ఒక కొత్త వేదంగా నిలుస్తున్నాయి. నూతి విశ్వామిత్ర జీవితం ప్రజల హక్కుల సాధనకు, సామాజిక సమానత్వానికి మార్గదర్శకంగా నిలిచింది. ఆయన సేవలు తెలంగాణ చరిత్రలో చిగస్థాయిగా నిలిచిపోతాయి. ఈరోజు తెలంగాణ రాజ్యంగా ఏర్పడినప్పటికీ, అలాంటి గొప్ప యోధుల సేవలు మరువకూడదు. వారి త్యాగాల వల్లే ఈ భూమి గర్వించగలగిన స్థాయికి వచ్చింది. నూతి విశ్వామిత్ర ఆత్మగౌరవం, మానవహక్కుల పట్ల నిబద్ధత, ఆర్యసమాజ స్ఫూర్తితో చేసిన ఉద్యమం తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది. నూతి విశ్వామిత్ర జీవిత కథ అనేది ఒక ప్రజా యోధుని గాథ మాత్రమే కాదు. అది ఒక ఉద్యమం ప్రతిబింబం, ప్రజల సంకల్పానికి నిలువెత్తు రూపం. నిజాం రాజ్యంలో అణచివేత ఎదుర్కొన్న తెలంగాణ మట్టిలోంచి మొలిచిన ఈ ధీరుడు, భారత స్వాతంత్ర్య ఉద్యమానికి ఒక ఊహించని శక్తి. ఇలాంటి వ్యక్తుల జీవితాలను మనం గుర్తించాల్సిన అవసరం ఇప్పుడు మరింత ఉంది.

# జ్ఞాననదిలో ముక్తిస్నానం

భారతీయ సంస్కృతి నదుల చుట్టూ పరిమళించింది. ప్రతి నది మన ఆధ్యాత్మిక జీవనశైలిలో ఓ జీవిత దేవత. అయితే వాటిలో సరస్వతీకి అత్యంత ప్రాముఖ్యత ఉంది. ఇది కేవలం జలసంధి కాదు. ఇది జ్ఞానానికి, విద్యకు, సంస్కృతికి ప్రాతినిధ్యంగా నిలిచిన ఆధ్యాత్మిక ప్రవాహం. వేదకాలం నుంచే సరస్వతీ నదికి ఉన్న గౌరవం అపారమైనది. ఋగ్వేదంలో ఈ నదిని "సప్తథీ సిందుమాతా"గా వర్ణించి, వేదవిద్యలకు మూలంగా, వాక్దేవతగా ప్రతిష్ఠించారు. సరస్వతీ అనే పదం తన పేరులోనే ప్రవాహాన్ని, చైతన్యాన్ని వ్యక్త పరుస్తుంది. వాక్సిద్ధిని ప్రసాదించే శక్తిగా సరస్వతీ మనం పూజించే దేవతగా మారింది. పుష్కరాల పునర్విన్యాసం గ్రహచారాల ఆధారంగా నిర్ణయించ బడుతుంది. గురుగ్రహం మిథునరాశిలో ప్రవేశించినప్పుడే సరస్వతీ నదికి పుష్కరాలు వస్తాయి. ఇది ప్రతి 12 సంవత్సరాల కోసారి సంభవించే మహా పుణ్యకాలం. ఈ ఏడాది పుష్కరాలు మే 15న ప్రారంభమవుతున్నాయి. తొలి 12 రోజులు అధిక పవిత్రమైన ఘట్టంగా భావించ బడతాయి. భక్తులు ఈ కాలంలో నదీ తీరాలకు పోటెత్తి, స్నానం, తర్పణం, దానధర్మాలతో సత్యాన్వేషణ సాగిస్తారు. ఇక భౌగోళికంగా సరస్వతీ నది భూమిపై కనిపించని 'అదృశ్య ప్రవాహం'. శాస్త్రవేత్తలు ఉపగ్రహ చిత్రాల ద్వారా పాకిస్తాన్ హక్రా నది, రాజస్థాన్, హర్యానా ప్రాంతాల్లో ప్రాచీన ప్రవాహ మార్గాలను గుర్తించారు. భూగర్భజల అధ్యయనాల ద్వారా ఈ నది గతంలో హిమాలయాల నుంచి ప్రవహించిన ఘన జలసంధిగా తేలింది. ఇది సింధూ సరస్వతీ నాగరికతకు మూలాధారమైంది. 1980లలో ఇస్రో చేసిన అధ్యయనాలు ఈ నదికి ఆధారిత వాస్తవాలను వెలికి తీశాయి. ఇది భగీరథ ప్రయత్నంతో మళ్ళీ జల రూపాన్ని సంతరించుకునే ఆశాజ్యోతి కూడా. పురాణ పరంపరల్లో సరస్వతీకి గొప్ప స్థానం ఉంది. బ్రహ్మ తన మనస్సులో కల్పించిన ఈ నది త్రిమూర్తుల ఆదేశంతో భూగర్భంలోకి వెళ్లిందన్న కథలు ప్రసిద్ధమైనవి. గంగ, యమునలతో తులన చేస్తూ తన శ్రేష్ఠతను ప్రదర్శించిన సరస్వతీకి గర్వం వచ్చిందని, దానిని తొలగించేందుకు భూగర్భ ప్రవాహంగా మార్చినట్టు పురాణ గాథలు చెబుతాయి. అయినా సరస్వతీ నది అంతర్భాగంగా, త్రివేణీ సంగమంలో భగ్న ప్రవాహంగా ప్రవహిస్తూనే ఉంది. ప్రయాగ్, మానా గ్రామం, కాళేశ్వరం వంటి ప్రాంతాల్లో సరస్వతీ సంధి ప్రాచీన ధార్మిక స్థలాలుగా నిలిచాయి. ఈసారి పుష్కరాల ప్రధాన ఘట్టాలు ఉత్తర భారతంలో జరుగు తున్నాయి. మానా గ్రామం నుంచి బద్రినాథ్ దాకా, హరిద్వార్ నుంచి కురుక్షేత్ర, పుష్కర, ప్రయాగ్ వరకు, దక్షిణాన కాళేశ్వరంలో పుష్కరాల వేడి కనిపిస్తోంది. భక్తులు సరస్వతీ తీరాలకు చేరి స్నానాలు, తర్పణాలు, పూజలు ఆచరిస్తారు. దక్షిణ భారతదేశం లోనూ కాళేశ్వరం సరస్వతీ పుష్కర ఘట్టాలు సందడి చేయ నున్నాయి. ఇక్కడ గోదావరికి సరస్వతీ ప్రతిరూపంగా పూజలు నిర్వహించడం విశేషం. విద్యకు ప్రతీకగా సరస్వతీని సేవించే గుడుల వద్ద వేడుకలు నిర్వహిస్తున్నారు. కేరళ, తమిళనాడులోనూ తీరాల పట్ల భక్తి, అభిమానం కనబడుతోంది. పుష్కరాలు కేవలం జలస్నానం అనుభూతి మాత్రమే కాదు. ఇది ఒక ఆధ్యాత్మిక దిశానిర్దేశం. భక్తులు పుణ్యకాలంలో నదీతీరాలకు చేరి వేద పారాయణాలు, సామూహిక పూజలు, దానధర్మాలు నిర్వహిస్తారు. పుష్కర స్నానం ద్వారా శరీర శుద్ధితో పాటు ఆత్మ శుద్ధి కోరుతారు. పితృదేవతలకు తర్పణం చేస్తూ పరమశాంతిని పొందాలనే ఆశయం ఉన్నది. పురాణాల్లో దశరథుడు పుష్కర స్నానంతో పాప విమోచన పొందినట్లు రామాయణం పేర్కొంటుంది. ఇదే భావన జనాల్లో విశ్వాసంగా స్థిరపడింది.ఈ పుష్కరాల సమయంలో విద్యా సంస్థలు, వేద పాఠశాలలు, గురుకులాలు విశిష్ట కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. విద్యార్థులు గురువులతో కలిసి సరస్వతీ హోమాలు చేస్తూ జ్ఞానార్జనంలో నూతన ఉత్సాహాన్ని పొందుతున్నారు. ఈ కాలంలో స్వచ్ఛ సేవా కార్యక్రమాలు, ఆహార దానాలు, అనాథాశ్రమాల సేవలు భక్తుల చేతులారా జరుగు తున్నాయి. ఇది భక్తిని అనుభూతిగా, సేవగా, సమానత్వంగా మలిచే సంధి. ఈ సందర్భం మనకు వేద పరిణతిని గుర్తుచేస్తుంది. సరస్వతీ పుష్కరాలు భారతీయ సంస్కృతిలోని జ్ఞాన ప్రవాహానికి పునరుజ్జీవనంగా మారుతున్నాయి. ఇది ఓ నదీ పూజ కాదు – ఓ సమష్టి స్మృతి. సరస్వతీ జ్ఞానానికి, సంస్కృతికి పునాదిగా నిలిచిన ఆత్మ ప్రవాహం. ఆ ప్రవాహంలో ముక్తి స్నానం మన జీవితాలకు కొత్త మార్గాన్ని చూపించగలదు. ఈ పుష్కరాల విశిష్టతను గుర్తు చేసుకుంటూ, మనం భాగస్వాములవ్వడం ఓ అరుదైన ఆధ్యాత్మిక వరం.

# స్కైలాబ్ భయోత్పాతం...

స్కైలాబ్...ఈ పేరు నేటి తరానికి అంతగా తెలియకపోవచ్చు. దాదాపు అర్ధ శతాబ్ది క్రితం జనజీవనాన్ని అతలాకుతలం చేసిన సంఘటన. ప్రధానంగా తెలంగాణ అదీ ఉత్తర తెలంగాణ ప్రజలను తీవ్ర భయభ్రాంతులకు గురిచేసిన నేపథ్యం. యాభై ఏళ్ల పైబడిన వారిని కదిలిస్తే ఈనాటికీ వెంటనే గుర్తుకు వచ్చి, ఆనాటి తీవ్ర భయాందోళనల పరిస్థితులను కళ్ళకు కట్టినట్లు వివరించే అరుదైన సంఘటనల అపురూప అపూర్వ దృశ్యం. అంతరిక్షంలో మానవులచే నిర్మించిన పరిశోధనా ఉపగ్రహం లాంటి పరికరాల నిర్మిత అతిపెద్ద కేంద్రాన్ని స్కైలాబ్ అంటారు. భూమి గురుత్వాకర్షణ శక్తిని ఛేదించి మొదటి కృత్రిమ ఉపగ్రహం స్పుత్నిక్-1ని 1957-అక్టోబర్లో అప్పటి సోవియట్ యూనియన్ పంపించడంతో అంతరిక్ష పరిశోధనలు వేగం పుంజుకున్నాయి. ఆ తర్వాత అంతరిక్షంలోనే మానవుడు పరిశోధనా కేంద్రాన్ని (స్కైలాబ్) స్థాపించి అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం, దానిలోనే ఉంటూ పరిశోధనలు చేస్తూ సౌరకుటుంబాన్ని గురించి ఎన్నో కొత్త విషయాలను తెలుసు కోవడానికి ఈ విజ్ఞానం ఉపయోగించుకున్నాడు. ఈ కేంద్రాన్ని అమెరికా, రష్యా, ఇతర అభివృద్ధి చెందిన దేశాలు అంతరిక్షంలో పరిశోధనలు చేయడానికి నిర్మించాయి. ఈ అంతరిక్ష కేంద్రం భూమి పరిభ్రమించే లోపలి కక్ష్యతో నిర్మించబడింది. ఈ అంతరిక్ష కేంద్రం భూమికి 278 నుండి 460 కి. మీ. ఎత్తులో ఉండి, సరాసరి గంటకు 27, 743 కి. మీ. వేగంతో పరిభ్రమిస్తూ ఉండేది. ఇది రోజుకు 16 సార్లు భూమి చుట్టూ ప్రదక్షిణలు చేసేది. ఈ కేంద్రంలో వ్యోమగాములు ఉంటూ, భూగోళ వాతావరణ అధ్యయనానికి, సమాచార ప్రసార సాధనంగా స్కై లాబ్ ను వినియోగించుకున్నారు. స్కైలాబ్ మొదటి యునైటెడ్ స్టేట్స్ అంతరిక్ష కేంద్రం, నాసా ప్రారంభించింది. మే 14 1973, ఫిబ్రవరి 1974 మధ్య 24 వారాలపాటు క్రియాశీలంగా ఉంది. ఇది అంతరిక్ష పరిశోధక నౌక. అమెరికా అంతరిక్ష సంస్థ నాసా దీన్ని రూపొందించింది. కక్ష్యలోకి ప్రవేశపెట్టిన దీని జీవిత కాలం ఏడేళ్లు. అయితే అంతరిక్షం లోకి పంపిన తర్వాత దీన్ని భూమి మీదకు తిరిగి సురక్షితంగా ఎలా తీసుకు రావాలన్న విషయంలో నాసా సరిగా వ్యవహరించలేదు. అయితే ల్యాబ్ గతి తప్పడం మొదలైంది. ఉపగ్రహా జీవిత కాలం ప్రణాళిక ప్రకారం 1974 లో స్కైల్యాబ్ జీవిత కాలం ముగిసిన తరువాత 8 -10 ఏళ్ళ వరకు కక్ష్యలోనే ఉండాల్సి ఉండగా, సౌర కార్యకలాపాలు ఎక్కువ కావడంతో ఉచ్ఛస్థాయిల్లో వాతావరణం పలుచబడి జీవిత కాలం సమయానికంటే ముందే స్కైల్యాబ్ భూ వాతావరణంలోకి ప్రవేశించింది. 1978 చివరలో స్కైలాబ్ నియంత్రణ కోల్పోయి గతి తప్పడం గుర్తించారు. చివరకు అది వేగంగా వచ్చి భూమిని ఢీకొనడం తప్ప వేరే మార్గం లేదని అంతా భావించారు. అదే విషయాన్ని నాటి ప్రధాన ప్రసార మాధ్యమం అయిన రేడియోల ద్వారా పదే పదే ప్రకటింపచేశారు. ఫలితంగా ప్రజలు విపరీత భయాందోళనలకు గురయ్యారు. ఇంకా భారత భూభాగంలోనే ఢీ కొంటుందన్న ప్రచారం ఊపందుకుంది. అదే సమయంలో తెలంగాణ ప్రాంతంలో... నిజామాబాద్ ఎక్కడైనాపడే అవకాశం ఉందంటూ పత్రికల్లో వెలువడ్డ వార్తలు మరింత ఆందోళనకు దారితీసింది. నాడు ఊరూరికీ పత్రికలు రాకున్నా, ఈ వార్తలు దావనంలా వ్యాపించాయి. నాటి ప్రధాన ప్రసార సాధనమైన రేడియో ఉన్న ఇళ్ళ వద్ద జనం గుమి కూడడం, భయాందోళనలకు లోనవడం సర్వ సాధారణంగా మారింది. తెలంగాణ మొత్తం స్కైలాబ్ బారిన పడుతుందన్న శరవేగ ప్రచారం చదువుకున్న, చదువులేని వారు అన్న తేడా లేకుండా తీవ్ర ఆందోళనలో ముంచెత్తి వేసింది. 1979లో జరిగిన ఈ సంఘటన మూడు వారాల పాటు ప్రతి ఆవాస ప్రాంతంలో ఆబాల గోపాలాన్ని కంటికి కునుకు లేకుండా చేసింది. స్కైలాబ్ వలన భూమికి భారీ నష్టం కలుగుతుందని శాస్త్రవేత్తలు కూడా ఆందోళన వ్యక్తం చేశారు. భూమి పై పడితే మహా ప్రళయం సంభవించినట్టేనని భావించిన అనేక మంది ప్రజలు చాలామంది తమ జీవితాలకు అవే చివరి రోజులని భావించి ప్రాణాలను అరి చేతుల్లో పెట్టుకుని కాలం వెళ్ళ దీశారు. ఆకాశం నుంచి నక్షత్రం లాంటిది భూమిని ఢీకొనబోతోందని, దీంతో ప్రళయం వస్తుందని, మనుషులంతా చనిపోతారన్న ప్రచారం నానాటికీ అధికం అయింది. అయితే అంతరిక్షంలో 24 వారాల పాటు పనిచేసిన తరువాత, కక్ష్య క్షీణించి భూవాతావరణంలోకి ప్రవేశించి స్కైలాబ్ విచ్ఛిన్నమైపోయింది. అంతరిక్ష ముగ్గురు వ్యోమగాముల బృందం స్కైల్యాబ్ భూమిపైపడి నాశనమయ్యే లోపు తమకున్న పరిజ్ఞానంతో 1974 ఫిబ్రవరి 8న భూమికి తిగి వచ్చేశారు. 1979 జూలై 11 న స్కైల్యాబ్ భూవాతావరణం లోకి ప్రవేశించి విచ్ఛిన్నమై పోయింది. స్కైలాబ్ కక్ష్య క్షీణించి, జూలై 11, 1979 న హిందూ మహాసముద్రం మీదుగా వాతావరణంలో కాలిపోయింది. దాని శకలాలు హిందూ మహా సముద్రం లోను, పశ్చిమా ఆస్ట్రేలియా లోనూ పడ్డాయి.

# అర్ధం కాని పవన్ స్ట్రాటజీ

విజయవాడ, మే 13 జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ మౌనంగానే ఉంటూ తాను అనుకున్నది సాధిస్తున్నట్లు కనపడుతుంది. పవన్ కల్యాణ్ ఎన్నికల ముందు వరకూ కాస్త అగ్రెసివ్ గా కనపడేవారు. 2014 లో జనసేన పార్టీని పెట్టిన నాటి నుంచి ఆయన బహిరంగ సభల్లోనూ, రోడ్ షోల్లోనూ అన్ని పార్టీలపై విరుచుకుపడే వారు. తనకు ఒకసారి అధికారం ఇవ్వాలని పదే పదే కోరారు. 2019 ఎన్నికల్లో దారుణంగా ఓడించడంతో ఆయన ఆలోచన మారింది. 2014 తరహాలో కూటమిని ఏర్పాటు చేసి జగన్ ప్రభుత్వాన్ని అయితే గద్దెదించగలిగారు. పవన్ కల్యాణ్ అనుకున్నది సాధించారని, పట్టుదలతో ఆయన రాజకీయంగా తీసుకున్న వ్యూహాలు ఫలించాయన్న ప్రశంసలు అందుకున్నారు.2024 లో సూపర్ కాంబినేషన్ తో కూటమి హిట్ అయింది. 164 స్థానాల్లో విజయం సాధించింది. జనసేన పార్టీ అయితే వందకు వంద శాతం స్ట్రయిక్ రేట్ ను సాధించింది. పోటీ చేసిన అన్ని శాసనసభ స్థానాల్లోనూ, పార్లమెంటు స్థానాల్లోనూ గెలుపొందింది. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా పవన్ హర్ట్ కాకుండా అన్నిజాగ్రత్తలు తీసుకుంటున్నారు. పవన్ కల్యాణ్ మైండ్ సెట్ తెలిసిన చంద్రబాబు అందుకు అనుగుణంగా ట్యూన్ అయ్యారు. పవణ్ ఏదీ తనకు కావాలని అడగరు. కానీ పవన్ ఆలోచనలను గుర్తించి చంద్రబాబు వాటిని అమలు చేస్తుండటంతో పవన్ కల్యాణ్ కూడా ఖుషీ ఫీలవుతున్నారు. ప్రధానంగా ఆయన తనకు కావాల్సిన గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖను పట్టుబట్టి తీసుకున్నారు.ఆ శాఖకు సంబంధించి పవన్ నుంచి ఏదైనా నోట్ వచ్చిన వెంటనే దానికి సంబంధించిన నిధులు ఆగడానికి వీలులేదని చంద్రబాబు స్పష్టమైన ఆదేశాలు అధికారులకు జారీ చేశారు. పవన్ నుంచి వచ్చిన ఫైలు చూడాల్సిన పనిలేదని, నేరుగా తనకు ఆమోదం పంపాలని కూడా చంద్రబాబు ముఖ్యమంత్రి కార్యాలయం అధికారులకు చెప్పినట్లు టాక్. అందుకే పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధికి సంబంధించి పవన్ తీసుకున్న నిర్ణయాలతో పాటు ఆయన కోరిన నిధులను కూడా వెంటనే సమకూర్చుతున్నారు. మరొక వైపు మంత్రి నారా లోకేశ్ కూడా పవన్ ను తన సోదరుడిగా సంభోదిస్తూ ఆయనకు మంచి గౌరవమిస్తూ కూటమి ట్రాక్ తప్పకుండా వ్యవహరిస్తున్నారు.ఇక ప్రభుత్వం భర్తీ చేసే నామినేటెడ్ పోస్టుల విషయంలోనూ జనసేనకు ప్రాధాన్యత చంద్రబాబు ఇస్తున్నారు. పవన్ కల్యాణ్ స్వయంగా కలవకపోయినా నామినేటెడ్ పదవులు ఎవరికి ఇవ్వాలన్న దానిపై ఆయన నుంచి అనుమతి తీసుకున్న తర్వాతనే జనసేనకు నామినేటెడ్ పదవులు కేటాయిస్తూ వస్తున్నారు. ఇటు జనసేన కూడా క్షేత్రస్థాయిలో బలోపేతం కావాలంటే ఆ పార్టీ నేతలకు నామినేటెడ్ పదవులు ఇవ్వాలన్నది పవన్ అభిప్రాయం. ఈ మేరకు భర్తీ అయ్యే పోస్టుల్లో అగ్రభాగం టీడీపీ తీసుకున్నప్పటికీ జనసేనకు కూడా తగినన్ని ఇస్తూ పవన్ కల్యాణ్ మాటకు ప్రభుత్వంలో తిరుగులేదన్న సంకేతాలను చంద్రబాబు సయితం బలంగా పంపుతున్నారు. మొత్తం మీద మౌనంగా ఉండి పవన్ తనకు కావాల్సిన రీతిలో అన్నీ సాధించుకుంటున్నారని, ఇదొక రకం వ్యూహమని రాజకీయ విశ్లేషకులు అంటున్నా రు

# ఆ నలుగురు ఎవరు...

నెల్లూరు, మే 13, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రి వర్గ విస్తరణకు సిద్ధమయ్యారు. వచ్చే నెలలో మంత్రి వర్గ విస్తరణ ఉండే అవకాశాలున్నాయి. ఇప్పుడు ఇది ఆంధ్రప్రదేశ్ లోని తెలుగుదేశం పార్టీలో హాట్ టాపిక్ గా మారింది. చంద్రబాబు నాయుడు గతంలో ఎన్నడూ లేని విధంగా సీనియర్ నేతలను పక్కన పెట్టి మరీ మంత్రివర్గాన్ని ఏర్పాటు చేశారు. ఒకరు కాదు.. ఇద్దరు కాదు... ఎవరికీ సీనియర్ నేతలన్న వారికి మంత్రి పదవులు దక్కలేదు. ఎన్నోఏళు గా తాము పార్టీని నమ్ముకుని ఉంటే తమకు విషయంలో ఇలా జరిగిందేమిటి? అనేక మంది సీనియర్ నేతలు నొచ్చుకున్నారు. బయటపడకపోయినా మనసులో మాత్రం అసంతృప్తిగానే ఉంటున్నారు. దీంతో విస్తరణలో అయినా తమకు స్థానం దక్కుతుందేమోనని భావిస్తున్నారు.చంద్రబాబు ఒకరకంగా యువకులను మంత్రులుగా చేసి పాలనను పరుగు పెట్టించాలని భావించారు. కొందరయితే భవిష్యత్ లో లోకేష్ నాయకత్వం కోసమే ఈ నిర్ణయం తీసుకున్నారన్న టాక్ కూడా బలంగా వినిపించింది టాలెంట్ కన్నా, సీనియారిటీ కన్నా కొత్త వాళ్లకు అవకాశమివ్వడంలో మర్మం తెలియక అనేక మంది పార్టీ కార్యకర్తలు కూడా ఒకరకంగా ఇలా ఎందుకు జరిగిందబ్బా? అని తమలో తాము ప్రశ్నించుకున్నారు. కానీ ఎవరికి సరైన సమాధానం మాత్రం దొరకలేదు. నిర్దాక్షిణ్యంగా చంద్రబాబు సీనియర్లను పక్కన పెట్టడం గతంలో ఎన్నడూ జరగకపోవడంతో దీనికి కారణాలేమిటన్న దానిపై లోతుగానే తెలుసుకునేందుకు ప్రయత్నించారు. కానీ ఏడాదిలోనే వారిలో కొందరికి సీన్ లేదని అర్థమయింది.తమ శాఖలపై పట్టు సంపాదించుకోవడం మాట అటుంచి కనీసం వారికి అప్పగించిన బాధ్యతలను కూడా సక్రమంగా నిర్వర్తించలేకపోతున్నారని చంద్రబాబు కొంత ఆందోళన చెందుతున్నారని తెలిసింది. జిల్లాల్లోనూ, నియోజకవర్గాల్లో నేతల మధ్య, కూటమి నేతల మధ్య సయోధ్యకు కూడా వీరు ప్రయత్నించడం లేదని, కొందరు అసలు జిల్లాల పర్యటన చేపట్టకపోవడంపై కూడా చంద్రబాబు ఆగ్రహంతో ఉన్నారు. దీంతో పాటు వైసీపీ నుంచి వస్తున్న విమర్శలకు సరైన సమాధానం కూడా మంత్రులు చెప్పలేకపోతున్నారన్న భావన చంద్రబాబులో బలంగా నాటుకుపోయింది. దీంతో మంత్రి వర్గ విస్తరణంలో ముగ్గురు నుంచి నలుగురిని తప్పించే అవకాశాలున్నట్లు ప్రచారం జరుగుతుంది.వచ్చే నెలతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రి వర్గ విస్తరణ చేపట్టాలని చంద్రబాబు భావిస్తున్నట్లు పార్టీలో పెద్దయెత్తున చర్చ జరుగుతుంది. జనసేన ఎమ్మెల్సీ నాగబాబును మంత్రివర్గంలో తీసుకునే కార్యక్రమం ఒకటుంది. ఈ కార్యక్రమంలోనే ముగ్గరి నుంచి నలుగురు మంత్రులను తప్పించి వారి స్థానంలో సీనియర్ నేతలను మంత్రులుగా చేయాలని భావిస్తున్నారు. ఈ మంత్రి వర్గ విస్తరణలో తమకు అవకాశం గ్యారంటీ అని సీనియర్ నేతలు గట్టిగా నమ్ముతున్నారట.ఇక మరో రెండేళ్ల తర్వాత మళ్లీ విస్తరణ చేపట్టి ఎన్నికల టీం ను కూడా చంద్రబాబు సిద్ధం చేసుకుంటారని, అందుకోసం యువనేతల పదవులకు ఎసరు వచ్చినట్లేనన్న ప్రచారం పార్టీలో ఊపందుకుంది. అందుకే జూన్ నెల వస్తుందంటే మంత్రుల గుండెల్లో దడ మొదలయిందట.

# పార్టీ ప్లీనరీకి బ్రేక్

కడప, మే 13, వైసీపీ అధినేత వైఎస్ జగన్ నిర్లిప్తత పార్టీ శ్రేణుల్లో నిరాశ నింపుతుంది. కేవలం తాడేపల్లి కార్యాలయంలో సమావేశాలు పెడితే కుదరదు. పార్టీ ప్లీనరీ జరపాలన్న స్పృహ కూడా జగన్ కు లోపించింది. పార్టీ ప్లీనరీ ఎవరైనా నిర్వహిస్తారు. అధికారంలో ఉన్నా లేకపోయినా ప్లీనరీ ఏర్పాటు చేసుకుని పార్టీ బలోపేతం పై చర్చించుకుంటారు. అంతేకాదు పార్టీకి కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకుంటారు. ప్లీనరీ ఒకటి రెండురోజులు జరిపితే ఈ కిక్కు వేరుగా ఉంటుంది. పార్టీ క్యాడర్ లో ఉత్సాహం మాత్రమే కాదు.. హాజరయిన కార్యకర్తలను చూసి ప్రత్యర్థులు సయితం ఆశ్చర్యపోతారు. అలాంటిది జగన్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని జరిపేందుకు కూడా చేతులు రావడం లేదు. ఆయన ఎందుకు ఇలా వ్యవహరిస్తున్నారన్నది ఎవరికీ అర్థం కాకుండా ఉంది.వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి జులై ఎనిమిదో తేదీన ప్లీనరీని ఏర్పాటు చేస్తారు. అయితే పార్టీ ఆవిర్భావం జరిగిన తర్వాత ప్లీనరీలు అతి కొద్దిసార్లు మాత్రమే నిర్వహించారు. అదీ అధికారంలోకి రాకముందు ఒకటి రెండు సార్లు మాత్రమే నిర్వహించారు. అంతే తప్ప పెద్దగా ప్లీనరీలను నిర్వహించిన దాఖలాలు లేవు. ఎందుకో తొలి నుంచి జగన్ ప్లీనరీ నిర్వహణ పట్ల అంతగా మొగ్గు చూపడం లేదు. ప్రత్యర్థిగా భావిస్తున్న తెలుగుదేశం పార్టీని తీసుకుంటే అధికారంలో ఉన్నా, లేకపోయినా మహానాడును ఖచ్చితంగా జరుపుతారు. అధికారంలో ఉన్నదానికంటే రెట్టింపు ఉత్సాహంతో అధికారంలో లేనప్పుడు టీడీపీ బాగా జరుపుకుంటుంది. గత ఎన్నికలకు ముందు ఒంగోలులో నిర్వహించిన మహానాడు పార్టీకి మంచి హైప్ తెచ్చిపెట్టింది.ఈ సంగతి జగన్ కు తెలియంది కాదు. కానీ ప్లీనరీ ఏర్పాటుకు మాత్రం జగన్ ముందుకు రావడం లేదు. ప్లీనరీ అంటే జగన్ కాదు..

కార్యకర్తలకు పండగ. ఎందుకంటే తమకు ఇష్టమైన పార్టీ ప్లీనరీకి దూర ప్రాంతాల నుంచి తరలి వచ్చి జెండా పట్టుకుని మరీ నినదిస్తారు. కార్యకర్తలకు పార్టీ నాయకత్వం చేసేదేమీ ఉండదు. మంచి భోజనాలు పెట్టడం తప్పించి. అంతకు మించి కార్యకర్తలు కూడా ఏదీ కోరుకోరు. తమ ప్రత్యర్థి పార్టీలు పండగలా ప్లీనరీలు జరపుకుంటుంటే ఫ్యాన్ పార్టీ కార్యకర్తలు మాత్రం నిరాశగా ప్లీనరీ ఎప్పుడు పెడతారో? నన్న ఆశతో ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. జగన్ కొన్ని నిర్ణయాలు ఇలా ఎందుకు తీసుకుంటారన్నది ఎవరికీ

కానీ మొన్న జగన్ పార్టీ ప్లీనరీపై స్పష్టత ఇచ్చారు. ఈ ఏడాది ప్లీనరీ లేదని, వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఫొటోలుకు దండలు వేసి మమ అనిపించేయడమేనని పరోక్షంగా చెప్పేశారు. వచ్చే ఏడాది బ్రహ్మాండంగా జరుపుకుందామని చెప్పారు.

అయిదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు కూడా ఒకే సారి ప్లీనరీ జరిపారు. ఇలా జగన్ తన నిర్ణయాలతో పార్టీని తానే నిర్వీర్యం చేసుకుంటున్నారన్న కామెంట్స్ వినపడుతున్నాయి. అప్పుడు కూడా తాను పార్టీ శాశ్వత అధ్యక్షుడిగా ప్రకటించుకోవడానికే. ప్రతి ఏడాది ప్లీనరీ జరుపుతూ ఒక్కో ఏడాది ఒక్కో జిల్లాలో పెడుతుంటే అక్కడ వారికి మాత్రమే కాకుండా పార్టీ క్యాడర్ కు, నేతలకు కూడా ఉత్సాహం కలుగుతుంది. కానీ జగన్ మాత్రం ఆ దిశగా ప్రయత్నం చేయకపోవడం ఆ పార్టీ క్యాడర్ చేసుకున్న పాపమేనని చెప్పాలి.

# కూటమిలో చిచ్చురేపుతున్న యార్లగడ్డ పదవి

మచిలీపట్నం, మే 13, యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్.. ఈ పేరు తెలుగు రాజకీయాల్లో వినిపిస్తూనే ఉంటుంది. అలాగని ఈయన పూర్తిస్థాయి రాజకీయ నాయకుడు కాదు. అయితేనేం ఏ ప్రభుత్వం ఉన్నా.. ఏ పార్టీ అధికారంలో ఉన్న ఆయన స్థానం పదిలం. తాజాగా కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ ఓ పదిమంది సలహా సంఘం సభ్యులను నియమించింది. అందులో ఒకరు యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్. ఆయనకు ఇప్పుడు ఎలా పదవి వచ్చింది అన్నది ప్రశ్న. తప్పకుండా కూటమి నేతల సహాయం ఆయనకు ఉంటుంది. ఆ సాయంతోనే ఆయన పదవి పొందారు. అయితే చంద్రబాబుతో పాటు టిడిపిని వ్యతిరేకించిన యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ కు పదవి ఎలా దక్కింది అన్నది ఇప్పుడు ప్రశ్న.వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో మంచి గుర్తింపు పొందారు యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్. నామినేటెడ్ పోస్టులు ఇచ్చారు జగన్మోహన్ రెడ్డి. అయితే గౌరవం కూడా దక్కించుకున్నారు. టిడిపి తో పాటు చంద్రబాబును విమర్శించడంలో పోటీపడేవారు. సహజంగానే ఇది జగన్ మోహన్ రెడ్డిని ఆకర్షిస్తుంది. అందుకే కీలకమైన నామినేటెడ్ పోస్టులు కేటాయిస్తూ వచ్చారు. అయితే జగన్ గ్రాఫ్ పడిపోయిందని తెలుసుకున్నారో ఏమో కానీ.. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పు సమయంలో నిరసిస్తూ నామినేటెడ్ పదవికి రాజీనామా చేశారు. అటు తరువాత కూడా జగన్ భజన చేయడం మానలేదు. చంద్రబాబు పై విమర్శలు కూడా మానలేదు. అటువంటి యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ కు కూటమిలో పదవి దక్కడం మాత్రం నిజంగా విశేషమే. అయితే అది పెద్ద పదవి కాకపోయినా.. గత అనుభవాల దృష్ట్యా యార్లగడ్డకు ఇవ్వడం మాత్రం నిజంగా సాహసమే.2014 నుంచి 2019 మధ్య యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ చేసిన హడావిడి అంతా కాదు. అప్పటివరకు గుర్తించిన ప్రభుత్వాలకు భిన్నంగా చంద్రబాబు సర్కారు వ్యవహరించింది. ఆ మాస్టారు ని దూరం పెట్టింది. దీనిని సహించుకోలేకపోయారు యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్. చంద్రబాబు సర్కార్ ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టిందని రేచ్చిపోయారు. మాతృభాషను చంపేస్తారా అంటూ నిలదీశారు. జగన్మోహన్ రెడ్డి పంచన చేరి చంద్రబాబు సర్కార్ పై విషం చిమ్మే మేధావుల్లో చేరిపోయారు యార్లగడ్డ లక్ష్మీప్రసాద్. అప్పటినుంచి చంద్రబాబు సర్కార్ పై విమర్శలు చేయడమే ఆయన పని. అందుకే 2019లో అధికారంలోకి వచ్చిన వెంటనే లక్ష్మీప్రసాద్ కు రెండు పదవులు ఇచ్చారు జగన్మోహన్ రెడ్డి. అయినా సరే ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పు సమయంలో ఆ రెండు పదవులకు రాజీనామా చేశారు. సరిగ్గా ఎన్నికల ముందు సీన్ చూసి కూటమి తరపున ప్రచారం చేస్తానని చెప్పుకున్నారు. కానీ ఆయన సేవలను కూటమి వినియోగించుకోలేదు.కృష్ణాజిల్లా గుడివాడ నియోజకవర్గంలో జన్మించారు యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్. మంచి విద్యాధికుడు కూడా. ఆంధ్ర యూనివర్సిటీ హిందీ విభాగంలో ఆచార్యుడిగా పని చేశారు. హిందీలో ఎంఏ పట్టా పొందారు. తెలుగు హిందీ భాషల్లో పిహెచ్డి పట్టాలు కూడా సాధించారు. నందిగామ కె.వి.ఆర్ కాలేజీలో అధ్యాపకుడిగా పని చేశారు. ఏయూలో ఆచార్యుడిగా 29 మంది విద్యార్థులకు పీహెచ్డీ మార్గదర్శకం చేశారు. ఆంధ్ర ప్రదేశ్ హిందీ అకాడమీ చైర్మన్ గా, లోక్ నాయక్ ఫౌండేషన్ అధ్యక్షుడిగా, ఏపీ అధికార భాషా సంఘం అధ్యక్షుడిగా చాలా రకాల పదవులు చేపట్టారు. పద్మ అవార్డులు కూడా దక్కించుకున్నారు. 1992లో అయితే కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారాన్ని కూడా అందుకున్నారు. అందుకే అన్ని ప్రభుత్వాలు యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ కు ప్రాధాన్యమిస్తూ వచ్చాయి. అయితే ఇప్పుడు టిడిపిని వ్యతిరేకించిన లక్ష్మీప్రసాద్ కు పదవి రావడం మాత్రం విశేషమే.

# టీడీపీలో ఎంపీ వర్సెస్ ఎమ్మెల్యే

కర్నూలు, మే 13, రాయలసీమలో అనూహ్య ఫలితాలు సాధించింది టిడిపి కూటమి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి బలమైన ప్రాంతంగా ఉండే రాయలసీమలో ఆ పార్టీకి దారుణంగా దెబ్బతీసింది. కూటమి వేవ్ లో చాలామంది నేతలు ఎంపీలు, ఎమ్మెల్యేలుగా గెలిచారు. రాయలసీమలో ఈ స్థాయి విజయాన్ని చూసిన చంద్రబాబు ఎమ్మెల్యేలతో పాటు ఎంపీలకు కీలక ఆదేశాలు ఇచ్చారు. చాలా రకాలుగా సూచనలు చేశారు. ఐకమత్యంతో ఉండి పార్టీ అభివృద్ధికి మరింత కృషి చేయాలని సూచించారు. అయితే క్షేత్రస్థాయిలో మాత్రం ఆ పరిస్థితి లేదు. ఎక్కడికక్కడే ఎమ్మెల్యేలు, ఎంపీల మధ్య విభేదాలు ఉన్నాయి. రోజురోజుకు అవి తారాస్థాయికి చేరుకుంటున్నాయి. ముఖ్యంగా కర్నూలు జిల్లాలో నివురు గప్పిన నిప్పులా పరిస్థితి ఉంది. ఎంపీ, ఎమ్మెల్యేల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితికి వచ్చినట్లు టాక్ నడుస్తోంది. ఇలానే కొనసాగితే కష్టమని ప్రచారం జరుగుతోంది.కర్నూలు జిల్లాలో ఈసారి టిడిపి కూటమి సత్తా చాటింది. 2014, 2019 ఎన్నికల్లో ప్రభంజనం చాటిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎక్కడ తోక ముడిచింది. కొత్త కొత్త నేతలు ప్రజాప్రతినిధులుగా మారారు. బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి కుమార్తె శబరి అనూహ్యంగా కర్నూలు ఎంపీ అయ్యారు. అయితే ఆది నుంచి శబరి దూకుడుగా వ్యవహరిస్తున్నారు. ఈ క్రమంలో ఆమెకు కొందరు ఎమ్మెల్యేలతో విభేదాలు తలెత్తాయి. కొన్ని సందర్భాల్లో బయటపడ్డాయి కూడా. ఆమె ఎమ్మెల్యేలను ఏమాత్రం లెక్క చేయడం లేదన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి. దీంతో జిల్లాలోని చాలామంది ఎమ్మెల్యేలతో ఆమెకు పడడం లేదు. రాజాగా నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయ సూర్యకు, ఎంపీ శబరి కి మధ్య ఉన్న వివాదాలు రోడ్డు ఎక్కాయి. ఏకంగా అధికారిక కార్యక్రమంలో ఈ విభేదాలు వెలుగు చూడడంతో జిల్లా వ్యాప్తంగా చర్చ నడుస్తోంది.బైరెడ్డి కుటుంబ సొంత నియోజకవర్గం నందికొట్కూరు. ఆ నియోజకవర్గంలో పట్టు కోసం ఆ కుటుంబం పరితపిస్తుంది. అది రిజర్వుడు నియోజకవర్గం కావడంతో ఆ కుటుంబం పోటీ చేయడానికి వీలుపడడం లేదు. అయితే కర్నూలు నుంచి ఎంపీగా ఎన్నికైన శబరి నియోజకవర్గంలో పట్టు బిగించాలని చూస్తున్నారు. ఈ క్రమంలో కొత్తగా ఒక ఫైర్ స్టేషన్ నిర్మించాలని ప్రభుత్వం భావించింది. దీనికి శంకుస్థాపన జరపాలని అధికారులకు మంత్రి అనిత ఆదేశించారు. దీంతో అధికారులు రంగం సిద్ధం చేశారు. ఈ క్రమంలో ప్రోటోకాల్ ప్రకారం కర్నూలు ఎంపీ, నందికొట్కూరు ఎమ్మెల్యేలను ఈ కార్యక్రమానికి ఆహ్వానించారు. తన నియోజకవర్గంలో జరుగుతున్న కార్యక్రమానికి ఎంపీ ని ఎందుకు పిలిచారు అంటూ ఎమ్మెల్యే జై సూర్య అధికారులను ప్రశ్నించారు. ముహూర్తానికి ముందే ఎంపీ రాకుండానే శంకుస్థాపన చేశారు. అనంతరం అక్కడ నుంచి వెళ్లిపోయారు.ఎంపీ శబరి వచ్చేసరికి ఎమ్మెల్యే అక్కడ నుంచి వెళ్లిపోవడంతో ఒక్కసారిగా షాక్ కు గురయ్యారు. ప్రోటోకాల్ ప్రకారం తాను వచ్చేదాకా ఎందుకు ఆగలేదని అధికారులను ప్రశ్నించారు. వారి తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్కడితో ఆగకుండా ఎమ్మెల్యే చేసిన శంకుస్థాపనకు పక్కనే మరో శంకుస్థాపన చేశారు శబరి. అయితే ఎమ్మెల్యే జయ సూర్య వెనుక టిడిపి శ్రేణులు అధికంగా ఉన్నారు. ఎంపీ శబరి వెనుక మాత్రం పరిమిత సంఖ్యలో మాత్రమే కనిపించారు. మొత్తానికి అయితే కర్నూలు జిల్లాలో టిడిపిలో విభేదాలు స్పష్టంగా కనిపిస్తుండటం విశేషం. మరి హై కమాండ్ ఎలాంటి దిద్దుబాటు చర్యలకు దిగుతుందో చూడాలి.

# రివర్స్ గేర్ లో వై నాట్ కుప్పం

తిరుపతి, మే 13, వై నాట్ కుప్పం అంటూ హడావిడి చేశారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు. కుప్పంలో చంద్రబాబును ఓడిస్తామని శపథం చేశారు. అంతటితో ఆగకుండా కుప్పంలో చంద్రబాబు పర్యటిస్తున్న సమయంలో అడ్డుకున్నారు కూడా. ఒకానొక దశలో దాడి చేసిన ప్రయత్నం చేశారు. అటువంటి కుప్పంలో ప్రస్తుతం సీన్ రివర్స్ అయ్యింది. కనీసం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉనికి చాటుకునేందుకు కూడా పడరాని పాట్లు పడుతోంది. కుప్పంలో స్థానిక సంస్థలతోపాటు మున్సిపాలిటీని గెలిచేసరికి చంద్రబాబును సైతం ఓడిస్తామంటూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కయ్యానికి కాలు దువ్వాయి. అక్కడ వైసీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ భరత్ ను ఎమ్మెల్సీగా చేసేసరికి ఆయన నేనే ఎమ్మెల్యేను అన్నంత రేంజ్ లో విరుచుకుపడ్డారు. వెనుకా ముందు చూసుకోలేదు. అయితే ఇప్పుడు అదే భరత్ పై తిరుగుబాటు చేస్తున్నారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు. భరత్ ను నమ్ముకుంటే పార్టీ తుడుచుపెట్టుకుపోతుందని హెచ్చరించారు. హాయ్ కమాండ్ కు హెచ్చరికలు పంపారు.2019 ఎన్నికల్లో చంద్రబాబుపై పోటీ చేశారు భరత్. జగన్ ప్రభంజనంలో చంద్రబాబు మెజారిటీ తగ్గింది. దీంతో భరత్ ను కార్నర్ చేసుకుని రాజకీయం మొదలుపెట్టారు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి. తన పుంగనూరు కంటే కుప్పం పై ఫుల్ ఫోకస్ పెట్టారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటారు. మున్సిపల్ ఎన్నికల్లో సైతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించింది. ఇక కుప్పంలో చంద్రబాబును ఓడించడమే తరువాయి అన్నట్టు వైయస్సార్ కాంగ్రెస్ నేతలు వ్యవహరించారు. జగన్మోహన్ రెడ్డి సైతం చంద్రబాబు పై భరత్ గెలిస్తే మంత్రి పదవి ఇస్తానని ప్రకటించారు. అయితే వారు ఒకటి తలిస్తే కుప్పం నియోజకవర్గ ప్రజలు మరోలా తలిచారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇక్కడ తుడుచుపెట్టుకుపోయింది.ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత ఎమ్మెల్సీ భరత్ నియోజకవర్గంలో కనిపించకుండా మానేశారు. ఇప్పుడిప్పుడే కనిపిస్తున్నారు. ఈ తరుణంలో నియోజకవర్గంలోని శాంతిపురం జడ్పిటిసి సభ్యుడు శ్రీనివాసులు, సీనియర్ నేత ఏకంగా మీడియా సమావేశం ఏర్పాటు చేసి భరత్ పై సంచలన వ్యాఖ్యలు చేశారు. భరత్ తెలుగుదేశం పార్టీ చేతుల్లోకి వెళ్లిపోయారని విమర్శించారు. టిడిపికి అనుకూలంగా పనిచేస్తున్నారని ఆరోపించారు. భజన పరులకి పదవులు ఇస్తున్నారని మండిపడ్డారు. తెలుగుదేశం పార్టీకి మేలు చేసేలా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు వైయస్సార్ కాంగ్రెస్ సీనియర్ నేతలు. అయితే వెంటనే స్పందించిన భరత్ శాంతిపురం జడ్పిటిసి సభ్యుడు శ్రీనివాసులతో పాటు సీనియర్ నేతలను సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నందున చర్యలు తీసుకున్నామని చెప్పారు.ప్రస్తుతం కుప్పం నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విలవిలలాడుతోంది. కనీసం పార్టీ వాయిస్ వినిపించేవారు కూడా కరువు అవుతున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో కుప్పంలో ఏ స్థాయిలో విరుచుకుపడ్డారో తెలియనిది కాదు. అన్న క్యాంటీన్ ప్రారంభోత్సవానికి వెళ్లిన చంద్రబాబుపై దాడి చేసినంత పనిచేశారు. ఓ మాజీ ముఖ్యమంత్రి కి దారుణంగా అవమానించారు. అయితే ఇప్పుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కాక వికలం అయింది. ఉనికి చాటుకునేందుకు కూడా ఇబ్బంది పడుతోంది.

# ఎంపీ, ఎమ్మెల్యేలే టార్గెట్

రాజమండ్రి, మే 13,బ:ఏపీలో వైసీపీ కీలక నేతలపై కేంద్ర ప్రభుత్వం దృష్టిపెట్టిందా? వారు అవినీతికి పాల్పడుతున్నారన్న పక్కా సమాచారం కేంద్రం వద్ద ఉందా? సరైన సమయంలో వారిపై పట్టుబిగించనుందా? త్వరలో ఎన్ ఫోర్స్ మెంట్ ప్రతాపం చూపనుందా? అంటే ఢిల్లీలోని ఏపీ వర్గాల నుంచి అవుననే సమాధానం వినిపిస్తోంది. ఏపీ సర్కారుకు చెందిన కొందరు పెద్దలు మనీలాండరింగ్ కు పాల్పడినట్టు ఆరోపణలు వస్తున్నాయి. వారిపై ఏ క్షణంలోనే ఈడీ దాడులు చేయవచ్చన్న టాక్ అయితే నడుస్తోంది. ప్రస్తుతానికి అంతా సైలెంట్ గా ఉన్న ఏదో జరుగుతుందన్న అనుమానాలైతే ఢిల్లీ వర్గాల్లో ఉంది. ఒక్కసారిగా రాజకీయ పరిస్థితులు మారే సూచనలైతే కనిపిస్తున్నాయి. ప్రస్తుతానికి కేంద్రం గోప్యత పాటిస్తోందని.. త్వరలో ఏదైనా జరగవచ్చని కీలక అధికారుల మధ్య అంతర్గతంగా చర్చ అయితే నడుస్తున్నట్టు తెలుస్తోంది. రాజకీయంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య గ్యాప్ పెరిగినట్టు ప్రచారం సాగుతోంది. ఈ నేపథ్యంలోనే ఏపీలోని అధికార పార్టీ పెద్దలపై కేంద్రం ఫోకస్ పెంచిందన్న వ్యాఖ్యలు అయితే వినిపిస్తున్నాయి. గోప్యత వెనుక పక్కా సమాచారం సేకరించే పనిలో ఈడీ ఉందని మాత్రం అత్యంత విశ్వసనీయవర్గాలు చెబుతున్నాయి. కొద్దిరోజుల్లో దీనిపై క్లారిటీ వచ్చే అవకాశమైతే ఉంది.ప్రధానంగా ఒక పార్లమెంట్ సభ్యుడి పేరు వినిపిస్తోంది. సదరు ఎంపీ లిక్కర్ వ్యాపారంలో ఆరితేరినట్టు ఆరోపణలున్నాయి. ఆయన ఢిల్లీ ప్రభుత్వంతో చేతులు కలపారని.. లిక్కర్ మాఫియాతో చేతులు కలిపి వందల కోట్ల రూపాయలను అక్రమంగా ఆర్జించారని ఆధారాలతో సహ కేంద్రం వద్ద సమాచారం ఉంది. సదరు ఎంపీ వ్యవహార శైలిపై కేంద్రం సీరియస్ గా ఉందని సైతం తెలుస్తోంది. ఎట్టి పరిస్థితుల్లో ఆయనపై చర్యలు తీసుకునేందుకు కేంద్రం పావులు కదుపుతున్నట్టు సమాచారం. అవినీతి కేసుల విషయంలో కేంద్రం ఇటీవల సీరియస్ గా వ్యవహరిస్తోంది. పశ్చిమబెంగాల్ ప్రభుత్వంలో ఓ కీలక మంత్రినే నేరుగా ఈడీ అదుపులోకి తీసుకున్న సందర్భాలున్నాయి. ఇటువంటి సమయంలో ఏపీలో ఆ ఎంపీ ఆగడాలు పెచ్చుమీరుతున్న దృష్ట్యా విడిచిపెట్టకూడదన్న భావనతో ప్రభుత్వం ఉంది. ఈడీకి ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు జారీచేసినట్టు వార్తలు వస్తున్నాయి.మరోవైపు రియల్ ఎస్టేట్ వ్యాపారంలో కోట్లకు పడగలెత్తిన ఐదుగురు ఎమ్మెల్యేలపై ఈడీ గురిపెట్టినట్టు తెలుస్తోంది. సదరు ఎమ్మెల్యేల వ్యాపారానికి పొరుగు రాష్ట్రాల నుంచి భారీగా పెట్టుబడులు వచ్చినట్టు ఆరోపణలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఆ ఐదుగురు ఎమ్మెల్యేల గురించి పూర్తిస్థాయిలో వివరాలు సేకరించే పనిలో ఈడీ ఉంది. ఇటీవల పార్లమెంట్ లో ఏపీలో జరుగుతున్న వ్యవహారాలు చర్చకు వచ్చాయి. సముద్ర తీరంలో ఉన్న ఇసుక, ఖనిజ సంపదను సైతం అధికార పార్టీ నేతలు దోచుకుంటున్నారని టీడీపీ ఎంపీలు ప్రస్తావించారు. దీనిపై స్పందించిన కేంద్ర ప్రభుత్వం ఏపీ పై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టనున్నట్టు కూడా చెప్పింది. ఈ నేపథ్యంలో ఒక ఎంపీ, ఐదుగురు ఎమ్మెల్యేల పాత్రపై దర్యాప్తు చేస్తున్నట్టు తెలిసింది. అన్ని వివరాలు తెప్పించుకున్న ఈడీ త్వరలో వారి వ్యాపారాలపై దాడులు చేసే అవకాశముంది.మరోవైపు సినీ ప్రముఖులపై ఈడీ దాడులు చేసే అవకాశం కూడా ఉందని ఢిల్లీ వర్గాలు చెబుతున్నాయి. కొందరు సినీ ప్రముఖుల విషయంలో ఉభయ తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నట్టు కూడా ఢిల్లీకి సమాచారముంది. వారి ఇతరత్రా వ్యాపారాల్లో ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టుకున్నట్టు కూడా ఆధారాలు సేకరించినట్టు తెలుస్తోంది. అయితే ఈ ఆరోపణలు ఎప్పటి నుంచో ఉన్నా.. తాజాగా మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో ఉభయ తెలుగు రాష్ట్రాలపై పట్టుబిగించేందుకు కేంద్రం ఈడీని ప్రయోగిస్తోందన్న టాక్ అయితే బయటకు వస్తోంది.

# పాకిస్తాన్ లో విజిలెంట్ హ్యాకర్లు

ఇస్లామాబాద్, మే 13, భారత్, పాకిస్తాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్తత ప్రభావం ఇప్పుడు సరిహద్దులకు మాత్రమే పరిమితం కాలేదు. డిజిటల్ ప్రపంచంలో కూడా ప్రతిధ్వనిస్తోంది. తాజా నివేదికల ప్రకారం, ఒక సైబర్ ఆపరేషన్ "ఆపరేషన్ సైబర్ శక్తి" లో భాగంగా భారతీయ హ్యాకర్లు పాకిస్తాన్ అనేక ముఖ్యమైన వెబ్‌సైట్‌లు, ఆన్‌లైన్ వ్యవస్థపై పడ్డారు. భారతీయ హ్యాకర్ల దెబ్బకు పాకిస్థాన్‌లోని కీలక వ్యవస్థలు ఆగమాగమయ్యాయి. ఇది భారతీయ "విజిలెంట్" హ్యాకర్లు నిర్వహిస్తున్న ఒక అనధికారిక సైబర్ క్యాంపెయిన్. ఇందులో పాకిస్థాన్‌పై డిజిటల్ యుద్ధం చేస్తుంటారు. ఇక్కడ వార్ కోడ్‌లు, కీబోర్డ్‌ల ద్వారా జరుగుతోంది. ఇందులో పాకిస్తాన్‌కు చెందిన అనేక ప్రభుత్వ, రక్షణ సంబంధిత వెబ్‌సైట్‌లను లక్ష్యంగా చేసుకున్నారు. నివేదికల ప్రకారం, ఈ క్యాంపెయిన్‌లో ఫిషింగ్, డేటా బ్రీచ్, వెబ్‌సైట్ డిఫేస్‌మెంట్ వంటి హై-ప్రొఫైల్ సైబర్ దాడులు చేపట్టారు. ఈ మిషన్ వెనుక ఎటువంటి ప్రభుత్వ సంస్థ లేదు, కానీ ఇది స్వతంత్ర హ్యాకింగ్ గ్రూప్, ఇది సరిహద్దులో జరుగుతున్న దుశ్చర్యలకు ఇలా డిజిటల్ ప్రతిస్పందన ఇస్తోంది.సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ చీ (ముందుగా ట్విట్టర్) లో పంచుకున్న సమాచారం ప్రకారం, ఆపరేషన్ సైబర్ శక్తిలో భాగంగా పాకిస్తాన్ జైళ్లకు సంబంధించిన డేటాను లీక్ చేశారు. అంతేకాకుండా, సైనిక ఇంజనీరింగ్ సర్వీసుల డేటాబేస్ కూడా సైబర్ దాడి బారిన పడింది. పాకిస్తాన్ పాత పవర్ ప్లాంట్‌కు సంబంధించిన సున్నితమైన సమాచారాన్ని కూడా యాక్సెస్ చేసినట్టు వార్తలు వస్తున్నాయి. అంతేకాకుండా బ్యాంకింగ్ లావాదేవీలకు సంబంధించిన డేటాను కూడా యాక్సెస్ చేశారని వాదన ఉంది. ఈ హ్యాకర్ గ్రూప్ ప్రకారం, వారు ఇప్పటి వరకు 700 కంటే ఎక్కువ పాకిస్తాన్ వెబ్‌సైట్‌లను డౌన్ చేశారు. 1000 కంటే ఎక్కువ అఱు౦ నెట్‌వర్క్‌లను యాక్సెస్ చేశారు. ఈ దాడి భారతదేశం నుంచి మాత్రమే కాదు, సింగపూర్, అమెరికా వంటి ప్రదేశాల నుంచి కూడా జరిగింది, దీని వలన అనేక పాకిస్తాన్ సైట్లు అంతర్జాతీయ స్థాయిలో కూడా యాక్సెస్ చేయలేకపోయాయి.2025 ఏప్రిల్ 22న పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడికి ప్రతిస్పందనగా, భారతదేశం ఆపరేషన్ సిందూర్‌ను ప్రారంభించింది. భారత సైన్యం పాకిస్తాన్‌ను గట్టిగానే దెబ్బ కొట్టింది. ఆ విధ్వంసాన్ని దాచి పెట్టడానికి పాకిస్థాన్ చాలా ప్రయత్నం చేసింది కానీ అది వీలు కావడం లేదు. దీనికి ఉదాహరణ భారత్ దాడిలో ధ్వంసమైన రహీమ్ యార్ ఖాన్ ఎయిర్‌బేస్ ఇప్పుడు పనిచేయడం లేదు. అక్కడ మరమ్మత్తు చేపడుతోంది. పాకిస్తాన్ పంజాబ్ ప్రావిన్స్‌లో ఉన్న ఈ ఎయిర్‌బేస్, ఏకైక రన్‌వేను ఒక వారం పాటు మూసివేశారు. ఎయిర్‌మెన్‌లకు పాకిస్తాన్ సివిల్ ఏవియేషన్ అథారిటీ జారీ చేసిన నోటీసులో ఇది స్పష్టమైంది. మే 18 వరకు కొనసాగుతుంది.రన్‌వేను మూసివేయడానికి కారణం పని పురోగతిలో ఉందని ఔౌంఓ తెలిపింది. కానీ పాకిస్తాన్ చాకచక్యంగా వ్యవహరించి దానిని మూసివేయడానికి గల కారణాలను చెప్పలేదు. ఇది విమాన కార్యకలాపాలకు అందుబాటులో ఉండదని మాత్రమే చెప్పింది. అందుకే నూర్ ఖాన్ ఎయిర్‌బేస్‌పై భారతదేశం ప్రతీకార దాడి చేసినట్లు స్పష్టమైంది.

# మరింత ముందుగా నైరుతి రుతుపవనాలు

హైద్రాబాద్, మే 13, ఉక్కపోతతో ఇబ్బంది పడుతున్న టైంలో ఐఎండీ గుడ్ న్యూస్ చెప్పింది. అనుకున్న టైం కంటే ముందే రుతుపవనాలు వచ్చేస్తున్నట్టు వెల్లడించింది. ఎండలతో అల్లాడిపోతున్న ప్రజలకు నిజంగా ఇది మంచి గుడ్ న్యూస్. మే 30 నాటికి దేశంలోకి రుతుపవనాలు వస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. కానీ అంతకంటే ముందుగానే వచ్చేస్తున్నట్టు మారిన వాతావరణం బట్టీ ఐఎండీ స్పష్టం చేసింది.ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు ముందుగా అనుకున్న అంచనాలు కంటే నాలుగు రోజులు ముందుగానే వచ్చేస్తున్నట్టు వాతావరణ శాఖ తెలిపింది. మే 15 తర్వాత అండమాన్ నికోబార్ దీవులకు రుతుపవనాలు చేరుకుంటాయని అంచనా వేశారు. కానీ ఇప్పుడు ఉన్న అనుకూల వాతావరణం చూస్తే ఈ రెండు రోజుల్లోనే వర్షావరణం ప్రారంభంకానుందని స్పష్టమవుతుంది. రేపు లేదా ఎల్లుండి ఉదయం అండమాన్‌కు తాకనున్న రుతుపవనాలు... 25 తర్వాత ఎప్పుడైనా కేరళను తాకబోతున్నాయి. ఇప్పుడు ఉన్న అంచనాల ప్రకారం ఈ ఏడాది పుష్కలంగా వర్షాలు పడతాయని చెబుతున్నారు. చాలా ప్రాంతాల్లో గతేడాది కంటే ఎక్కువ వర్షాలు పడతాయని లెక్కలు వేస్తున్నారు. పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, ఉక్కపోత మధ్య భారత వాతావరణ శాఖ పెచ్చిన గుడ్ న్యూస్ రైతులతోపాటు అన్ని వర్గాల ప్రజల్లో ఆనందం నింపింది. కేరళలో రుతుపవనాల రాక భారతదేశంలో వర్షాకాలం ప్రారంభంగా పరిగణిస్తారు. వ్యవసాయానికి ఈ సీజన్ చాలా ముఖ్యమైంది. సాధారణంగా రుతుపవనాలు జూన్ 1న వస్తాయి. కానీ ఈసారి మాత్రం చాలా ముందుగానే వస్తున్నట్టు వాతావరణ శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు.

## ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన సేవలందించాలి.

## ఎమ్మెల్యే గండ్ర

జయశంకర్ భూపాలపల్లి ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే వైద్యులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం భూపాలపల్లి నియోజకవర్గం చిట్యాల ప్రభుత్వ ఆసుపత్రిని ఎమ్మెల్యే సందర్శించారు. ఆస్పత్రిలో పలు వార్డుల్లో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించారు. వారి వివరాలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. రోగులకు మెరుగైన వైద్య చికిత్సను అందించారని ఆసుపత్రి సూపరింటెండెంట్ కు సూచించారు. అనంతరం ఆసుపత్రిలో డాక్టర్లు, సిబ్బందితో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఆసుపత్రిలో సిబ్బంది కొరత, సీసీ రోడ్డు, సెంట్రల్ లైటింగ్ తదితర విషయాలను ఆసుపత్రి సూపరింటెండెంట్ ఎమ్మెల్యేకు వివరించారు. అట్టి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఆసుపత్రిలో నిర్వహించిన అంతర్జాతీయ నర్సు దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అనంతరం ఆసుపత్రి వెనకాల ఉన్న చిన్న పిల్లల విభాగాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు స్థానిక కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

# పాకిస్తాన్ ఉగ్రముద్రను దాచేందుకు అగుచాట్లు

పాకిస్తాన్ తన దేశంలో పెరుగుతున్న ఉగ్రవాదాన్ని దాచడానికి తన శాయశక్తులా ప్రయత్నిస్తోంది. కానీ, ఎంత దాచాలని ప్రయత్నిస్తున్నా.. ప్రపంచానికి దాని నిజ స్వరూపం తెలుస్తూనే ఉంది. పాకిస్థాన్ ప్రభుత్వం, పాకిస్థాన్ సైన్యం అమాయక మతాధికారిగా చిత్రీకరించడానికి ప్రయత్నిస్తున్న ఉగ్రవాది, ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబా ప్రధాన నాయకుడు, సహాయక చర్యల ముసుగులో ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్నాడు. అతని పేరు హాఫీజ్ అబ్దుల్ రవూఫ్. గత కొన్ని రోజులుగా వైరల్ అవుతున్న ఓ ఫొటోలో ఉన్న వ్యక్తి ఉగ్రవాది కాదని, మత నాయకుడు అని పాకిస్తాన్ ఆర్మీ ప్రతినిధి విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. ఈ వ్యక్తి కొంతమంది పాకిస్తాన్ సైనికులతో పాటు అంత్యక్రియల ఊరేగింపులో కనిపించాడు. ఆ వ్యక్తి తన ఐడి కార్డు కూడా చూపించి తాను ఒక సాధారణ రాజకీయ కార్యకర్తనని చెప్పాడు. పాకిస్తాన్ సైన్యం ఇచ్చిన ఆ వ్యక్తి సమాచారం.. అంటే పేరు, పుట్టిన తేదీ, జాతీయ గుర్తింపు సంఖ్య కూడా అమెరికాచే ప్రత్యేకంగా నియమించబడిన గ్లోబల్ టెర్రరిస్ట్‌గా ప్రకటించబడిన వ్యక్తితో పూర్తిగా సరిపోలుతున్నట్లు తేలింది. అమెరికా ట్రెజరీ డిపార్ట్‌మెంట్ ప్రకారం.. హాఫీజ్ అబ్దుల్ రవూఫ్ లష్కరే తోయిబా, దాని ఫ్రంట్ సంస్థల కోసం విరాళాలు సేకరిస్తున్నాడు. పాకిస్తాన్ ఆర్మీ ప్రతినిధి చూపించిన ఐడి కార్డులో అతను "వెల్ఫేర్ వింగ్ ఇన్‌చార్జ్, పీఎంఎంఎల్" అని ఉంది, అంటే అతను తన కార్యకలాపాలను దాచడానికి ఒక రాజకీయ లేదా మతపరమైన సంస్థ పేరును ఉపయోగిస్తున్నాడు. పాకిస్తాన్ సైన్యం మత ప్రచారకుడిగా అభివర్ణించిన వ్యక్తి నిజానికి ఒక అంతర్జాతీయ ఉగ్రవాది. దీన్ని బట్టి పాకిస్తాన్ ఉద్దేశపూర్వకంగా ఉగ్రవాదులకు రక్షణ కల్పిస్తోందని, ప్రపంచాన్ని మోసం చేయడానికి ప్రయత్నిస్తోందని స్పష్టమవుతోందియూఎస్ ట్రెజరీ డిపార్ట్‌మెంట్ ప్రకారం.. ఉగ్రవాది హాఫీజ్ అబ్దుల్ రవూఫ్ ఫేస్ ఆఫ్ ది లష్కరే తోయిబాగా ఉన్నాడు. లష్కరే తోయిబా అగ్ర నాయకత్వ బృందంలో చేరిన హాఫీజ్ అబ్దుల్ రవూఫ్ 1999 నుండి ఆ సంస్థ కోసం పనిచేస్తున్నాడు. రవూఫ్ లష్కరే ఫ్రంట్ సంస్థ ఫలాహ్-ఎ-ఇన్సానియత్ ఫౌండేషన్ అధిపతి, ఇది సహాయ చర్యల ముసుగులో ఉగ్రవాద కార్యకలాపాల కోసం నిధులు సేకరిస్తుంది. 2008 ముంబై దాడుల తర్వాత లష్కరేపై అంతర్జాతీయంగా ఒత్తిడి పెరిగినప్పుడు, రవూఫ్ ఎఫ్ఐఎఫ్ పేరుతో పాకిస్తాన్‌లో నిధుల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించాడు. 2009లో ఈ కార్యక్రమం నుండి భారీ మొత్తంలో నిధులు సేకరించినట్లు సమాచారం. లష్కరే తోయిబా, జమాత్-ఉద్-దవా అధిపతి హాఫీజ్ మొహమ్మద్ సయీద్ సూచనల మేరకు రవూఫ్ నేరుగా పనిచేస్తాడు. 2008లో రవూఫ్ లష్కర్ మానవతా సహాయ డైరెక్టర్‌గా నియమితులయ్యాడు. 2003లో పబ్లిక్ సర్వీస్ డైరెక్టర్‌గా ఉన్నాడు. ఆగస్టు 2008లో హాఫీజ్ సయీద్ ఆదేశం మేరకు,పాకిస్తాన్‌లోని బజౌర్ ప్రాంతంలో సహాయ, నిధుల సేకరణ కార్యకలాపాలను సమీక్షించడానికి రవూఫ్ ఒక బృందానికి నాయకత్వం వహించాడు. ఇది మాత్రమే కాదు, రవూఫ్ లష్కర్ ప్రతినిధిగా కూడా ఉన్నాడు. ఆయన సంస్థ తరపున మీడియాలో, వెబ్‌సైట్‌లలో, ప్రజా వేదికలలో మాట్లాడుతున్నాడు. ఎఫ్ఐఎఫ్ ద్వారా అతను లష్కర్ కు ప్రజల మద్దతు, నిధులను సేకరించడానికి హై-ప్రొఫైల్ మీడియా ఈవెంట్లను నిర్వహిస్తాడు. డిసెంబర్ 2008లో లష్కర్ వెబ్‌సైట్‌లో పోస్ట్ చేసిన ఇంటర్వ్యూలో రవూఫ్ లష్కర్, జమాత్-ఉద్-దవా సంక్షేమ కార్యకలాపాల గురించి బహిరంగంగా మాట్లాడాడు, దానిని తన సంస్థ అని పేర్కొన్నాడు. హాఫీజ్ రవూఫ్ లష్కర్ స్వచ్ఛంద విభాగం "ఇదారా-ఎ-ఖిద్మత్-ఎ-ఖల్క్" కి కూడా నాయకత్వం వహించాడు. 2007లో అతను పెషావర్‌కు వెళ్లి, వరద బాధితుల సహాయ చర్యలను పర్యవేక్షించాడు.

మే 2004లో జమాత్-ఉద్-దవా సంక్షేమ అధిపతిగా అతను ఒక వైద్య సంస్థ వార్షిక నివేదికను కూడా సమర్పించాడు. లను 2006 ఏప్రిల్‌లో ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబాకు సంస్థలుగా అమెరికా గుర్తించింది. హాఫీజ్ సయీద్‌ను మే 2008లో ప్రత్యేకంగా నియమించబడిన గ్లోబల్ టెర్రరిస్ట గా ప్రకటించారు. 2008 డిసెంబర్ లో జమాత్-ఉద్-దవాను జుఔ 1267 ఆంక్షల జాబితాలో ఉంచారు. హాఫీజ్ అబ్దుల్ రవూఫ్ పై వచ్చిన ఆరోపణలు, ఉగ్రవాద సంస్థలు సేవ పేరుతో ఎలా భయాన్ని వ్యాప్తి చేస్తాయో మరోసారి నిరూపిస్తున్నాయి. మరో వైపు ఓవైపు భారత్ కొట్టే దెబ్బకు పాక్ బలగాలకు దిమ్మ తిరుగుతోంది. మరోవైపు బలూచ్ లిబరేషన్ ఆర్మీ (బిఎల్‌ఏ) చేసే దాడులను సైతం పాక్ ఆర్మీ తిప్పికొట్టలేక తల పట్టుకుంటోంది.

కాల్పుల విరమణ ప్రకటనతో పాక్ మోసం చేస్తుందని, పాక్ ఆర్మీ ట్రాప్‌లో పడొద్దని బలూచ్ లిబరేషన్ ఆర్మీ భారత ప్రభుత్వానికి సూచించింది. బలూచ్ లిబరేషన్ ఆర్మీ 51 కంటే ఎక్కువ ప్రదేశాలలో 71 దాడులు చేసి పాక్ బలగాలను ముప్పుతిప్పలు పెట్టింది. బలూచ్ గ్రూప్ పేరు చెబితే పాక్ బలగాలు వణికిపోతున్నాయి. పాక్ ఆర్మీ మీద గత కొన్నిరోజులుగా బలూచ్ ఆర్మీ దాడులు చేసి కొన్ని ప్రాంతాలు స్వాధీనం చేసుకుంది. ఆ ప్రాంతాలను బలూచిస్తాన్ ఆక్రమిత ప్రాంతంగా చెబుతున్నారు. దేశంలో పెను మార్పులు రానున్నాయని బిఎల్‌ఏ ఒక ప్రకటనలో తెలిపింది. భారత్ తమతో చేతులు కలిపినా, లేక తమకు మద్దతుగా నిలిస్తే తాము పాకిస్తాన్ ఆర్మీ భరతం పడతామని బలూచ్ ఆర్మీ కోరింది. బిఎల్‌ఏ గ్రూప్ విదేశీ టీమ్ అనే ఆరోపణలను ఖండించారు. తమది దేవంలోని నిర్ణయాత్మక పక్షమని పేర్కొంది. బలూచ్ ఆర్మీ ఇటీవల చేసిన దాడులలో పాకిస్తాన్ ఆర్మీ కాన్వాయ్‌లు, సీక్రెట్ మీటింగ్ కేంద్రాలు ధ్వంసమయ్యాయి.

కొన్ని దాడులలో పాక్ జవాన్లు ప్రాణాలు కోల్పోయిన వీడియోలను సైతం బలూచ్ గ్రూప్ సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఖనిజాలను లక్ష్యంగా చేసుకుని, ఇస్లామాబాద్ ప్రాంతాన్ని తమ కంట్రోల్ లోకి తెచ్చుకునేందుకు బలూచ్ గ్రూప్ ప్రయత్నాలు ముమ్మరం చేసింది. లష్కరే తోయిబా, జైషే మహ్మద్ వంటి ఉగ్రసంస్థలను పాక్ పెంచి పోషిస్తోంది. అందువల్ల సరిహద్దు దేశాల్లో ఉగ్రదాడులు పెరుగుతున్నాయి. వీటికి పాక్ సైన్యం బాధ్యత వహించాలి. పాక్ సైన్యం సహకారంతోనే ఉగ్రమూకలు చెలరేగుతున్నాయని బలూచ్ ప్రతినిధులు తీవ్ర ఆరోపణలు చేశారు.

## అమెరికాకు భారత్ స్టాండ్ వివరించిన ప్రధాని

న్యూఢిల్లీ మే 13, (న్యూస్ పల్స్) జాతీని ఉద్దేశించి ప్రసంగించిన ప్రధానమంత్రి మోదీ కీలక విషయాలపై క్లారిటీ ఇచ్చారు. వందల ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న జమ్ముకశ్మీర్ సమస్యను తాను పరిష్కరిస్తానంటూ ఆదివారం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ స్టేట్మెంట్ ఇచ్చారు. ఇది ఇండియాలో పెద్ద చర్చకే దారి తీసింది. అయితే ప్రధానమంత్రి మోదీ మాత్రం ఈ అంశాన్ని ప్రస్తావించకుండానే చాలా క్లియర్‌గా పెద్దన్న అవసరం లేదు అని చెప్పేశారు. అసలు జమ్ముకశ్మీర్‌పై సమస్యే లేదని స్పష్టం చేశారు. పాకిస్థాన్‌తో తాను చర్చలకు కూర్చోవాలంటే అది పీవోకే, ఉగ్రవాదంపై మాత్రమే అని చెప్పిన ప్రధాన మంత్ర మోదీ టోన్‌లో చాలా డెప్త్ ఉందని అంటున్నారు. జమ్ముకశ్మీర్ అనేది ఇక్కడ సమస్య కాదని పీవోకే మాత్రమే సమస్యగా చెప్పేశారు. అన్నింటి కంటే ముఖ్యమైన మరో సమస్య ఉగ్రవాదమని ఈ రెండు విషయాలపై మాత్రమే చర్చించేందుకు సిద్ధమని తేల్చి చెప్పారు. ఉగ్రవాదం, వాణిజ్యం కలిసి చేయలేమని ప్రధాని మోదీ అన్నారు మరియు "నీరు, రక్తం కలిసి ప్రవహించలేవని అన్నారు. జమ్మూ కాశ్మీర్ లో పహల్గామ్ లో జరిగిన ఉగ్రవాద దాడిలో 26 మంది మరణించిన రెండు వారాల తర్వాత, మే 7న భారతదేశం ప్రారంభించిన ఆపరేషన్ సిందూర్ పై ప్రధాని మోదీ తొలి స్పందన ఇది. ఇది యుద్ధాల యుగం కాదు' అనే తన సందేశాన్ని పునరుద్ఘాటించారు. అలాగనే ఉగ్రవాదుల యుగం కూడా దాని తెలిపారు. "యుద్ధభూమిలో ప్రతిసారీ పాకిస్తాన్ ఓడిపోయింది. ఈసారి ఆపరేషన్ సిందూర్‌లో కొత్త అంశాన్ని జోడించాం. ఆపరేషన్ టైంలో 'భారతదేశంలో తయారు చేసిన' ఆయుధాలను వాడాం. వాటి ప్రామాణికత నిరూపితమైంది. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో అందరం ఐక్యంగా ఉండాలి. ఈ ఐక్యత మనకు అతిపెద్ద బలం" అని మోదీ అన్నారు. మే 10న ప్రకటించిన కాల్పుల విరమణ ఒప్పందం గురించి మాట్లాడుతూ "మొదటి మూడు రోజుల్లోనే పాకిస్తాన్‌లో భారత్ భారీ విధ్వంసం సృష్టించింది, అది వారిని పూర్తిగా నిస్సహాయులను చేసింది. భారత్ దూకుడు ఫలితంగా ఉద్రిక్తత తగ్గించడానికి పాకిస్థాన్ మార్గాలు వెతుక్కుంది. అంతర్జాతీయ సమాజానికి విజ్ఞప్తి చేసింది. పూర్తిగా ఓడిపోయిన తర్వాత మే 10 మధ్యాహ్నం మన ఆఉఓని సంప్రదించి వేడుకుంది." అని ఈ క్రెడిట్ కూడా అమెరికాకు ఇవ్వలేదు మోదీ. పాకిస్థాన్ కాళ్లబేరానికి వచ్చిందని చెప్పారు. అంతే కానీ అమెరికా చెప్పిందనో ఎవరో బెదిరించారోనే వెనక్కి తగ్గలేదని స్పష్టం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జాతిని ఉద్దేశించి ప్రసంగించడానికి ముందు మీడియాతో మాట్లాడిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్, పాకిస్థాన్ మధ్య ఇష్యూలో తానే క్రెడిట్ కొట్టేసేందుకు యత్నించారు. అందుకే ఇరు దేశాలతో చర్చలు జరిపామని అంగీకరించకుంటే వ్యాపారాలు నిలిపేస్తామని వార్నింగ్ ఇచ్చినట్టు బిల్డప్ ఇచ్చారు. రెండు దేశాలు అణ్వాయుధ శక్తులని ఆయన పేర్కొన్నారు. రెండు దేశాల మధ్య కాల్పుల విరమణకు ఒప్పించడానికి చాలా ప్రయత్నాలు చేశామన్నారు. ఇందులో తన కృషి ఫలించిందని అన్నారు. అణు యుద్ధాల గురించి అమెరికా అధ్యక్షుడు చెప్పిన విషయాన్ని భారత్ ఖండించింది. అణ్వాయుధాలు ఉపయోగించాలన్న ఆలోచన భారత్‌కు ఎప్పుడూ లేదని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ఈసారి కూడా 9 ఉగ్రవాద స్థావరాలను మాత్రమే లక్ష్యంగా చేసుకున్నట్టు వివరించాయి. కాల్పుల విరమణలో అమెరికా పాత్ర లేదని ఉన్నత వర్గాల తెలిపాయి. మీరు ఆగిపోతే మేం ఆగిపోతామని పాక్ ఆఉఓా అభ్యర్థనకు భారతదేశం అంగీకరించిందని తెలిపాయి.

## హాట్ టాపిక్ గా మారిన దామోదర

మెదక్, మే 13, తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ చేసిన కామెంట్స్ ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాఫిగ్గా మారాయి. తాను కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ మంత్రి కాకపోయినా? తనకు ఏం సంబంధం లేకపోయినా జగిత్యాల రాజకీయంపై దామోధర రియాక్ట్ కావడం చర్చనీయాంశంగా మారింది. ఆల్ ఆఫ్ సడెన్ గా జగిత్యాల జిల్లా పర్యటనకు వెళ్లారు మంత్రి దామోధర రాజనర్సింహ. ధర్మపురిలో ఏదో మొక్కు తీర్చుకున్న ఆయన.. జగిత్యాల వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో రివ్యూ చేశారు. ఆ తర్వాత నేరుగా మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నివాసానికి వెళ్లారు. అంతవరకు అంతా బాగానే ఉన్నా.. జీవన్ రెడ్డి నివాసంలో మంత్రి మాట్లాడుతూ? కాంగ్రెస్ పార్టీకి జీవన్ రెడ్డి పెద్ద అసెట్ అని..అసలు సిసలైన కాంగ్రెస్ వాది అంటూ కామెంట్స్ చేశారు. జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో అత్యంత సీనియర్ నేతని..పార్టీలో ఆయన గౌరవాన్ని కాపాడేందుకు తనవంతు ప్రయత్నం చేస్తానంటూ చేసిన కామెంట్స్ ఇప్పుడు తెలంగాణ కాంగ్రెస్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. మంత్రి దామోదర రాజనర్సింహ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు ఇంచార్జ్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. కరీంనగర్ జిల్లా రాజకీయాలతో ఆయనకు ఏం సంబంధం లేదు. అయితే రెండు రోజుల క్రితం జగిత్యాల జిల్లాకు వెళ్లిన మంత్రి?మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నివాసానికి వెళ్లారు. అంతేకాదు.. జగిత్యాలలో కాంగ్రెస్ పార్టీ పొలిటికల్ సిచువేషన్ సెన్సిటీవ్ గా ఉన్నప్పటికీ? జీవన్ రెడ్డికి మద్దతుగా ఇంట్రస్టింగ్ కామెంట్స్ చేశారు. అక్కడి సిట్టింగ్ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీలో చేరిన నాటి నుంచే అక్కడ సీనియర్‌నేత మాజీ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి, సిట్టింగ్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మధ్య పరిస్థితి ఉప్పు, నిప్పులా మారింది. ఇద్దరు నేతల మధ్య మాటలయుద్ధం రోజు రోజుకు తారాస్థాయికి చేరుతోంది. ఇద్దరి మధ్య పచ్చిగడ్డి భగ్గుమనేలా పరిస్థితి తయారైందట. ఇలాంటి పరిస్థితుల్లో మంత్రి దామోదర జీవన్‌రెడ్డికి మద్దతుగా కామెంట్స్ చేయడం పార్టీలో చర్చనీయాంశంగా మారింది. అసలు జీవన్ రెడ్డి విషయంలో ఇన్ని రోజుల తర్వాత మంత్రి దామోదర ఇప్పుడే ఎందుకిలా కామెంట్స్ చేశారన్నదానిపై రకరకాల ఊహాగానాలు విన్పిస్తున్నాయి. మాజీ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి కొంత కాలంగా చేస్తున్న కామెంట్స్ పార్టీని, సీఎం రేవంత్ రెడ్డిని ఇరుకున పెట్టే విధంగా ఉంటున్నాయనే చర్చ పార్టీవర్గాల్లో విన్పిస్తోంది. పార్టీ ఫిరాయింపులతో పాటు తరచూ ఏదో ఒక ఇష్యూపై జీవన్‌రెడ్డి కామెంట్స్ చేస్తున్నారు. దీంతో సీఎం రేవంత్ రెడ్డితో పాటు పార్టీలో ముఖ్యమైన నేతలు కూడా జీవన్‌రెడ్డి విషయంలో అంటీముట్టనట్టే వ్యవహరిస్తున్నారన్న టాక్ వినిపిస్తోంది. ఇన్నాళ్లు జీవన్ రెడ్డి విషయంలో ఎప్పుడూ స్పందించని దామోధర ఇప్పుడు ఆయనను వెనుకేసుకొస్తూ మాట్లాడ్డం వెనుక మరేదో ఉందనే టాక్ నడుస్తోంది. ఈ మధ్య జరిగిన ఐఏఎస్ బదిలీల విషయంలో ఆరోగ్య శాఖలోని ఇద్దరు అధికారులను మంత్రికి సంబంధం లేకుండా బదిలీ చేశారనే చర్చ నడుస్తోంది. అప్పటినుండి రగిలిపోతున్న దామోధర?ఇప్పుడిలా రియాక్ట్ అయ్యారనే టాక్ విన్పిస్తోంది. అయితే కరీంనగర్ జిల్లాలో జీవన్ రెడ్డికి, ఎమ్మెల్యే సంజయ్ కి మధ్య అస్సలు పొసగడంలేదని బహిరంగ రహస్యమే. సీఎం రేవంత్ రెడ్డి మనిషిగానే ఎమ్మెల్యే సంజయ్ కి ముద్ర పడింది. సంజయ్ సైతం నియోజకవర్గ అభివృద్ధి నిధుల కోసం నేరుగా సీఎంనే సంప్రదించి నిధులను మంజూరు చేయించుకుంటున్నారట. అయితే సంజయ్ కుమార్ కి, జీవన్ రెడ్డికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరిన ఇలాంటి పరిస్థితుల్లో మంత్రి దామోదర చేసిన కామెంట్స్ ఇప్పుడు కాకపుట్టిస్తున్నాయి. దీనిపై సంజయ్ కుమార్ వర్గం అసహనం వ్యక్తం చేస్తుండగా? అటు సీయం రేవంత్ ఈ అంశంపై ఎలా రియాక్ట్ అవుతారన్నది ఆసక్తికరంగా మారింది.

## అందుబాటులోకి జీహెచ్ఎంసీ యాప్

హైదరాబాద్, మే 13, హైదరాబాద్ నగర జనాభా రోజురోజుకూ పెరుగుతోంది. జనాభా తోపాటు.. సమస్యలు కూడా పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో జీహెచ్ఎంసీ కీలక నిర్ణయం తీసుకుంది. మై జీహెచ్ఎంసీ యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. దీని ద్వారా సమస్యల పరిష్కారాన్ని సులభతరం చేశారు. పలు సేవలను అందిస్తున్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ప్రజల కోసం జీహెచ్ఎంసీ మరో కీలక నిర్ణయం తీసుకుంది. పలు రకాల పౌర సేవలను అందించడానికి 'మై జీహెచ్ఎంసీ' మొబైల్ యాప్ అందుబాటులోకి తీసుకొచ్చింది. దీని ద్వారా అందించే సేవలను జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్‌వి కర్ణన్ వివరించారు. నగర పౌరులు ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని.. అరచేతి నుంచే సేవలను పొందాలని సూచించారు..ఈ యాప్ ద్వారా పారిశుద్ధ్యం, ఇంజినీరింగ్, ఆరోగ్యం, వీధి దీపాలు, మురుగునీటి సమస్య, రహదారులను ఊడ్చడం వంటి సమస్యలపై ఫిర్యాదు చేయాల్సి వస్తే.. ఫొటో తీసి సమస్య ఉన్న ప్రాంతం నుంచే ఫిర్యాదు చేయవచ్చు..పౌరులు పంపిన ఫొటోలను కంట్రోల్ రూమ్ నుంచి పరిశీలిస్తారు. యాప్‌లో ఫిర్యాదు నమోదైన ప్రాంతానికి సంబంధిత అధికారులను పంపిస్తారు..ఫిర్యాదు చేసిన వ్యక్తి మొబైల్‌కు కంప్లైంట్ నంబర్, సంబంధిత అధికారి ఫోన్ నెంబర్లతో మెసేజ్ వస్తుంది. యాప్‌లో ఫిర్యాదు పరిష్కారమైందా, లేదా అని సూరిచూసుకోవచ్చుసమస్య పరిష్కారం కాకపోయినా.. అయినట్టు చూపే అధికారులపై కంట్రోల్ రూమ్ నంబర్ 040-21111111 కు ఫిర్యాదు చేయొచ్చు.సమస్యల పరిష్కారమే కాకుండా.. పలు సేవల కోసం దీన్ని వినియోగించవచ్చు. ట్రేడ్ లైసెన్సుకు దరఖాస్తు, ఆస్తిపన్ను మదింపు, పెంపుడు శునకానికి లైసెన్సు తీసుకోవడం, నిర్మాణ వ్యర్థాల తరలింపునకు వాహనాన్ని బుక్ చేసుకోవచ్చు.ప్రజల నివాస ప్రాంతాల్లో దోమల సమస్య, వీధి దీపాల ఏర్పాటు, రోడ్లపై గుంతలు, వీధి కుక్కలు, ఆహార కల్తీ, తదితర సమస్యలపైనా ఈ యాప్ ద్వారా ఫిర్యాదు చేయొచ్చు.ట్రేడ్ లైసెన్సు, ఆస్తిపన్ను, ఇతరత్రా పన్నులను డెబిట్ కార్డు, యూపీఐ ద్వారా చెల్లించవచ్చు. జీహెచ్ఎంసీ కార్యాలయాలు, వార్డు ఆఫీసులు, ప్రజా మరుగుదొడ్లు, వాతావరణ సమాచారం.. ఇలా చాలా అవసరమైన సేవలు పొందవచ్చు..గ్రేటర్ ప్రజల సౌకర్యం కోసం ఈ యాప్‌ను మరింత సులభతరంగా మార్చామని.. జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్‌వి కర్ణన్ వివరించారు. ఈ యాప్‌ను ఉపయోగించుకుని వ్యక్తిగత, సమాజ సమస్యల పరిష్కారం పొందవచ్చని చెప్పారు..ఈ యాప్ ఆండ్రాయిడ్, ఐఓఎస్ ప్లాట్‌ఫామ్‌లలో అందుబాటులో ఉంది. దీన్ని ప్లే స్టోర్, యాప్ స్టోర్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.డిజిటల్‌గా సంతకం చేసిన జనన, మరణ ధృవపత్రాలను దీని ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఇంటి నుంచి నిర్మాణ వ్యర్థాలను తొలగించడానికి ఈ యాప్ ద్వారా వాహనాన్ని బుక్ చేసుకోవచ్చు.

## రేవంత్ టార్గెట్ గా హైడ్రాపై ఈటెల బాణాలు

హైదరాబాద్, మే 13, బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్‌పై ఫైర్ అయ్యారు. ప్రజా సమస్యలను పట్టించుకోకుండా.. ఇళ్లు కూల్చడమే లక్ష్యంగా పని చేస్తున్నారని ఆరోపించారు. ఎవరు చెప్పినా విననివారిని నాయకుడు అనరు.. సైకో అంటారు.. అని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల సమస్యలు నిర్లక్ష్యం చేసి.. హైడ్రా పేరుతో పక్కా ఇళ్లను కూలగొట్టే పనిలో ఉన్నారని.. బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ ఆరోపించారు. 1965లో అల్వాల్‌లో ఏర్పడిన కాలనీనిలో ఇళ్లను కూలగొట్టే ప్రయత్నం చేస్తూ.. గుడులకు కూడా నోటీసులు ఇచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆనాడు అక్కడ జనావాసాలకు ఆస్కారం లేదని.. అప్పుడు ఇల్లు కట్టుకున్నారని వివరించారు. ఒక తరం త్యాగం చేస్తే.. రెండో తరం ఇల్లు కట్టుకుంది.. మూడో తరం చదువుకుంటోందని ఈటెల వ్యాఖ్యానించారు.'ప్రజల జీవనంలో మంచి మార్పు వస్తదని ముఖ్యమంత్రిని చేస్తే.. మేం ఎవరు చెప్పినా వినను.. నాకు నేను నిర్ణయం తీసుకుంటానంటున్నడు. హైడ్రా పేరుతో పక్కా ఇల్లు కూలగొట్టుడే.. అడ్డమొచ్చినవాళ్లను బుల్డోజర్లతో తొక్కవలసిందే అన్నట్లుగా స్టేట్‌మెంట్ ఇస్తున్నడు. ఇంటెలిజన్స్ వ్యవస్థను అడిగినా ఇక్కడి ప్రజల పరిస్థితి చెప్తారు. అయినా ఎందుకు వినడం లేదు. ఎవరు చెప్పినా విననివారిని నాయకుడు అనరు.. సైకో అంటరు. ఆయనకు ఆయనే చెప్పుకుంటున్నరు.. క్రాక్ అని. ఇలానే నల్లచెరువులో హైడ్రాతో ఇల్లు కూలగొట్టినప్పుడు.. బుచ్చమ్మ ఆత్మహత్య చేసుకుని చనిపోయింది' అని ఈటెల రాజేందర్ వ్యాఖ్యానించారు.'ప్రజలు కంటిమీద కునుకు లేకుండా బాధపడ్తుంటే.. ఆత్మహత్య చేసుకుంటుంటే.. నవ్వేవాళ్లను సైకో అంటరు. కోర్టుల్లో అడ్వకేట్లు వాదిస్తరు. అంతిమ న్యాయ నిర్ణేత జడ్జి. ప్రజాస్వామ్యంలో ఏ పార్టీ కర్తవ్యం ఆ పార్టీకి ఉంటది. ఆయా పార్టీల ఎజెండా ఆయా పార్టీలకు ఉంటది. కానీ అంతిమంగా న్యాయ నిర్ణేతలు ప్రజలే ఉంటరు. నేను ఆనాడు ఏ పైఅధికారితో మాట్లాడినా కూడా.. కూలగొట్టడం లేదని, ఆక్రమించుకోవడం లేదని చెప్పారు. చివరకు కిరాయికి ఉండే వాళ్లతో దొంగ స్టేట్ మెంట్లు ఇప్పించారు' అని ఈటెల మండిపడ్డారు.'గత 5-10 ఏళ్ల కిందట నిర్మించిన ఇండ్లను, కట్టడాలను కూలగొట్టమని హైడ్రా ప్రకటించింది. మళ్లీ బాచుపల్లి, ప్రగతి నగర్‌లో 5-7 అంతస్థుల భవనాలను కూలగొడతామని నోటీసులిచ్చారు. అక్కడ నివాసం ఉంటున్న ప్రజలు ఆర్తనాదాలు పెట్టారు. మచ్చబొల్లారంలో 133 డివిజన్‌లో ఒక హిందూ శ్మశానవాటికతో పాటు.. ముస్లిం శ్మశానవాటికలు ఉన్నాయి. ఇవి గవర్నమెంట్ భూమిలో వెలిసినవి కాదు. ఈ శ్మశాన వాటిక కోసం సామల వెంకట్ రెడ్డి అనే భూదాత 20 ఎకరాల భూమి కొని.. 5 ఎకరాల భూమి ముస్లిం శ్మశానవాటికకు, 15 ఎకరాల భూమిని హిందూ శ్మశానవాటికకకు ఇచ్చారు. మచ్చబొల్లారం చుట్టూ 55 కాలనీలు ఉంటాయి. అక్కడ భూముల్లో కూడా కూల్చివేతలు చేశారు' అని రాజేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.'రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ కుప్పకూలడానికి ప్రధాన కారణం సీఎం రేవంత్ రెడ్డి. నేను ఆరు బడ్జెట్‌లు ప్రవేశపెట్టిన మాజీ ఆర్థిక మంత్రిని. సంవత్సరానికి రూ.5 వేలు కూడా అదనంగా ఖర్చుపెట్టే ఆస్కారం లేదని రేవంత్ రెడ్డికి చెప్పిన. 6 గ్యారంటీలు, 66 హామీలు, 420 పనులకు అనేక రకాలుగా అబద్ధాలు చెప్పిన వ్యక్తి రేవంత్ రెడ్డి. 15 నెలల పాలనలోనే ప్రజలకు ఈ విషయం అర్థమైంది' అని ఈటెల వ్యాఖ్యానించారు.

## కళకళలాడుతున్న లాడ్ బజార్

హైదరాబాద్, మే 13, హైదరాబాద్ నగరం పాతబస్తీలోని చార్మినార్ పరిసర ప్రాంతంలో ప్రసిద్ధ గాజుల మార్కెటే ఈ లాడ్ బజార్. ఇక్కడ ప్రత్యేకంగా తయారుచేసిన గాజులు విరివిగా దొరుకుతాయి. లాడ్ బజార్‌లో షాపింగ్ చేయడానికి వచ్చే ఆడవాళ్లతో ఆ ప్రాంతమంతా ఎప్పుడూ సందడిగా ఉంటుంది. అంతటి పేరున్న ఈ ప్రాంతం కొన్ని రోజులుగా మరింత ప్రత్యేకతను సంతరించుకుంది. దీనికి ప్రధాన కారణం మిస్ వరల్డ్ పోటీలకు చెందిన అంతర్జాతీయ సుందరీమణులు ఇటీవల చార్మినార్‌ను సందర్శించడమే. ప్రపంచ దేశాల అందగత్తెలు ఈ ప్రాంతాన్ని సందర్శించడంతో అందరి నోళ్లలో ఇప్పుడు లాడ్ బజార్ పేరే వినబడుతోంది. దాంతో పాటు సహజంగానే అమ్మకాలు పెరిగినట్టు స్థానిక వ్యాపారస్తులు చెబుతున్నారు. అయితే.. ఇదే సందర్భాన్ని అవకాశంగా మలచుకున్న గాజుల వ్యాపారులు తమ షాపుల్ని కొత్తగా అలంకరిస్తున్నారు. సందర్శకులను, కొనుగోలుదారులను ఆకర్షించడానికి వింత వింత డిజైన్ల గాజులతో, ట్రెండీ కలర్స్‌తో, శబ్దాన్ని ఇస్తూ మెరిసిపోతున్న వయ్యారపు గాజులతో బజార్‌ను కళకళలాడేలా తీర్చిదిద్దుతున్నారు. పాకిస్థాన్, రాజస్థాన్, లక్నో వంటి తదితర ప్రదేశాల నుంచి తెప్పించిన ప్రత్యేక హ్యాండ్‌మేడ్ గాజులు ఇప్పుడు లాడ్ బజార్‌లో అందుబాటులో ఉన్నాయి. ఎప్పుడూ కళకళలాడుతూ ఉండే చార్మినార్ పరిసరాలు ప్రపంచ అందగత్తెలు రాకతో మరింత కొత్త శోభను సంతరించుకున్నాయి. ఎప్పుడూ సందర్శకులతో హడావిడిగా ఉండే ఈ ప్రాంతం మిస్ వరల్డ్ బావమల సందర్శనతో మరింత సందడిగా మారింది. ఇది ఒక రకంగా నగర అభివృద్ధికి, వ్యాపార లావాదేవీలకు మంచి చేస్తుందని అంటున్నారు స్థానికులు. ప్రపంచ దేశాల సుందరీమణులు చార్మినార్ గాజులపై ఆసక్తి చూపడంపై స్థానిక వ్యాపారులకు కూడా కొత్త ఉత్సాహాన్ని ఇచ్చినట్లయింది. దీంతో ఇప్పుడు వివిధ దేశాల పర్యాటకులు కూడా ఈ ప్రాంతానికి రావడానికి ఆసక్తి కనబరుస్తున్నట్లు తెలుస్తోంది. మొత్తంగా హైదరాబాద్ నగరంలో మిస్ వరల్డ్ పోటీలు జరుగుతుండడం.. నగర అభివృద్ధికే కాకుండా తమకు కలిసొచ్చిందని వ్యాపారాలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడు లాడ్ బజార్ అంటే కేవలం గాజుల మార్కెట్ మాత్రమే కాదు.. గ్లోబల్ గ్లామర్‌కు తెరతీసే అద్దం అవుతుందని, ఇది స్వాగతించదగిన పరిణామం అని స్థానిక వ్యాపారులు చెబుతున్నారు.

## మిర్యాలగూడ పట్టణ సమస్యల పరిష్కారానికి కృషి

మిర్యాలగూడ కళాభారతిలో పట్టణ అభివృద్ధిపై రెవిన్యూ,మున్సిపల్ అధికారులు సమీక్ష సమావేశం నిర్వహించారు. సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,సబ్ కలెక్టర్ నారాయణ అమిత్,ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. వీడియో ప్రజెంటేషన్ ద్వారా పట్టణ సమస్యలను కలెక్టర్ కు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి వివరించారు. సానుకూలంగా స్పందించిన కలెక్టర్ సమస్యలను పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. .

# ఆంధ్రావాళ్లు...నాన్ లోకల్ టాప్ ర్యాంక్ వచ్చిన లాభం లేదు

హైదరాబాద్, మే 13 తెలంగాణ ఎంసెట్ ఫలితాల్లో ర్యాంకులు సాధించిన ఏపీ విద్యార్థులకు బ్యాడ్‌న్యూస్. టాప్ ర్యాంకులు సాధించినా సీట్లు మాత్రం రావు. ఈ విద్యా సంవత్సరం నుండి అమల్లోకి వస్తున్న కొత్త నిబంధనల ప్రకారం వారికి కన్వీనర్ కోటాలో 15 శాతం సీట్లు పొందే అవకాశం లేదు. విభజన చట్టంలోని పదేళ్ల గడువు ముగియడంతో.. తెలంగాణ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. కన్వీనర్ కోటాలోని 85 శాతం సీట్లు స్థానికులకు కేటాయిస్తుండగా.. మిగిలిన 15 శాతం స్థానికేతర కోటా సీట్లు కూడా తెలంగాణ మూలాలున్న కుటుంబాల విద్యార్థులకే దక్కుతాయి.అంటే ఏపీ సహా.. ఇతర రాష్ట్రాల విద్యార్థుల తల్లిదండ్రులు తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగులైతేనే వారు ఈ కోటాకు అర్హులు. గత పదేళ్లలో ఏటా ఈ 15 శాతం కోటాలో 3,500 నుండి 4,000 సీట్లు ఏపీ విద్యార్థులకు దక్కేవి. ఈసారి ఆ అవకాశం లేకపోవడంతో తెలంగాణ విద్యార్థులకు ఆ మేరకు ప్రయోజనం చేకూరనుంది. దీనివల్ల ఈసారి మంచి కాలేజీల్లో కటాఫ్ ర్యాంకులు పెరిగే అవకాశం ఉంది. హైదరాబాద్ నగరంలో ఇంటర్ చదివినప్పటికీ.. స్థానిక కోటా కింద సీటు పొందాలంటే విద్యార్థులు 6 నుండి ఇంటర్ వరకు ఏడేళ్లలో నాలుగేళ్లు తెలంగాణలో చదివి ఉండాలి. దీంతో హైదరాబాద్‌లోని కార్పొరేట్ కాలేజీల్లో ఇంటర్ చదివిన చాలా మంది ఏపీ విద్యార్థులు స్థానికేతరులుగా పరిగణించబడతారు.

వారు మంచి ర్యాంకులు సాధించినా.. కన్వీనర్ కోటా సీటు మాత్రం పొందలేరు.విజయవాడలోని కాలేజీల్లో చదివిన విద్యార్థులు ప్రాక్టీస్ కోసం తెలంగాణ ఎంసెట్ రాసినా.. వారు కూడా ప్రవేశానికి అర్హులు కాదు. నిజానికి ఎంసెట్‌లో మంచి ర్యాంకులు సాధించిన విద్యార్థులు చాలా మంది జేఈఈ మెయిన్‌లోనూ మంచి ర్యాంకులు పొందినవారే. వారు ఐఐటీలు లేదా టాప్ ఎన్ఐటీల్లో సీట్లు పొందుతారు. కాబట్టి, ఎంసెట్‌లో టాప్ ర్యాంకులు సాధించిన తెలంగాణ విద్యార్థులు కూడా ఇక్కడ చేరేది చాలా తక్కువగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.

# ఐటీ కారిడార్లలో అండర్ పాస్ లు

హైదరాబాద్, మే 13,ప్రపంచ వ్యాప్త కంపెనీలకు కేంద్రంగా మారిన ఐటీ కారిడార్‌కు నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి లక్షలాది మంది ఉద్యోగులు అనేక రవాణా మార్గాల ద్వారా ప్రతిరోజు రాకపోకలు సాగిస్తున్నారు. మెట్రో రైలు.. ఆర్టీసీ బస్సులు అందుబాటులో ఉన్నప్పటికీ, అవి ఉద్యోగుల అవసరాలకు తగినంతగా లేవు. దీని కారణంగా.. చాలా మంది ఉద్యోగులు కంపెనీల క్యాబ్‌లు, బస్సులు.. వారి సొంత వాహనాలైన కార్లు, ద్విచక్ర వాహనాలను ఉపయోగిస్తున్నారు. ఇది సైబరాబాద్ పరిధిలో ట్రాఫిక్ సమస్యలను మరింత తీవ్రతరం చేస్తోంది. ఈ సమస్యను గుర్తించిన సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు.. ప్రస్తుత అవసరాలను పరిగణనలోకి తీసుకోవడమే కాకుండా.. భవిష్యత్తులో తలెత్తే ట్రాఫిక్ సమస్యలను కూడా పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటున్నారు.సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ సీపీ డాక్టర్ గజరావు భూపాల్, తెలంగాణఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇండస్ట్రియల్ కార్పొరేషన్ (టీజీఐఐసీ) మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి.. ఇతర ఉన్నతాధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. జీహెచ్ఎంసీ శేరిలింగంపల్లి అధికారులతో కలిసి రోడ్ల విస్తరణతో పాటు ప్రధాన రహదారులకు ప్రత్యామ్నాయంగా కొత్త లింక్ రోడ్లను నిర్మించాల్సిన అవసరాన్ని అధికారులు గుర్తించారు. సైబరాబాద్ పరిధిలోని వివిధ ఐటీ సెజ్‌లలో తెలంగాణఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇండస్ట్రియల్ కార్పొరేషన్ (టీజీఐఐసీ) మౌలిక సదుపాయాలను అందిస్తోంది. మిగిలిన ప్రాంతాల్లో జీహెచ్ఎంసీ శేరిలింగంపల్లి జోన్, నార్సింగ్, మణికొండ మునిసిపాలిటీ, తెల్లాపూర్ మునిసిపాలిటీలు మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నాయి. ప్రతిరోజు రోడ్లపై ట్రాఫిక్ పరిస్థితులను అధ్యయనం చేసిన పోలీసులు, ట్రాఫిక్ అధికంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి, ఆ ప్రాంతాల్లోని ప్రధాన రహదారులకు ప్రత్యామ్నాయంగా కొత్త లింక్ రోడ్లను అభివృద్ధి చేయాలని సంబంధిత శాఖల ఉన్నతాధికారులకు నివేదించారు. ఈ ప్రయత్నాల్లో భాగంగా.. గచ్చిబౌలి రాంకీ టవర్స్ నుండి కొండాపూర్ డిఎల్ఎఫ్ సెజ్ మీదుగా ట్రిపుల్ ఐటీ జంక్షన్ వరకు ఉన్న రహదారిని విస్తరిస్తే.. భవిష్యత్తులో గచ్చిబౌలి ప్రధాన కూడలిలో ట్రాఫిక్ గణనీయంగా తగ్గుతుందని పోలీసులు సూచించారు. మాదాపూర్ రత్నదీప్ నుండి రహేజా మైండ్ స్పేస్ ఐటీ సెజ్ మీదుగా టీ హబ్ జంక్షన్ రోడ్డుకు కలిపేలా కొత్త రహదారిని అభివృద్ధి చేయాలని కూడా ప్రతిపాదించారు.

రాయదుర్గం మైండ్ స్పేస్ జంక్షన్ సమీపంలోని టీ హబ్ వైపు నుండి ఓఆర్ఆర్ గచ్చిబౌలికి వెళ్లే మార్గంలో మరొక అండర్ పాస్ నిర్మిస్తే, జూబ్లీహిల్స్ నుండి దుర్గం కేబుల్ బ్రిడ్జి మీదుగా వచ్చే ట్రాఫిక్ సాఫీగా ఓఆర్ఆర్ మీదుగా గచ్చిబౌలి ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, కోకాపేట, నానక్ రాంగూడ వంటి ప్రాంతాలకు వెళ్లేందుకు అవకాశం ఉంటుందని ట్రాఫిక్ పోలీసులు అధికారులకు వివరించారు. సత్వా నాలెడ్జ్ క్యాపిటల్ నుండి హయత్.. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని హయత్ నుండి వేవ్ రాక్ వరకు రహదారి విస్తరణ చేపట్టాలని ట్రాఫిక్ జాయింట్ సీపీ సూచనలు చేశారు. వీటితో పాటు.. పాదచారుల భద్రత కోసం గచ్చిబౌలి, ఐకియా వంటి ప్రాంతాల్లో అండర్ పాస్‌లతో పాటు ఫుట్ ఓవర్ బ్రిడ్జిల నిర్మాణం చేపట్టాలని, పాదచారులకు సురక్షితమైన రోడ్డు దాటడానికి వీలుగా ఏర్పాట్లు చేయాలని ప్రతిపాదించారు. ఫుట్‌పాత్‌లను పాదచారులకు అనుకూలంగా రూపొందించాలని కూడా ట్రాఫిక్ పోలీసులు సూచించారు.

# గుంటూరు నగరంలో కార్డెన్ సెర్చ్

గుంటూరు ఈస్ట్ సబ్ డివిజన్ కొత్తపేట పోలీస్ స్టేషన్ పరిధిలోనీ రామిరెడ్డి తోటలో సెర్చ్ ఆపరేషన్ కొనసాగింది. ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాలు సీజ్ చేశారు. 66 ద్విచక్ర వాహనాలు మరియు 3 ఆటోలను స్వాధీన పరుచుకున్నారు. అనుమానిత వ్యక్తులు వద్ద నుంచి వేలిముద్రలు సేకరించారు. వారిలో నలుగురు రౌడీ షీటర్లు, ఇతర ప్రాంతం నుంచి వచ్చిన ఒక పాత నేరస్తుడు ఉన్నట్లుగా గుర్తించారు. నగరం, జిల్లా వ్యాప్తంగా అసాంఘిక కార్యక్రమాలను కట్టడి చేయడానికి నిరంతరం సెర్చ్ ఆపరేషన్ కార్యక్రమాలు కొనసాగిస్తామని పోలీసులు వెల్లడించారు.

## బెంగళూరు కు చేరుకున్న మురళి నాయక్ మృతదేహం

బెంగళూరు వీర జవాన్ మురళి నాయక్ భౌతిక కాయం శనివారం నాడు బెంగళూరు ఎయిర్ పోర్టుకు చేరుకుంది. బెంగళూరు ఎయిర్ పోర్ట్ లో మురళి నాయక్ భౌతిక కాయానికి మంత్రి సవిత నివాళులు అర్పించారు. బెంగళూరు ఎయిర్ పోర్ట్ నుంచి మురళి నాయక్ స్వగ్రామం కల్లి తండాకు భౌతికకాయాన్ని తీసుకు వచ్చారు. ఆంధ్రప్రదేశ్ సరిహద్దు కొడికొండ చెక్పోస్ట్ నుంచి భారీ ర్యాలీ తో మురళి నాయక్ స్వగ్రామం వరకు తీసుకెళ్లేందుకు స్థానికులు పెద్ద ఎత్తున వచ్చారు.

# భారత సైన్యానికి మద్దతుగా ఎమ్మెల్యే పూజలు

విశాఖపట్నం . ఆపరేషన్ సిందూర్ లో భాగంగా భారత సైన్యానికి మద్దతుగా రెండు తెలుగు రాష్ట్రాల్లో పలు ఆలయాల్లో పూజలు కొనసాగుతున్నాయి.ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావాలని, భారత సైనికులు, ప్రజలు క్షేమంగా ఉండాలని ఆకాంక్షిస్తూ నగరంలో శ్రీ వైభవ్ వేంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు జరిగాయి.ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు పాల్గొన్నారు.స్వామి వారికి పూజలు చేశారు.వీరోచిత పోరాటాలతో పాక్ వక్రబుద్ధిని తిప్పికొట్టేలా చెలరేగిపోతున్న భారతసైన్యానికి స్వామి వారి ఆశీస్సులు ఉండాలని స్వామి వారిని కోరినట్లు ఎమ్మెల్యే తెలిపారు.ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావాలని ప్రార్థించారు.ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్ లో శాంతి స్థాపన కోసం త్రివిధ దళాలు చేస్తున్న కృషి విజయవంతం కావాలని మంత్రాలు పటించారు.

## ఎమ్మెల్యే కోమటిరెడ్డికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ నిరసన ర్యాలీ

నల్గొండ –చండూరు పట్టణ కేంద్రంలో చేపడుతున్న డబ్బులు రోడ్డు నిర్మాణ పనులలో నాణ్యత లేదని, నిధులు దుర్వియోగం చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి పనితీరుపై చండూర్ పట్టణ కేంద్రం లో ర్యాలీ నిర్వహించారు. చౌరస్థలో నిరసన వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డికి మంత్రి పదవి పై ఉన్న సోయి,ఈ ప్రాంత అభివృద్ధి పై లేదు. అబద్దాలు మాటలతో అధికారం లోకి వచ్చిండు. చండూరు పట్టణ అభివృద్ధికి గత టిఆర్ఎస్ ప్రభుత్వం 570 కోట్ల నిధులు మంజూరు చేసింది. మున్సిపాలిటీలో నిధుల దుర్వినియోగం చేస్తున్నారు.చండూర్ పట్టణంలో నాణ్యత లేకుండా డబుల్ రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నారు.పనులు నత్తనడకన సాగుతున్నవి.నిధులు దోచుకోవడం,దాచుకోవడం కోసమే అధికారం లోకి వచ్చారు. నియోజవర్గం అభివృద్ధి వెనకపడింది. అధికారం వచ్చి 16 నెలలు అవుతున్న నియోజకవర్గం అభివృద్ధి శూన్యం. ఎంపీ,ఎమ్మెల్యే గా ఈ ప్రాతం లో అధికారం లో ఉంది ఎం అవృద్ధి చేసారో చూపెట్టాలని ప్రశ్నిస్తున్నాం. మీరు చేసిన అభివృద్ధి మేము చేసిన అభివృద్ధి ఏంటో చూపిస్తాం చర్చకు సిద్ధమా అని అన్నారు..

## శ్రీవాణి దర్శన టికెట్లపై దుష్ప్రచారం సరికాదుః టీటీడీ

తిరుమలలో ఆఫ్‌లైన్ లో ఇస్తున్న శ్రీవాణి దర్శన టికెట్లు మిగిలిపోయాయంటూ సోషియల్ మీడియాలో కొందరు చేస్తున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని టీటీడీ పేర్కొంది. వాస్తవానికి ఆన్ లైన్‌లో 500 టికెట్లు, తిరుపతి ఎయిర్ పోర్ట్ లో 200 టికెట్లను అందుబాటులో ఉంచగా ఎప్పటికప్పుడు భక్తులు బుక్ చేసేసుకుంటున్నారు.ఏరోజు కూడా ఆన్ లైన్ లో శ్రీవాణి దర్శన టికెట్లు మిగిలిన సందర్భం లేదు. తిరుమలలో భక్తుల సౌకర్యార్థం ప్రతిరోజు 800 టికెట్లను భక్తులకు ఆఫ్ లైన్ లో జారీ చేస్తున్నారు. గత కొన్ని రోజుల్లో ఆఫ్ లైన్ లో పదుల సంఖ్యలో తగ్గాయేకాని,కొందరు వ్యక్తులు సోషియల్ మీడియాలో గతవారం రోజుల్లో వందల సంఖ్యలో టికెట్లు మిగిలిపోయినట్లు ప్రచారం చేయడం పూర్తిగా అవాస్తవం. అవాస్తవ సమాచారాన్ని ప్రచారం చేసి భక్తుల మనోభావాలను దెబ్బతీయడం తగదని టీటీడీ విజ్ఞప్తి చేస్తోంది.

# పల్నాడు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

## – నలుగురు దుర్మరణం.

## దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్



పల్నాడు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో నలుగురు మృతి చెందారు. వినుకొండ మండలం శివాపురం వద్ద బొప్పాయి కాయల లోడుతో నరసరావుపేట వైపు వస్తున్న బొలెరో ట్రాలీని ఎదురుగా వస్తున్న లారీ ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ప్రకాశం జిల్లా ఎర్రగొండపాలెం మండలం గడ్డమీదిపల్లికి చెందిన వ్యవసాయ కూలీలు మృతి చెందారు. ప్రమాదం జరగ్గానే రెండు వాహనాలు బోల్తాపడ్డాయి. బొలెరో వాహనంపై కూర్చున్న వ్యవసాయ కూలీలు దాని కింద చిక్కుకుపోయారు.వాహనాన్ని పక్కకు తీసేసరికి ముగ్గురు మరణించారు. గాయపడిన మరో నలుగురిని ఆసుపత్రికి తరలించారు. వినుకొండ ఆసుపత్రికి తీసుకెళ్లే క్రమంలో మరో వ్యవసాయ కూలీ మరణించారు. ప్రమాదంలో మృతి చెందిన వారు పగడాల సుబ్బమ్మ, రమణారెడ్డి, బొట్టు అంకమ్మ, బొట్టు రామాంజిగా గుర్తించారు. తీవ్రంగా గాయపడిన బొలెరో వాహన డ్రైవర్ కదిరి నాగేశ్వరావు పరిస్థితి విషమంగా ఉంది. ఈ ప్రమాదంలో పగడాల శివమ్మ, కన్నీబోయిన నాగలక్ష్మికి గాయాలు కాగా వారికి వినుకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు.

ప్రమాదంపై మంత్రి నారా లోకేశ్‌గ్భ్రాంతి:

శివాపురం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం తీవ్రగ్భ్రాంతికి గురి చేసిందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ఆవేదన వ్యక్తం చేశారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్నివిధాలా అండగా నిలుస్తుందని తేల్చిచెప్పారు. రోడ్డు ప్రమాదంలో చనిపోయిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాని అన్నారు. మృతుల కుటుంబ సభ్యులకు లోకేశ్ తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# జమ్మూకశ్మీర్లో లష్కరే ఉగ్రవాది హతం

## జమ్మూకశ్మీర్లోని షోపియాన్లో ఎదురుకాల్పులు

## మరో ఇద్దరు ఉగ్రవాదుల కోసం కొనసాగుతున్న వేట

## కొనసాగుతున్న భద్రతా దళాల ఆపరేషన్

శ్రీనగర్ జమ్మూకశ్మీర్లోని షోపియాన్ జిల్లాలో భద్రతా బలగాలకు, ఉగ్రవాదులకు మధ్య సోమవారం జరిగిన ఎదురు కాల్పుల్లో ఒక ఉగ్రవాది హతమయ్యాడు మరో ఇద్దరు ఉగ్రవాదులు చిక్కినట్టు తెలిసింది. షోపియాన్లోని ఒక నిర్దిష్ట ప్రాంతంలో ఉగ్రవాదులు నక్కి ఉన్నారన్న సమాచారంతో భద్రతా బలగాలు ఆ ప్రాంతంలో గాలింపు చర్యలు చేపట్టాయి. బలగాల కదలికలను గమనించిన ఉగ్రవాదులు వారిపై కాల్పులకు తెగబడ్డారు. దీనితో అప్రమత్తమైన భద్రతా సిబ్బంది వెంటనే కాల్పులు జరిపారు.ఈ ఎదురుకాల్పుల్లో లష్కరే తోయిబా ఉగ్రవాది మరణించినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. అదే ప్రాంతంలో మరో ఇద్దరు ఉగ్రవాదులు చిక్కుకుని ఉండవచ్చని భద్రతా వర్గాలు అనుమానిస్తున్నాయి. వారిని ఉగ్రవాదులను పట్టుకునేందుకు లేదా మట్టుబెట్టేందుకు ఆపరేషన్ కొనసాగుతోంది. ఆ ప్రాంతాన్ని బలగాలు పూర్తిగా చుట్టుముట్టాయి.

# కేశినేని నాని అక్రమాలపై సిబిఐ డైరెక్టర్ కు లేఖ ఎమ్మెల్యే కొలిక పూడి శ్రీనివాస్

విజయవాడ కేశినేని నాని అక్రమాలపై సిబిఐ డైరెక్టర్ కు లేఖ రాస్తున్నాం. సమగ్ర విచారణ జరిపించాలి అని సిబిఐ వారిని కోరుతున్నామని ఎమ్మెల్యే కొలిక పూడి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం నాడు అయన ఎంపీ కేశినేని శివనాథ్ కార్యాలయం లో మీడియా తో మాట్లాడారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉద్దేశ పూర్వకం గా కేశినేని నాని బ్యాంకు ఋణం ఎగకోట్టాడు. గత పది ఏళ్ళు ఎంపీ పదవి ని అడ్డం పెట్టుకుని ఆర్థిక నేరానికి కేశినేని నాని పాల్పడ్డాడు. ప్రజా జీవితం లో వున్నా వాళ్ళు మాట్లాడే మటలు వ్యక్తి గత వ్యాపార విషయాలు ప్రజలు గమనిస్తారు. మాజీ పార్లమెంట్ సభ్యులు కేశినేని నాని గారు ప్రస్తుత పార్లమెంట్ సభ్యులు కేశినేని చిన్ని గారు పై బురద చల్లే కార్యక్రమం గుడ్డ కాల్చి మీద వేసే కార్యక్రమం చేస్తున్నారు. ఉమ్మడి కృష్ణా జిల్లాలో మెడికల్ క్యాంపులు జాబ్ మేళాలు అన్నా కాంటీన్ లు అనేక సేవా కార్యక్రమలు చేసారని అన్నారు.

ఇలాంటి వ్యక్తి పై బురద చల్లి లిక్కర్ స్కాం ను డైవర్ట్ చేస్తున్నారు. ఒక కంపెనీ పెట్టి ఋణం తీసుకుని బ్యాంకుని మోసం చేసి కంపెనీ పేరుమర్చి భార్య భర్తలు ఇద్దరు పేరులు మార్చి తన దగ్గర పని చేసి ఇద్దరినీ డైరెక్టర్స్ గా పెట్టారు. ఆదాయాన్ని డైవర్ట్ చేసి ఆంధ్ర క్యాంటీన్ ప్రైవేట్ లిమిటెడ్ అని కూతుర్లని పెట్టి అక్కడ మోసం చేసారు. ఏదొక సంస్థను అడ్డం పెట్టుకుని ఆర్థిక నేరాలకి పాల్పడింది కేశినేని నాని. గత 10 సంవత్సరాలు రాజకీయ పదవిని అడ్డం పెట్టుకుని దుర్వినియోగనికి పాల్పడ్డడు. బ్యాంక్ పేరు బ్యాంక్ వివరాలు షెల్ కంపెనీల వివరాలు అన్ని చూపిస్తున్నాం కాబట్టి పూర్తి స్థాయి విచారణ జరపాలి.

రెండు సార్లు టికెట్ ఇచ్చిన పార్టీకి వెన్నుపోటు పొడిచాడు. రాజకీయాల్లో లేను అంటూనే ఒక రాజకీయ ఎజెండా తో లిక్కర్ స్కాం విషయాన్నీ పక్క దారి పట్టిస్తున్నారు. గత సంవత్సర కాలం లో ఏనాడుయినా విజయవాడ అభివృద్ధి గురించి మాట్లాడరా.

కేశినేని చిన్ని వెనుకబడిన ప్రాంతాలలో పర్యటిస్తున్నారు. తిరువూరు మైలవరం నందిగామ జగ్గయ్యపేట ప్రాంతాలలో యువతను ప్రోత్సహం అందిస్తున్నారు.

కేశినేని నాని ఇప్పటికైనా విమర్శలు మాని నైతిక విలువ కాపాడుకోండి. టీం ఎన్టీఆర్ జిల్లా లో 7 మంది శాసన సభ్యులు ఈ 11 నెలల కాలం లో చిన్ని చేసిన అభివృద్ధి ఏంటో చెబుతాం. మీరు 10 సంవత్సరాలు చేసింది ఏంటని ప్రశ్నించారు.

# గచ్చిబౌలి స్టేడియం వద్ద ఉద్రిక్తత

హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియం వద్ద ఉద్రిక్తత నెలకొంది. శనివారం సాయంత్రం గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో మిస్ వరల్డ్ పోటీలు ప్రారంభం కానున్న నేపథ్యంలో అక్కడ ప్రగతిశీల మహిళా సంఘం,ఇతర మహిళా సంఘాలు నిరసనకు దిగాయి. మిస్ వరల్డ్ పోటీలను నిలిపివేయాలని డిమాండ్ చేసారు. స్టేడియం లోపలకు దూసుకెళ్ళే ప్రయత్నం చేయగా పోలీసులు అడ్డుకున్నారు. పోలీసులకు,మహిళా కార్యకర్తలకు మధ్య తోపులాట జరిగింది. సీఎం రేవంత్ కు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసారు. పోలీసులు నిరసనకారులను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.

## విలేఖరి ఇంటిపై అర్ధరాత్రి రౌడీషీటర్ కందూరి నవీన్ కుమార్ దాడి

శిరివెళ్ల మెయిన్ బజార్లో కిరాణం అంగడి పెట్టుకొని జీవనం కొనసాగిస్తున్న విలేఖరి ఇంటిపై దాడి చేసిన రౌడీషీటర్ శుక్రవారం అర్ధరాత్రి 11:30 నిమిషాల వ్యవధిలో అందరూ పడుకున్న సమయం చూసి మద్యం సేవించి మద్యం మత్తులో వీరంగం చేస్తూ కందూరి నవీన్( రౌడీ షీటర్) మరో ఇద్దరు వ్యక్తులు కలిసి ఇంటి ముందు నిలిపి ఉన్న ద్విచక్ర వాహనాన్ని ధ్వంసం చేశారు అంతేకాక విలేఖరి అయినటువంటి మంచి కంటి దినేష్ వాళ్ల అమ్మ మంచి కంటి జయలక్ష్మి హోటల్ జీవనం కొనసాగిస్తూ ఉంది ఇంటి ముందర ఉన్న హోటల్ టేబుల్ లను ధ్వంసం చేశారు మొత్తం ఒక లక్ష 30 వేల విలువగల వస్తువులను ధ్వంసం చేశారు విషయం తెలుసుకున్న మంచి కంటి దినేష్ అర్ధరాత్రి శిరివెళ్ల పోలీస్ స్టేషన్ కి వెళ్లి ఫిర్యాదు చేశాడు ఇతనిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ వారికి విజ్ఞప్తి చేశారు గతంలో కూడా ఇతను పై చాలా కేసులు ఉన్నాయి ఇలాగే ఆర్యవైశ్యులను గతంలో మద్యం సేవించి దుర్భాషలాడుతూ ఉండేవాడు ఆర్యవైశ్యులంతా కలిసి పోలీసులకు ఫిర్యాదు చేయగా అప్పుడు ఎస్సై పీరయ్య మందలించి ఒక నెల రోజులు గ్రామ బహిష్కరణ చేసినారు 30 రోజులు వ్యవధి పూర్తి కావడంతో మళ్లీ శిరివెళ్ల లో అడుగుపెట్టిన రౌడీ షీటర్ నవీన్ అడుగుపెట్టిన మొదటి రోజే దినేష్ ఇంటిపై దాడి చేశాడు. తన వల్ల తన కుటుంబానికి తనకు ప్రాణహాని ఉంది అంటూ పోలీసులతో మొర పెట్టుకున్నాడు

# శ్రీముఖికి ముక్కంటి ప్రసాదాలు



శ్రీకాళహస్తి మే 10 సినీ నటి యాంకర్ శ్రీముఖి జన్మదినం సందర్భంగా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని శనివారం దర్శించుకున్నారు. తిరుగు ప్రయాణంలో తిరుపతి విమానాశ్రయంలో శ్రీముఖి అభిమానులు షేక్ రిజ్వాన్ షేక్ షోహన్ ఆమెను కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శ్రీ ముఖి కు శ్రీకాళహస్తీశ్వరాలయ స్వామి అమ్మవార్ల చిత్రపటం, తీర్థప్రసాదాలు అందజేశారు

# జాతరను ప్రశాంతం గా జరుపుకుందాం

## డి వై యస్ పి నరసింహ మూర్తి

## శ్రీకాళహస్తి మే 10

## శాంతిభద్రతలు పరిరక్షణకు చర్యలు తీసుకోండి

## డీఎస్పీకి బీపీఅగ్రహారం వాసుల వినతి

శ్రీకాళహస్తి పట్టణంలోని బీపీఅగ్రహారంలో ప్రతియేటా నిర్వహించే గంగమ్మ జాతరలో అనవాయితీగా కొనసాగే పూర్వపు అచారాలకు ఎటువంటి అటంకాలు లేకుండా చూడాలని డీఎస్పీ నరసింహమూర్తికి ఈ ప్రాంత వాసులు విన్నవించారు. ఆ మేరకు శనివారం డీఎస్పీని కలిసి రాతపూర్వకంగా వినతిపత్రం అందించారు. ఈ నెల 13, 14 తేదీలలో గంగమ్మ జాతర జరుగుతుందని తెలిపారు.



పూర్వకాలం నుంచి కూడా కొనసాగుతూ వస్తున్న సాంప్రదాయాన్ని కొంత మంది అడ్డకోవాలనే ప్రయత్నం చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని చెప్పారు. ప్రశాంత వాతావరణంలో గంగ జాతరను నిర్వహణ కోసం అనవాయితీగా వస్తున్న అచారాలకు భంగం కలుగకుండా చూడాలని కోరారు. అలాగే జాతర సందర్భంగా ఎటువంటి వివాదాలు, అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రత కల్పించాలని విన్నవించారు. ఆ మేరకు చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా డీఎస్పీ వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగమ్మ కమిటీ సభ్యులు, పలువురు బీపీఅగ్రహారం వాసులు, యువత పాల్గొన్నారు.

# విశ్వకర్మ జేఏసీ ఏర్పాటు సమావేశాన్ని జయప్రదం చేయండి

## విద్యా, ఉద్యోగం, ఆర్థిక, సామాజిక, రాజకీయ చైతన్యమే జేఏసీ లక్ష్యం

నేడు బీసీ సాధికారత భవన్, కోఠి, హైదరాబాదు నందు విశ్వకర్మ జేఏసీ ఏర్పాటు సమావేశం నిర్వహిస్తున్నట్లు జేఏసీ ముఖ్య నేతలు రాయబండి పాండురంగా చారి, ఎస్బిఎన్ చారి, తొవిటి సదానంద చారి, రుద్రోజ పురుషోత్తం చారి, మారోజు సోమాచారి, పూసల శ్రీకాంతాచార్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వకర్మలకు అనేక సంఘాలు ఉన్నప్పటికీ వారికి దశ దిశ చూపించడానికి ఒక జేఏసీ అవసరమని అందుకు, నేడు జరుగుతున్న ఈ సమావేశానికి విశ్వకర్మలందరూ హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ జేఏసీ ని ఏర్పాటు చేయడంలో విశ్వకర్మలు రాష్ట్రంలో ప్రధాన పాత్రను పోషించడమే లక్ష దిశగా ముందుకు సాగుతుందని తెలిపారు. రానున్న సార్వత్రిక, కార్పొరేటర్ ఎన్నికలలో విశ్వకర్మలకు అధిక ప్రాధాన్యం ఆయా పార్టీలు కల్పించాలని కోరారు. అత్యధికంగా విశ్వకర్మలను గెలిపించుకొనుటకు విశ్వకర్మ జేఏసీ పాటుపడుతుందని, విశ్వకర్మలలో ఉన్న యువ రక్తాన్ని ఈనాటి సమాజానికి పరిచయం చేయాలన్న ఉద్దేశంతోనే జెఏసి గా ఏర్పడి తమకు కల్పించిన హక్కులను ప్రభుత్వం ద్వారా నెరవేర్చు కోవడానికి జేఏసీ ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో 33 జిల్లాల నుంచి విశ్వకర్మ కవులు, కళాకారులు, సాహిత్యవేత్తలు, మేధావులు, రాజకీయవేత్తలు, డాక్టర్లు లాయర్లు జర్నలిస్టులు పాల్గొంటున్నారని తెలిపారు.

# పుష్కరాల్లో ఎన్ డీ ఆర్ ఎఫ్ సేవలు

## జయశంకర్ భూపాలపల్లి

సరస్వతి పుష్కరాల్లో ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సేవలు వినియోగించనున్నట్లు రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద కుమార్ తెలిపారు.మంగళవారం కాళేశ్వరంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి విఐపి ఘాట్, సరస్వతి మాతా విగ్రహం, భక్తులు పుష్కర స్నానాలు చేయు నది త్రివేణి సంగమం, గోదావరి ఘాట్, దేవాలయం, బందోబస్తు ప్రణాళిక తదితర రక్షణ ఏర్పాట్లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....సరస్వతి నదీ పుష్కర మహోత్సవాల సందర్భంగా భక్తులకు అత్యుత్తమమైన భద్రత మరియు అత్యవసర సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ నెల 14వ తేదీ నుండి 25వ తేదీ వరకు కాళేశ్వరంలో జాతీయ, రాష్ట్ర విపత్తులు దళ సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఎన్డిఆర్ ఎఫ్ ఒక టీము 34 మంది, ఎస్డీ ఆర్ ఎఫ్ రెండు టీములు 66 మంది సిబ్బంది మూడు షిఫ్టుల్లో 24చీ7 విధులు నిర్వహిస్తారని తెలిపారు. సరస్వతి పుష్కరాల సమయంలో ఏదైనా అత్యవసర పరిస్థితులు ఏర్పడినప్పుడు వెంటనే స్పందించి తక్షణమే సేవలు అందించేందుకు జాతీయ విపత్తుల స్పందనా దళం ఎన్ డీ ఆర్ ఎఫ్ మరియు రాష్ట్ర విపత్తుల స్పందనా దళం ఎస్ డీ ఆర్ ఎఫ్ బలగాలను వివిధ ఘాట్ల వద్ద సిద్ధంగా ఉంచుతున్నట్లు తెలిపారు. రెండు టీములు ఘాట్స్ వద్ద ఒక టీము దేవాలయం వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సరస్వతి పుష్కరాలకు పెద్ద ఎత్తున భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున రద్దీ నియంత్రణకు సంబంధించి అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రజలు భద్రతా నిబంధనలను పాటిస్తూ, అధికారుల సూచనల ప్రకారం పుష్కర స్నానాలు చేయాలని ఆయన సూచించారు. భక్తులు ప్రమాద హెచ్చరికల సూచికలు దాటి నదిలోకి వెళ్లకుండా పటిష్ట పర్యవేక్షణ చేయాలని సూచించారు. ప్రతి రెండు గంటలకు ఒకసారి పారిశుద్య కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. పుష్కరాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు అత్యంత ముఖ్యమని ఎప్పటి కపుడు వ్యర్థాలను తొలగిస్తూ పరిశుభ్రంగా ఉంచాలని, నది, దేవాలయ పరిసరాలు మొత్తం జల్లెడ పట్టి పరిశుభ్రం చేయాలని, వ్యర్థాలు తొలగింపు పర్యవేక్షణ కు ప్రత్యేక అధికారులు ద్వారా పర్యవేక్షణ చేయాలని సూచించారు. పారిశుధ్య. కార్యక్రమాలు నిరంతరాయంగా జరగాలని స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ కు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఇరిగేషన్ ఎస్ఈ సత్యనారాయణ, జిల్లా అగ్నిమాపక అధికారి కెవి సతీశ్ కుమార్, తెలంగాణ రీజన్ ఎన్డి ఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ డిప్యూటీ కమాండెంట్ దామోదర్ సింగ్,కాటారం డిఎస్పీ రామిరెడ్డి, దేవస్థానం ఈఓ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞాన విహార యాత్ర

## బద్వేలు ఆర్టీసీ డిపో మేనేజర్



బద్వేలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, విజ్ఞాన విహార యాత్రబద్వేల్ డిపో ఆధ్వర్యంలో ప్రత్యేక బస్సులు నడుపుతుందనివిద్యాసంస్థలు,ప్రజలు,విద్యార్థులు,భక్తులు సద్వినియో గం చేసుకోవాలని బద్వేలు డిపో మేనేజర్ నిరంజన్ తెలిపారు.ఆయ న పోరుమామిళ్ళలోని ఆర్టీసీబస్టాం డ్ ను పరిశీలించారు.ఈసందర్భం గా ఆయన మీడియా తో మాట్లా డుతూబద్వేల్ డిపో నుండి ఈనెల 18 వ తేది ఆదివారము ఉదయం 06.59 నిమిషములకు శ్రీహరికోట శ్రీశాట్-1బి రాకెట్ ద్వారాపీఎస్ఎల్ వి -సి61 ఉపగ్రహాన్నినండీ రాకెట్ ప్రయోగించనున్నారు.

దీన్నిసందర్భిం చుటకు 17 రాత్రి10 గంటలకి ఎక్స్ ప్రెస్ నునడుపుతున్నామనిఒక్కొక్క రికి టికెట్ ధర బద్వేల్ నుండి.800 రూపాయలు ఉందన్నారు.ఉదయం 6.59 గంట లకు రాకెట్ లాంచింగ్ చూసినతరువాతపరిసరప్రాంతాలైన.సూళ్ళూరు పేట అమ్మవారి గుడి (చెంగాలమ్మ గుడి),పులిఖాట్ సరస్సు.నేలపట్టుపక్షులనివాసక్షేత్రం,పెంచలకోనకూడాచూపుతామన్నారు.ఇస్రో స్లాట్ బుకింగ్ కొరకువిద్యా సంస్థలనుండిరిజిస్ట్రేషన్ విద్యార్థు ల ఆన్లైన్ రిజి స్ట్రేషన్ కొరకుమివి ద్యాసంస్థనుండివచ్చేవారివిద్యార్థిని,విద్యార్థి,టీచర్లు/లెక్చరర్లు/హెడ్మాస్ట ర్లు, విద్యాసం స్థల కరస్పాండెంట్లు ఆధార్ కార్డులుజీరాక్స్ మాకుఇవ్వా లని కోరారు.అదేవిధంగాపెంచలకోన స్వయంభు శ్రీ పెనుశిల లక్ష్మీ నృసింహ స్వామి వారి బ్రహోత్సవములను పురస్క రించుకుని10వతేదిశనివారంనుండి 12 వతేదిసోమవారం వరకు గంట గంటకు బద్వేలునుండిప్రత్యేకబస్సు లు పెంచలకోనకు నడుపబడుతా యన్నారు.

అదేవిధంగాఈనెల17తేదీశుక్రవారం రాత్రి 8 గంటలకు బయలు దేరి వివిధప్రదేశాలుచూసుకొనిమైసూరు ప్యాలెస్ విహార యాత్ర బస్సును నడుపుతున్నామని 19వతేది ఆది వారంఉదయంబద్వేలకుచేరుతుందన్నారు.ఇందులోబృందావన్ గార్డె న్స్ (మ్యూజికల్ లైట్ షో),చామరా జేంద్ర జూలాజికల్ పార్క్,శాండ్ మ్యూజియం,మహారాజా ప్యాలెస్, సెలెబ్రిటీవక్స్,మ్యూజియం,లుచూపడుతుందన్నారు.ఇందులోఒక్కొక్క రికి 1800 రూపాయల టికెట్ చెల్లించాలని కోరారు.ప్రతిఒక్కరుఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,వివరాలకు మరిన్ని వివరాలకు 9959225779 సంప్ర దించాలని కోరారు.

# మన మిత్ర తో మరింత మెరుగైన సేవలు

రాయచోటి, మే 13: వాట్సాప్ ద్వారా ప్రభుత్వ పాలనలో భాగంగా వాట్సాప్ మనమిత్ర స్టాండీని జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ మంగళవారం రాయచోటి కలెక్టరేట్లో లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ "ప్రజల చేతిలో ప్రభుత్వ సేవలు" అనే నినాదంతో రాష్ట్ర ప్రభుత్వం, వాట్సాప్ ద్వారా ప్రభుత్వ సేవలను ప్రజలకు అందిస్తోందన్నారు. వాట్సాప్ ద్వారా ప్రస్తుతం దాదాపు 300కు పైగా ప్రభుత్వ సేవలు అందిస్తుందని పేర్కొన్నారు. వాట్సాప్ ద్వారా ప్రభుత్వ సేవలను పొందేందుకు 9552300009 నెంబర్ కు వాట్సాప్ లో "హాయ్" అనే మెసేజ్ పెడితే సరిపోతుందని, తర్వాత వాట్సాప్ లో వచ్చే సూచనల ప్రకారం ప్రజలు తమకు కావలసిన సేవలను పొందచ్చన్నారు. ఈ వాట్సాప్ నెంబర్ ద్వారా రెవెన్యూ, ఏపీఎస్ఆర్టీసీ, టీటీడీలో బుకింగ్, అన్నా క్యాంటీన్లో టోకెన్ బుకింగ్, పిజిఆర్ఎస్ గ్రీవెన్స్ స్టేటస్, పంచాయతీరాజ్ సేవలు, తదితర సేవలను పొందొచ్చన్నారు. ఈ సందర్భంగా జి ఎస్ డబ్ల్యూ ఎస్ శాఖ జిల్లా అధికారి లక్ష్మీపతి మాట్లాడుతూ వాట్సాప్ మనమిత్ర స్టాండిలను ప్రతి సచివాలయంలో ఏర్పాటు చేస్తామని, దానిమీద ఉన్న క్యూ ఆర్ కోడును స్కాన్ చేయడం ద్వారా లేదా 9552300009 నెంబర్కు వాట్సాప్ లో హాయ్ మెసేజ్ పెట్టడం ద్వారా వాట్సాప్ గవర్నెన్స్ ను ఉపయోగించుకోవచ్చు అన్నారు. ప్రజలకు అవసరమైన వివిధ పౌర సేవలను సులభంగా మరియు సమర్థవంతంగా అందించేందుకు వాట్సాప్ గవర్నెన్స్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో, గ్రామ వార్డు సచివాలయ శాఖ జిల్లా అధికారి లక్ష్మీపతి, ఆ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.అనంతరం పౌరసరఫరాల శాఖ అధికారితో జిల్లాలో అమలవుతున్న పౌరసరఫరాల శాఖ పనితీరుపై సమీక్ష చేశారు కలెక్టర్ (పౌరసరఫరాలు), అన్నమయ్య జిల్లా వారి ఆదేశాల మేరకు నిత్యఅవసర వస్తువుల ధరలు నియంత్రించేనీదుకు చర్యలు తీసుకొంటామని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి తెలిపారు. ది. తేది. 12.05.2025 న ఆయన తన కార్యాలయములో హోల్ సేల్ వ్యాపారులతో సోమవారం సమావేశము నిర్వహించినారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎంపిక చేసిన 22 రకాల నిత్యవసర సరుకులు, మరియు కూరగాయలు మరియు 16 రకాల ఇతర నిత్యవసర వస్తువుల ధరలు సేకరిస్తున్నట్లు తెలిపినారు. ప్రతి దుకాణము వద్ద సరుకుల ధరల పట్టిక, ఆదే విధనీగా నిల్వల వివరాలు ప్రచురించాలన్నారు కేంద్ర ప్రభుత్వ పోర్టల్ పై నిల్వ వివరాలు, నమోదు చేయాలని చెప్పారు. అక్రమనీగా సరుకులు నిల్వ ఉంచి నల్లబజారుకు తరలిస్తే చట్టరీత్యా చర్యలు తీ సు ం కొ ం టా వ ం ని తెలియజేయడమైనది.నిత్యఅవసర వస్తువుల ధరలు ప్రస్తుతనీ నిలకడవున్నాయని, ఇటీవల ఇండియా పాక్ దేశాల మధ్య ఉద్రిక్తతల నేపద్యంలో నిత్యఅవసర వస్తువుల లభ్యత, ధరల పై సామజిక మధ్యమాలలో వస్తున్న వార్తలను నమ్మ వద్దని, అలాగే పెట్రోల్, డీజిల్ ఎటువంటి కొరత లేదని తెలియజేసినారు.

# రామప్ప సరస్సు, దేవాలయంను విధ్వంసం చేసే

## కుట్ర చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

**రామప్ప ప్రాంతంలో నిర్వహించే ఓపెన్ కాస్ట్ మైనింగ్ ను బిఆర్ఎస్ పార్టీ వ్యతిరేకిస్తుంది......**

**బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి......**

.నర్సంపేట మే 13 యునెస్కో గుర్తింపు పొందిన కాకతీయ కళా సంపద రామప్ప దేవాలయం,రామప్ప సరస్సును విధ్వంసం చేసే కుట్ర కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నాయని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి విమర్శించాడు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పెద్ది మాట్లాడుతూ,దీన్ని బిఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని తెలుపుతూ,కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రామప్ప పరిసరాల్లో బొగ్గు మైనింగ్ గురించి కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదన తెస్తే తీవ్రంగా వ్యతిరేకించారని అన్నాడు.అంతర్జాతీయ ప్రమాణాలు కలిగిన బొగ్గు నిల్వలు అక్కడ లేవని సాధారణ నిలువలు మాత్రమే ఉన్నాయని నాడే బి ఆర్ ఎస్ తేల్చి చెప్పిందన్నాడు.చరిత్ర కలిగిన రామప్ప సరస్సు, దేవాలయం విధ్వంసానికి గురై అవకాశం ఉన్నందున కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో తీవ్రంగా వ్యతిరేకించారని వివరించాడు.కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయం లో దేవాదుల ఫేజ్ - 3 లో భాగంగా 9 టీఎంసీ ల బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ఏర్పాటు చేసారని,నర్సంపేట ప్రాంతానికి రామప్ప- పాకాల, రామప్ప - రంగయి చెరువులకు ప్రాజెక్ట్ ద్వారా నీళ్లు ఇవ్వటం జరిగిందన్నాడు.రామప్ప బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ద్వారా భూపాలపల్లి జిల్లాకు,లక్నవరం సరస్సు సమ్మక్క సారలమ్మ జాతర నిర్వాణలో భాగంగా జంపన్న వాగులోకి నీరు విడుదల చేసే విధంగా ప్రాజెక్టు రూపకల్పన జరిగిందని తెలిపాడు.రామప్ప పరిధిలో ఇలాంటి ఓపెన్ కాస్ట్ మైనింగ్ వల్ల ప్రాజెక్ట్ ప్రమాదంలో పడే అవకాశం ఉందని,రామప్ప చుట్టూ ఐదు కిలోమీటర్ల పరిధిలో ఎలాంటి ఓపెన్ కాస్టు చేయకూడదని నిబంధనలు ఉన్నా, కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలోని రేవంత్ ప్రభుత్వం ఇటీవల జీయాలాజికల్ సర్వే నిర్వహించడం తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నాడు.

# యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలి

## ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామ చంద్రు నాయక్

బయ్యారం, మహబూబాబాద్, యువత వారి భవిష్యత్తు మరియు దేశ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని డ్రగ్స్ కు దూరంగా ఉండాలని, జిల్లా వ్యాప్తంగా మాదక ద్రవ్యాల పై ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ చేపట్టనున్న కార్యక్రమం అభినంద నీయమని ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ అన్నారు. మంగళవారం బయ్యారం మండలం లక్ష్మీ నరసింహపురం గ్రామంలో ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మానుకోట జిల్లా వ్యాప్తంగా చేపట్టనున్న మాదకద్రవ్యాలు, గుట్కా వ్యతిరేక కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ అద్వైత్ సింగ్ మరియు జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ సుధీర్ రాంనాథ్ కేకన్ తో కలిసి ఆవిష్కరించి జిల్లా వ్యాప్త కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రామచంద్రనాయక్ మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలకు బానిసలై భౌతికంగా మానసికంగా క్షీణించి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఇది ఒక సామాజిక సమస్యగా దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మరియు జిల్లా పోలీసు సూపరింటెండెంట్ సుధీర్ రాంనాథ్ కేకన్ ఉమ్మడిగా మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాల బానిసత్వంతో నేర ప్రవృత్తి పెరిగిపోవడంతో పాటు, చదువు ఉద్యోగం లాంటి లక్ష్యాలకు దూరమవుతున్నారని, మాదకద్రవ్యాల నిలువ, సరఫరా, రవాణా ప్రక్రియలో ఎవరైతే భాగస్వాములు అవుతారో వారికి కఠిన శిక్షలు ఉంటాయని హెచ్చరించారు. మాదకద్రవ్యాలు మత్తు పదార్థాల వ్యతిరేక సదస్సుల నిర్వహణలో ప్రభుత్వ సహకారం తప్పనిసరిగా ఉంటుందని మన జిల్లాను డ్రగ్స్ మరియు గుట్కారహిత జిల్లాగా మార్చడానికి ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మానుకోట శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్, జిల్లా వ్యాప్త కార్యక్రమ రూపకర్త డాక్టర్ పరికిపండ్ల అశోక్, డిఎస్పి తిరుపతిరావు, భారతి చారిటబుల్ ట్రస్ట్ అధినేత డాక్టర్ ఆడెపు రాజేంద్ర ప్రసాద్ , ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి సహజ తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ నుంచి రెండు వందేభారత్ ట్రైన్స్

వరంగల్, మే 13,వరంగల్ ప్రజలకు భారతీయ రైల్వే శుభవార్త అందించింది. మే నెల చివరి నాటికి రెండు వందే భారత్ స్లీపర్ రైళ్లు వరంగల్ మీదుగా రాకపోకలు సాగించనున్నాయి. ఈ రైళ్లు ప్రయాణికులకు విమాన ప్రయాణ అనుభూతిని అందించేలా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించబడ్డాయి. ప్రస్తుతం సికింద్రాబాద్ – విశాఖపట్టణం – సికింద్రాబాద్ మధ్య వరంగల్ మీదుగా రెండు వందే భారత్ రైళ్లు విజయవంతంగా నడుస్తున్నాయి.వీటికి అదనంగా స్లీపర్ తరగతి వందే భారత్ రైళ్లను ప్రవేశపెట్టాలని రైల్వేశాఖ నిర్ణయించింది. ప్రస్తుతం నడుస్తున్న వందే భారత్ రైళ్లలో కూర్చుని ప్రయాణించేందుకు చైర్ కార్, ఎగ్జిక్యూటివ్ చైర్ కార్ తరగతులు ఉన్నాయి. అయితే.. కొత్తగా ప్రవేశపెట్టనున్న స్లీపర్ రైళ్లు రాత్రి వేళ ప్రయాణించే వారికి ఎంతో సౌకర్యంగా ఉంటాయి.వందే భారత్ రైళ్లు చాలా వేగంగా ప్రయాణిస్తున్నాయన్న సంగతి తెలిసిందే.. అయితే పడుకొని ప్రయాణించడానికి అవకాశం లేదని చాలా మంది ప్రయాణికులు నిరుత్సాహానికి గురవుతున్నారు. దూరం వెళ్లే వారు అంత సమయం కూర్చొని వెళ్లేందుకు ఇష్టపడటం లేదు.. దీంతో కొత్తగా ప్రవేశపెట్టే వాటిలో ఈ సౌకర్యం ఉండనుంది. ఇక ఏం చక్కా పడుకొని మీ జర్నీని స్టార్ట్ చేయవచ్చు.స్లీపర్ రైలు ట్రయల్ రన్.. 180 కిలో మీటర్ల వేగంతో దూసుకెళ్లిందిగంటకు 180 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తాయి. మొదటి దశలో దేశవ్యాప్తంగా 9 రైళ్లు ప్రవేశపెడుతున్నారు. తెలుగు రాష్ట్రాలకు 2 రైళ్లు కేటాయించారు. రెండు రైళ్లు వరంగల్ మీదుగా ప్రయాణిస్తాయి. ఒకటి విజయవాడ నుండి అయోధ్య (వారణాసి) వరకు, మరొకటి సికింద్రాబాద్ నుండి తిరుపతి వరకు నడుస్తాయి. ప్రతి రైలులో 16 బోగీలు ఉంటాయి .రైల్వేశాఖ ఈ రైళ్ల టికెట్ ధరలు, ఆగే స్టేషన్ల వివరాలను ఇంకా వెల్లడించలేదు. ఈ నెలాఖరులోగా వీటిని ప్రారంభించే అవకాశం ఉందని రైల్వే వర్గాలు చెబుతున్నాయి. వరంగల్ మీదుగా స్లీపర్ వందే భారత్ రైళ్లు ప్రారంభం కానుండటం పట్ల ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పడుకొని వందేభారత్ రైళ్లో ప్రయాణించాలనుకునే వారికి ఇది ఎంతో ఉపయోగకరంగా ఉండనుంది.

## మునుగోడు 60 – 70 సంవత్సరాలు గా చాలా వెనుకబడి ఉంది

**కరెంట్ విషయంలో చాలా రకాల సమస్యలు ఉన్నాయి**
**రాబోయే మూడు నాలుగు సంవత్సరాలలో కరెంటు సమస్యలు లేకుండా చేయాలి**
**మునుగోడు లో కరెంటు సమస్యలపై మునుగోడు క్యాంపు కార్యాలయంలో ఎన్నోసార్లు అధికారులతో సమీక్ష లు నిర్వహించాము**
**మునుగోడు నియోజకవర్గంలో కరెంటు సమస్యల పరిష్కారం, విద్యుత్ పనుల అభివృద్ధి కోసం 34 కోట్ల రూపాయలు మంజూరు చేయండి**
**నాణ్యమైన, భద్రతతో కూడిన కరెంటు ఇచ్చేలా రాబోయే కాలంలో ప్రజా ప్రభుత్వం సంస్కరణలు తీసుకొస్తుంది**
**అన్ని రకాలుగా వెనుకబడిన మా మునుగోడు నియోజకవర్గాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని అభివృద్ధి చేయండి**

హైదరాబాద్ మునుగోడు నియోజకవర్గ కరెంటు సమస్యల పరిష్కారం, విద్యుత్ పనుల అభివృద్ధి కోసం మునుగోడు నియోజకవర్గ నాయకులతో కలిసి హైదరాబాదులోని టీజీఎస్పీడీసీఎల్ రాష్ట్ర కార్యాలయం లో సీఎండీ ముషారఫ్ తో జరిగిన సమీక్ష లో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

ఈ సమీక్ష సమావేశంలో మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న లో వోల్టేజి సమస్య, అదనపు ట్రాన్స్ఫార్మర్ల కేటాయింపు, అదనపు సబ్ స్టేషన్ ల నిర్మాణం, లూజు లైన్ల సమస్యలు, గృహాలు ప్రభుత్వ కార్యాలయాలు పాఠశాలల పైన ప్రమాదకరంగా ఉన్న కరెంటు వైర్లు తొలగింపు సమస్యలతోపాటు మరికొన్ని సమస్యలను సీఎం డి ముషారఫ్, యాదాద్రి నల్గొండ జిల్లాలకు సంబంధించిన అధికారుల దృష్టికి తీసుకువచ్చారు... ముఖ్య నాయకులు చెప్పిన సమస్యలను సావధానంగా విన్న సిఎండి ముషారఫ్ గారు సమస్యలను వెంటనే పరిష్కరించాలని అక్కడే ఉన్న యాదాద్రి నల్గొండ జిల్లాల విద్యుత్ అధికారులను ఆదేశించారు..

నాణ్యమైన, భద్రతతో కూడిన కరెంటు ఇచ్చే విధంగా రాబోయే కాలంలో ప్రజా ప్రభుత్వం విద్యుత్ శాఖలో సమూలమైన సంస్కరణలు తీసుకొస్తుందని... ఆ సంస్కరణలు మొదట మునుగోడు నియోజకవర్గం నుండి మొదలుపెట్టాలని, మునుగోడు నియోజకవర్గాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని విద్యుత్ అభివృద్ధి పనులు చేయాలని సిఎండి ముషారఫ్ ని కోరారు.. మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా నెలకొని ఉన్న కరెంటు సమస్యలు పరిష్కరించడానికి 34 కోట్ల రూపాయల అవసరమవుతున్నాయని, ప్రత్యేక దృష్టితో 34 కోట్ల రూపాయల పనులను మంజూరు చేయాలని ముఖ్య నాయకులతో కలిసి సీఎండి ముషారఫ్ కి వినతి పత్రం అందజేశారు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి.

## స్కిల్ యూనివర్సిటీ పనులను పరిశీలించిన మంత్రి శ్రీధర్ బాబు

రంగారెడ్డి యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ" నిర్మాణ పనులను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మంగళవారం పరిశీలించారు. అనంతరం పనుల పురోగతిపై గుత్తేదారు సంస్థ ప్రతినిధులు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పనులు సకాలంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని దిశా నిర్దేశం చేశారు. పరిశ్రమలు, విద్యాసంస్థల మధ్య ఏర్పడిన అంతరాన్ని తగ్గించి, తెలంగాణ యువతకు ఉపాధి కల్పించాలనే సంకల్పంతోనే "యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీ"ని ఏర్పాటు చేశామని వివరించారు. దశల వారీగా శిక్షణార్థులకు అవసరమైన భవనాలు, ఇతర మౌలిక సదుపాయాలను అందుబాటులోకి తీసుకొచ్చి ఇక్కడ తరగతులు ప్రారంభిస్తామన్నారు. సమావేశంలో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీ వీసీ వీఎల్వీఎస్–ఎస్ సుబ్బారావు, ఓఎస్డీ కం రిజిస్ట్రార్ చమాన్ మెహతా, ఇతర ఉన్నతాధికారులు, గుత్తేదారు సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## కల్తీ మద్యం సేవించి 15 మంది మృతి .. మరో ఆరుగురు ఆసుపత్రి పాలు



అమృత్సర్ మే 13 అమృత్సర్లోని మజితా ప్రాంతంలో కల్తీ మద్యం సేవించి 15 మంది మరణించగా, మరో ఆరుగురు ఆసుపత్రి పాలయ్యారు. ఈ ఘటనలో నలుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.ఈ ఘటనపై అమృత్సర్ ఎస్ఎస్పీ మనీందర్ సింగ్ మాట్లాడుతూ.. " మజితాలో సోమవారం రాత్రి 9.30 గంటల ప్రాంతంలో కల్తీ మద్యం సేవించి ప్రజలు చనిపోతున్నారని మాకు సమాచారం అందింది. మేము వెంటనే చర్యలు తీసుకుని నలుగురిని అరెస్టు చేశాం. ప్రధాన సరఫరాదారు ప్రబ్జీత్ సింగ్ను అదుపులోకి తీసుకున్నాం. విచారణ సమయంలో ప్రబ్జీత్ సింగ్.. కింగ్పిన్ సరఫరాదారు సహబ్ సింగ్ పేరు చెప్పాడు. అతన్ని కూడా అదుపులోకి తీసున్నామని.. ఈ మద్యాన్ని ఎవరి నుండి కొనుగోలు చేశాడో అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నాము. ఈ విషాద సంఘటన తర్వాత కల్తీ మద్యం సరఫరా, తయారీలో పాల్గొన్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పంజాబ్ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది" అని తెలిపారు. తయారీదారుల కోసం పోలీసులు అనుమానిత ప్రదేశాలపై దాడులు చేస్తున్నారు.

## దుబాయిలో ట్రావెల్ బ్యాన్ కేసులో జైలు పాలయిన ఎల్లాపూర్ వాసి సీఎంఓ ద్వారా పరిష్కారానికి జి. చిన్నారెడ్డి హామీ

జగిత్యాల, :యూఏఈ దేశంలోని దుబాయిలో జగిత్యాల జిల్లావాసి ఒకరు తన బ్యాంకు ఖాతాను ఇతరులు దుర్వినియోగం చేసిన కేసులో ట్రావెల్ బ్యాన్ కు గురై జైలు పాలయిన సంఘటన ఇటీవల జరిగింది. జగిత్యాల జిల్లా పెగడపెల్లి మండలం ఎల్లాపూర్ గ్రామానికి చెందిన మల్లారపు మధుకర్ (27) అనే యువకుడి ఖాతా ద్వారా ఎవరో లావాదేవీలు జరిపినందున అజ్మాన్ లోని కోర్టు అతనిపై ప్రయాణ నిషేధం (ట్రావెల్ బ్యాన్) విధించింది. మధుకర్ తల్లిదండ్రులు మల్లవ్వ, అంజయ్యలు మంగళవారం హైదరాబాద్, బేగంపేట ప్రజాభవన్ లో 'ప్రవాసీ ప్రజావాణి' లో ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి పేరిట ఒక వినతి పత్రం సమర్పించారు. ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సూచన మేరకు ప్రజాభవన్ కు చేరుకున్న వారికి ఎన్నారై అడ్వయిజరీ కమిటీ వైస్ చైర్మన్ మంద భీంరెడ్డి సహకరించారు. సీఎంఓ ద్వారా ప్రత్యేక శ్రద్ధతో సమస్య పరిష్కారానికి కృషిచేస్తామని ప్రజావాణి ఇంచార్జి, ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ జి. చిన్నారెడ్డి వారికి హామీ ఇచ్చారు. గల్ఫ్ దేశంలో జైలు పాలయిన మధుకర్ కు కాన్సులర్ (దౌత్య) సహాయంతో పాటు న్యాయవాదిని సమకూర్చి ఉచిత న్యాయ సహాయం అందించి ఇండియాకు వాపస్ తెప్పించాలని వారు అభ్యర్థించారు. న్యూ ఢిల్లీ లోని భారత విదేశాంగ శాఖతో, దుబాయి లోని భారత రాయబార కార్యాలయంతో సమన్వయం చేసి తన కుమారుడిని ఆదుకోవాలని వారు సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. వినతి పత్రం ప్రతిని తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ (న్యాయ సేవాధికార సంస్థ) కు కూడా పంపారు.

# బంధన్ ఆసుపత్రి పై చర్యలు ఉన్నట్లు లేనట్టా

# బంధన్ ఆసుపత్రి పై ప్రజల్లో అనుమానాల జోరు



వరంగల్. ప్రజల ప్రాణాలను హరిస్తున్న బంధన్ ఆసుపత్రి పై చర్యలు ఉన్నట్టా లేనట్టా అని నగరంలో ప్రజలు సర్వత్ర చర్చించుకుంటున్నారు హనుమకొండ నగరం నడిబొడ్డున ఉన్న బంధన్ ఆసుపత్రి ఇటీవల పలువురు రోగుల ప్రాణాలు అరిస్తుండడంతో ఆసుపత్రి పై ప్రజల్లో పలు అనుమానాలు చోటుచేసుకున్నాయి సంవత్సరం నరకాలంగా బంధన్ ఆసుపత్రి నిర్వహణపై నీలి నీడలు నెలకొన్నాయి ఆసుపత్రిలోకి రోగులను తీసుకువెళ్లాలంటేనే జడ్చుకునే పరిస్థితి ఏర్పడిందని నగర ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు గతంలో పట్టణంలో పనిచేస్తున్న ఓ జర్నలిస్ట్ చికిత్స నిమిత్తం బంధన్ ఆసుపత్రిలో చేరగా అతన్ని ప్రాణం చివరి అంచల వరకు తీసుకువెళ్లి బదిలీ వేశారు ఈ క్రమంలో అతను అనేక రకాల ఇబ్బందులతో బ్రతుకు బండిని పీడ్చుకోవస్తున్నాడు పని నిర్వాకానికి బంధన్ ఆసుపత్రి వైద్యులే కారణమని నగర ప్రజలు ఆరోపిస్తున్నారు అదేవిధంగా ఇటీవల వరంగల్ పట్టణంలోని రంగసాయిపేట గ్రామానికి చెందిన రవీంద్రావు ఆదివారం సాయంత్రం చికిత్స నిమిత్తం బంధన్ ఆసుపత్రిలో చేరాడు అతనికి వందన ఆస్పత్రి వైద్యులు అనేక రకాల పరీక్షలు నిర్వహించి చికిత్సలు చేశారు సోమవారం ఉదయం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రవీంద్రావు అనే రోగి ఆకస్మికంగా మృతి చెందినట్లు బంధన్ ఆసుపత్రి వైద్యులు ఆయన కుటుంబ సభ్యులకు తెలిపారు దాంతో కుటుంబ సభ్యులు కంగుచున్నారు ఇంటి వద్ద నుండి ఆసుపత్రి వరకు హాయిగా కాటునొప్పితో నడిచి వచ్చిన తమ తండ్రి మరణించడం ఏమిటని లబోదిబో మొత్తుకున్నారు గంట గంటకు రవీంద్రావుకు ఎలాంటి ప్రమాదం లేదని తెలిపిన వైద్యులు చివరి నిమిషంలో మృతి చెందాడని చెప్పడం పట్ల కుటుంబ సభ్యులు తీవ్రమైన అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు ఆసుపత్రిలో నాణ్యమైన వైద్య సేవలు అందకపోవడంతో పాటుగా ఆసుపత్రులు పనిచేసే వైద్యులు బిఎంఎస్ తో పాటు ఇతర నిపుణులు కానీ వైద్యులు చికిత్సలు చేస్తున్నారని రవీందర్ రావు కుటుంబ సభ్యులు ఆరోపిస్తూ ఆసుపత్రి ముందు ఆందోళనకు దిగారు కొద్దికాలంలోనే బంధన్ ఆస్పత్రిలో ఇద్దరు రోగులు మృతి చెందడం పట్ల ప్రజలు తీవ్రంగా వ్యక్తం చేస్తున్నారు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నిస్తున్నారు నిబంధనలకు విరుద్ధంగా ఆసుపత్రులను నిర్వహించడంతోపాటు నిపుణులు కానీ వైద్యులతో వైద్య సేవలు అందించడం రోగుల పాలిట శాపంగా మారుతున్నాయని ప్రజలు విమర్శిస్తున్నారు గతంలో అపెండెక్స్ నొప్పితో ఆసుపత్రిలో చేరిన వ్యక్తి చికిత్స పొందుతూనే బంధన్ ఆసుపత్రిలో మరణించినట్లు ఆరోపణలు వచ్చాయి ఈ పరిణామాలపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు స్పందించి ఆసుపత్రి పై తీవ్రమైన చర్యలు తీసుకొని దాన్ని అనుమతిని రద్దు చేయాలని ప్రజలు ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారుబంధన్ ఆసుపత్రి పై అనుమానాలు హనుమకొండ నగరం నడి ఒడ్డున నిర్వహిస్తున్న బంధన్ ఆసుపత్రి నిర్వహణపై ప్రజల్లో పలు అనుమానాలు చోటుచేసుకున్నాయి బంధన్ ఆసుపత్రిలో వైద్యులు నాణ్యమైన వైద్య సేవలు అందించకపోవడం వల్ల రోగులు మరణిస్తున్నారని అపవాదులు వినిపిస్తున్నాయి సంవత్సరంన్నార కాలంగా బంధన్ ఆసుపత్రిలో ఇద్దరు రోజులు చికిత్స పొందుతూ ఆకస్మికంగా మరణించడం పట్ల ప్రజల్లో తీవ్రమైన భయాందోళన నెలకొన్నాయి ఈ క్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ప్రజల ప్రాణాలను భావిస్తున్న బంధన్ ఆసుపత్రి పై కఠినంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు బంధన్ ఆసుపత్రికి రోగులను తీసుకువెళ్లాలంటే భయపడి పరిస్థితి ఏర్పడిందని ప్రజలు బాహాటంగా విమర్శిస్తున్నారు ఆదివారం చికిత్స నిమిత్తం బంధన్ ఆసుపత్రిలో చేరిన రవీంద్రావు కుటుంబ సభ్యులు ఈ విషయమై హనుమకొండ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది ఇది ఇలా ఉంటే ఆసుపత్రి యజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరించడం వలనే ప్రజల ప్రాణాలు పోతున్నాయని మృతుల కుటుంబ సభ్యులు తీవ్రంగా విమర్శిస్తున్నారు అనుభవం లేని వైద్యుల చేత పరీక్షలు సేవలను కొనసాగిస్తుండడం పట్ల తీవ్ర అభ్యంతరాలను వ్యక్తం చేస్తున్నారు బంధన్ ఆసుపత్రి యజమాన్యంపై హత్యనేరం కింద కేసు నమోదు చేసి మందన ఆసుపత్రి మూసివేయాలని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు మందన ఆసుపత్రి పై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు వెనకాడికి వేయడం ఏమిటని ప్రజలు నిలదీస్తున్నారు చర్యలకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ముందుకు రానట్లయితే ఆసుపత్రి ముందు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ప్రజలతో కలిసి ఆందోళన చేపట్టవలసి వస్తుందని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి రొయ్యల రాజు అన్నారు. ఈ విషయమై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వివరణ కోరగా బంధన్ ఆసుపత్రి నిర్వాకంపై అధ్యయనం చేస్తామన్నారు.

# ఫీల్డ్ చైర్మన్ గా వాసాల జీవరత్నం




కమాన్ పూర్ ఇంటర్నేషనల్ మిషన్స్ ఇండియా గోదావరిఖని ఫీల్డ్ చైర్మన్ గా పాస్టర్ వాసాల జీవరత్నం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ఐఎంఐ సెక్రెటరీ అంకరి కుమార్ ప్రకటించారు. మంగళవారం కమాన్ పూర్ మండల కేంద్రంలోని కల్వరి చర్చిలో జరిగిన ఫీల్డ్ సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా ఇరుగురాల జీవన్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా దున్నపోతుల యోబు, సహాయ కార్యదర్శిగా పాస్టర్ పోతరాజు సొలోమోన్, కోశాధికారిగా వేల్పుల ఫీలిప్పు, కార్యవర్గ సభ్యులుగా పాస్టర్ బడికెల సాత్విక్, ఉప్పులేటి నెల్సన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి ఐఎంఐ సెక్రెటరీ అంకరి కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత ఇండియా మిషన్ నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా ఐఎంఐ మెయిన్ కమిటీ ఎన్నికలకు సిద్ధం కావాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో కమాన్ పూర్ కల్వరి చర్చి పాస్టర్ వడ్డేపల్లి స్వామి దాస్, పాస్టర్లు శ్రీనివాస్ ఐజక్, విక్టర్, దయాకర్ లతోపాటు సంఘ పెద్దలు విశ్వాసులు పాల్గొన్నారు

## సజావుగా కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు ప్రక్రియ

## నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలి

# జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్

కోరుట్ల, జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరుగుతుందని, కొనుగోలు కేంద్రాలకు వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అన్నారు. మంగళవారం జిల్లాలోని మెట్ పల్లి మండలం ఆరపేట,ఇబ్రహీంపట్నం మండలం వర్షకొండ,మల్లాపూర్ మండల సాతారం గ్రామాల్లో ఏర్పాటు చేసిన వారి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోలు వివరాలు, అధికారులను అడిగి తెలుసుకున్నారు. వడగళ్ల వర్షాలు పడే అవకాశాలు ఉన్నందున కొనుగోలు కేంద్రాల వద్ద అందుబాటులో తార్పలిన్ కవర్లు, ఉండాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు పంపించాలని తెలిపారు . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలోని ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరుగుతుందని, కొనుగోలు కేంద్రాలకు వచ్చిన నాణ్యమైన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు తరలిస్తున్నామని, ప్రతిరోజు మిల్లులకు పంపాలి, రవాణా నిమిత్తం లారీల కొరత ఎక్కడా లేదని జిల్లా కలెక్టర్ తెలిపారు. రైతుల దగ్గర నుంచి కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని అన్నారు.కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం 17 తేమ శాతం రాగానే కాంటా వేసి కొనుగోలు చేసి సంబంధిత మిల్లులకు తరలించాలని అన్నారు. ధాన్యం రవాణా అంశంలో వాహనాల కొరత, హమాలీల సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో కొనుగోలు కేంద్రాల వద్ద అధికారులు అప్రమత్తంగా ఉండాలని, రైతులకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ తనిఖీల్లో జిల్లా కలెక్టర్ వెంట మెట్పల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస్, డీఎస్వో డిఎం, మండలాల తహసిల్దార్లు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పొల్లాచి లైంగిక వేధింపుల కేసు..

# 9 మందికి జీవిత ఖైదు



చెన్నై మే 13 తమిళనాడులోని పొల్లాచి లైంగిక వేధింపుల కేసులో కోర్టు సంచలన తీర్పు వెల్లడించింది. తీర్పు కోసం ఆరేళ్లుగా ఎదురుచూస్తున్న బాధితులకు ఎట్టకేలకు న్యాయం జరిగింది. ఈ కేసులో తొమ్మిది మంది నిందితులను దోషులుగా నిర్ధారించిన కోయంబత్తూరు మహిళా ప్రత్యేక కోర్టు.. వారికి జీవిత ఖైదు విధించింది. బాధిత మహిళలకు రూ.85 లక్షల పరిహారం ఇవ్వాలని కోర్టు ఆదేశించింది.2019 కేసులో ఈ ముఠా మహిళలను స్నేహం పేరుతో ప్రలోభపెట్టి లైంగిక వేధింపులకు గురిచేసి బ్లాక్‌మెయిల్ చేసింది. ఓ బాధితురాలు దొంగతనం ఫిర్యాదు దాఖలు చేసిన తర్వాత ఈ కేసు మొదట వెలుగులోకి వచ్చింది. దర్యాప్తు సమయంలో పోలీసులు లైంగిక వేధింపుల ఘటనలను గుర్తించారు. తర్వాత లైంగిక దాడుల వీడియోలు ఆన్‌లైన్‌లో ప్రత్యక్షం కావడంతో తమిళనాడు అంతటా ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది, అప్పటి పాలక ఎంఆఓఐపై నిరసనలు, రాజకీయ వ్యతిరేకతకు దారితీసింది. ఆఓఐ, ఇతర ప్రతిపక్ష పార్టీలు ఈ అంశంపై ర్యాలీ చేసి, మహిళల భద్రతను కాపాడటానికి న్యాయం, వ్యవస్థాగత సంస్కరణల కోసం పిలుపునిచ్చాయి.ప్రారంభంలో ఈ కేసును క్రైమ్ బ్రాంచ్, క్రిమినల్ ఇన్వెస్టిగేషన్ డిపార్ట్‌మెంట్ (అః-అఎఆ) దర్యాప్తు చేసింది. తరువాత తీవ్రమైన ప్రజా ఒత్తిడితో ఈ కేసును సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (అఃఎ)కి బదిలీ చేశారు. అప్పటి నుంచి ఆరేళ్లుగా ఈ కేసులో దర్యాప్తు చేస్తున్న సిబిఐ.. అన్ని ఆధారాలను సేకరించి కోర్టుకు సమర్పించారు. దీంతో మహిళా కోర్టు జడ్జీ జస్టిస్ నందిని దేవి.. నిందితులుగా ఉన్న తిరునావుకరసు, శబరీషన్, వసంత కుమార్, సతీష్, మణివన్నన్, హరన్‌పాల్, బాబు, ఆరులనాథం, అరుణ్ కుమార్ లను భారత శిక్షాస్మృతిలోని బహుళ సెక్షన్ల కింద దోషులుగా నిర్ధారించి జీవిత ఖైదు విధించింది.

## వేల కోట్లు పెట్టి ప్రాజెక్టులు నిర్మిస్తే, వైసిపి ప్రభుత్వం మెయింటెన్స్ కూడా లేకుండా గాలికొదిలేసింది

### ఎపి మంత్రి నిమ్మల రామానాయుడు




అమరావతి మే 13 వేల కోట్లు పెట్టి ప్రాజెక్టులు నిర్మిస్తే, వైసిపి ప్రభుత్వం మెయింటెన్స్ కూడా లేకుండా గాలికొదిలేసిందని ఎపి మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. ఇరిగేషన్ పనుల మరమ్మత్తుల కోసం సిఎం చంద్రబాబు నాయుడు రూ.344 కోట్లు నిధులు మంజూరు చేశారని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సాగునీటి సంఘాల ఆధ్వర్యంలో రూ.10 లక్షల లోపు ఉన్న పనులను చేపట్టాలని సూచించారు. పూడికతీత, గుర్రపుడెక్క తొలగింపు కోసం టెండర్లు ఆహ్వానించామని, షార్ట్ టెండర్లు పిలవాలని అన్నారు. ఈ నెలాఖరుకు పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించామని నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు.

## గుట్కా తయారీలో వాడేవి ఇవే..

## తింటే డైరెక్ట్‌గా నిత్య నరకానికే !!

గుట్కా, ఖైనీ తినే వారి సంఖ్య రోజు రోజుకు పెరుగుతోంది. అదే స్థాయిలో అనారోగ్యానికి గరవుతున్న వారు సైతం పెరుగుతోన్నారు. వీటిలో వాడే పదార్థాలు సైతం ఆరోగ్యానికి హాని కలిగిస్తాయి. అంతేకాదు..వివిధ రకాల క్యాన్సర్ల బారిన పడుతోన్న వారి సంఖ్య భారీగా పెరిగింది.దేశవ్యాప్తంగా పాన్ పరాగ్, గుట్కా, ఖైనీ తినే వారి సంఖ్య రోజూ రోజుకు పెరుగుతోంది. మరి ముఖ్యంగా ఉత్తర భారతంలో వీటిని వినియోగించే వారి సంఖ్య అత్యధికంగా ఉంది. ఈ ఉత్పత్తులు వివిధ రకాల పదార్థాలతో తయారు చేస్తారు. ఇవి రుచి, సుగంధంతోపాటు మత్తును సైతం కలిగిస్తాయి. అయితే ఈ ఉత్పత్తులు.. ఆరోగ్యానికి హానికరమని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా వీటిని వేటితో తయారు చేస్తారంటే..సాధారణ పదార్థాలురజనీగందా, పాన్ పరాగ్‌తోపాటు ఖైనీ వంటి ఉత్పత్తులు ప్రధానంగా పొగాతో తయారు చేస్తారు. వీటి రుచితోపాటు ఆకర్షణ కోసం అనేక పదార్థాలు కలుపుతారు. ఈ ఉత్పత్తులు బ్రాండ్‌ను బట్టి కొంత భిన్నంగా ఉన్నప్పటికీ.. వీటిలో ఉపయోగించే పదార్థాలు మాత్రం ..పొగాకు (టొబాకో) ఈ ఉత్పత్తులలో ప్రధానంగా పొగాకు ఉపయోగిస్తారు. రజనీగందా, పాన్ పరాగ్‌లో సన్నగా పొడిగా చేసిన పొగాకు లేదా పొగాకు సారంతో వీటిని వినియోగిస్తారు. ఇక ఖైనీలో మాత్రం తడి లేదా సన్నగా కత్తిరించిన పొగాకు ఆకులు వాడతారు. పొగాకులో ముఖ్యంగా నికోటిన్ ఉంటుంది. ఇది మత్తు కలిగిస్తుంది. దీంతో త్వరగా ఈ వ్యసనానికి బానిసలవుతారు.సున్నంఖైనీ, రజనీగందా తయారీలో సున్నం (కాల్షియం హైడ్రాక్సైడ్) విస్తృతంగా వినియోగిస్తారు. ఇది పొగాకులోని నికోటిన్‌ను విడుదల చేయడంలో సహాయపడుతుంది. దీని వల్ల వినియోగదారునికి త్వ రగా మత్తు కలుగుతుంది. వీటిని తరచూ తీసుకోవడం వల్ల నోటిలోని శ్లేష్మ పొరలను దెబ్బ తింటాయి. దీర్ఘకాల వినియోగం కారణంగా.. నోటి క్యాన్సర్‌కు దారి తీస్తుందని పలు అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి.తమలపాకుపాన్ పరాగ్, రజనీగందాలో తమలపాకు సారం లేదా వాటి పొడిని ఉపయోగిస్తారు. ఇది సాంప్రదాయ పాన్ రుచిని అందిస్తుంది. ఇక తామలపాకు ఆల్కలాయిడ్స్ కలిగి ఉంటుంది. ఇవి మత్తును కూడా పెంచుతోంది.వక్క (సుపారి) ఈ ఉత్పత్తుల తయారీలో వక్కను వినియోగిస్తారు. వక్కను సన్నగా కత్తిరిస్తారు. లేదా పొడిగా ఉపయోగిస్తారు. వక్క ఉత్తేజాన్ని కలిగిస్తుంది. ఇది వ్యసనానికి దారి తీస్తుంది. తరచూ వక్కపొడిని వినియోగించడం వల్ల నోటి ఆరోగ్యానికి హాని కలుగుతోందని హెచ్చరిస్తున్నారు. ఇక మసాలా దినుసులు, సుగంధ ద్రవ్యాలు వినియోగం.. రుచి, సువాసనల కోసం.. లవంగం, యాలకులు, దాల్చిన చెక్క, జాపత్రి, కుంకుమపువ్వు వంటి సుగంధ ద్రవ్యాలు వినియోగిస్తారు.తీపి పదార్థాలురజనీగంద, పాన్ పరాగ్‌లో రుచి కోసం చక్కెర, గ్లూకోజ్ లేకుంటే.. కృత్రిమ స్వీటెనర్లు ఉపయోగిస్తారు. ఇక కొన్ని బ్రాండ్లు అయితే తేనె లేదా బెల్లం సారాన్ని వీటి కోసం వినియోగిస్తారు.మెంథాల్, ఇతర సుగంధ రసాయనాలుమెంథాల్ లేదా పిప్పరమింట్ సారం ఈ ఉత్పత్తుల తయారీలో వాడతారు. వీటి వల్ల చల్లని అనుభూతి వస్తుంది. మరికొన్ని సందర్భాల్లో సింథటిక్ సుగంధ రసాయనాలు (ఫ్లేవరింగ్ ఏజెంట్లు) ఉపయోగిస్తారు.కాటెకు (కత్తా) కాటెకు.. ఇది గోధుమ రంగు సారం, తమలపాకుతో కలిపి ఉపయోగిస్తారు. ఇది రుచితోపాటు దాని రంగును సైతం పెంచుతుంది.రసాయన సంరక్షకాలు, రంగులువాణిజ్య ఉత్పత్తులైన రజనీగందా, పాన్ పరాగ్‌లో షెల్ఫ్ లైఫ్ పెంచడానికి సోడియం బెంజోయేట్ వంటి వాటిని ఉపయోగిస్తారు.మాగ్నీషియం కార్బోనేట్ మరికొన్ని సందర్భాల్లో.. రజనీగంద వంటి ఉత్పత్తులలో సున్నం తీవ్రత తగ్గించడానికి మాగ్నీషియం కార్బోనేట్ వంటి రసాయనాలు జోడిస్తారు. ఈ ఉత్పత్తిని నోటిలో ఉంచుకోవడాన్ని సౌకర్యవంతంగా చేస్తుంది. ఉత్పత్తుల వారీగా వివరణ ఇస్తే..రజనీగందాఇది ఒక ప్రముఖ పాన్ మసాలా బ్రాండ్. ఇది తీపి, సుగంధ రుచితో వస్తుంది.ఇందులో పొగాకు, వక్క, తామలపాకు సారం,చక్కెర, మెంథాల్, మసాలా దినుసులతోపాటు సున్నం ఉంటాయి. ఇది సాధారణంగా చిన్న ప్యాకెట్‌లలో లభిస్తుంది. నోటిలో ఉంచుకుని చప్పరించడం లేదా నవలడం కానీ చేస్తారు.పాన్ పరాగ్ఇది కూడా పొగాకు తక్కువగా ఉపయోగించి.. వక్క, కాటెకు, తామలపాకు, చక్కెర, యాలకులు, లవంగంతోపాటు కృత్రిమ సుగంధాలుంటాయి. ఇది సాంప్రదాయ పాన్ రుచిని అనుకరిస్తూ.. వినియోగదారులకు తేలికైన అనుభవాన్ని అందిస్తుంది.ఖైనీ ఖైనీ సాంప్రదాయకంగా తడి పొగాకు ఆకులతో తయారవుతుంది, ఇందులో సున్నం, కొన్నిసార్లు వక్క కలుపుతారు. ఇది సాధారణంగా చేతితో రుద్ది నోటిలో పెట్టుకుంటారు. కొన్ని ఆధునిక ఖైనీ ఉత్పత్తులలో మెంథాల్ లేదా సుగంధ ద్రవ్యాలు వినియోగిస్తారు. వీటిని తీసుకోవడం వల్ల ప్రమాదాలు.. ఈ ఉత్పత్తులలో పొగాకు, వక్క పోడి వినియోగం కారణంగా.. నోటి క్యాన్సర్, గొంతు క్యాన్సర్‌తోపాటు ఇతర జీర్ణ సమస్యలకు దారి తీస్తుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ (చిఊూ)హెచ్చరిస్తోంది. భారతదేశంలో నోటి క్యాన్సర్ కేసులలో 90% పొగాకు వినియోగంతో ముడిపడి ఉన్నాయన్నది సుస్పష్టం.వ్యసనం నికోటిన్‌తోపాటు ఆరెకోలిన్ వంటి రసాయనాలు ఈ ఉత్పత్తులను అత్యంత వ్యసనకరంగా మారుస్తాయి. భారతదేశంలో దాదాపు 20-25% జనాభా తినే పొగాకు ఉత్పత్తులకు బానిసలయ్యారని ఓ అంచనా.నియంత్రణ భారతదేశంలో పొగాకు ఉత్పత్తులపై కఠిన నియమ నిబంధలున్నాయి. రజనీగందాతో పాటు పాన్ పరాగ్ వంటి బ్రాండ్లు హెచ్చరిక లేబుల్స్ కలిగి ఉండాలి. మరికొన్ని రాష్ట్రాలలో ఈ ఉత్పత్తుల విక్రయంపై నిషేధం సైతం ఉన్నాయి.చివరగా.. రజనీగందా, పాన్ పరాగ్, ఖైనీ వంటి ఉత్పత్తులు పొగాకు, సున్నం, వక్క, తామలపాకు, మసాలా దినుసులు, చక్కెరతోపాటు సుగంధ రసాయనాలతో తయారవుతాయి. ఈ పదార్థాలు రుచి, మత్తును కలిగిస్తాయి. ఇవి దీర్ఘకాల వినియోగం తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. ఈ ఉత్పత్తుల గురించి అవగాహన పెంచడం, ఆరోగ్యకర జీవనశైలిని అవలంబించడం ద్వారా వినియోగదారులు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.

## పాదదర్శకంగా కానిస్టేబుళ్ల బదిలీ

### జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

### పనిచేసే చోట ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవాలి.

### ప్రభుత్వ ఉద్యోగికి బదిలీలు సాధారణమే

### 29 మంది కానిస్టేబుళ్లలకు కౌన్సిలింగ్ నిర్వహించి బదిలీ ఉత్తర్వులు జారీచేసిన ఎస్పీ

వనపర్తి సాధారణ బదిలీలలో భాగంగా వనపర్తి జిల్లాలో వివిధ పోలీస్టేషన్ల నందు పనిచేస్తూ 5 సంవత్సరాల సర్వీసును పూర్తి చేసుకున్న 29 మందికానిస్టేబుళ్లకు

జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ కౌన్సిలింగ్ నిర్వహించి బదిలీ ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. మీరు కోరుకున్న చోటుకు పోస్టింగ్ ఇచ్చాం అధికారుల అంచనాలకు అనుగుణంగా పనిచేయాలని అనుభవాన్ని ఉపయోగించి పోలీసు సేవలు ప్రజలకు అందించాలని దిశా నిర్దేశం చేశారు. జిల్లాలో వివిధ పోలీస్టేషన్ల నందు పని చేస్తూ సుదీర్ఘకాలం ప్రజలకు సేవలు అందించిన అనుభవం ఉన్నదని, కష్టమైన పరిస్థితుల్లో కూడా ఉద్యోగం నిర్వహించి కానిస్టేబుళ్ళు మీ యొక్క పూర్తిస్థాయి అనుభవాన్ని ఉపయోగించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, పోలీస్ స్టేషన్లో స్టేషన్ హౌజ్ అధికారి గారికి, జూనియర్స్ కు, తోటి సిబ్బందికి పనిలో సలహాలు ఇస్తూ ఆదర్శంగా ఉండాలని తెలిపారు. స్టేషన్ పరిధిలో జరిగే అసాంఘిక ,సంఘ వ్యతిరేక కార్యకలాపాలు గుర్తించి నిరోధించడంలో కృషి చేయడంలో ముందుండాలని సూచించారు. ప్రభుత్వ ఉద్యోగికి బదిలీలు సాదారణం అని అన్నారు. మంచి ఆహార అలవాట్లు కలిగి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి, సమయం దొరికినప్పుడు వ్యాయామం చేయడం, యోగ చేయడం లాంటి అలవాట్లను అలవర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డిఎస్పి, ఉమామహేశ్వరరావు, వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరరావు,, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్, నరేష్, సూపరింటెంట్, ఇంతియాజ్, పోలీసు సిబ్బంది ఉన్నారు.

## ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్ ఎం. మనుచౌదరి

హుస్నాబాద్ హుస్నాబాద్ బంజారా భవన్ వెనకాల మిషన్ భగీరథ ట్యాంక్ పక్కన ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ కోసం గుర్తించిన స్థలాన్ని జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో సందర్శించి ఆర్ అండ్ బి అధికారులకు ఆ స్థల నమూనా ఆధారంగా భవన నిర్మాణానికి ప్రణాళిక రూపొందించాలని తెలిపారు.ఎల్లమ్మ చెరువు కట్టపై సుందరీకరణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సుందరీకరణ పనులను వేగవంతం చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు తెలిపారు.పట్టణ పరిధిలోని ఉమ్మాపూర్ శివారులో గుట్ట ప్రాంతాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి చదును పనులు వేగంగా జరుగుతున్నందున నెల రోజుల్లోపు చదును చేసి ఆ స్థలాన్ని ఇంజనీరింగ్ కళాశాల నిర్మాణానికి శాతవాహన యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ కు అందించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.జిల్లెల గడ్డ ప్రాంతంలో నేషనల్ అకాడమిక్ సెంటర్ భవన నిర్మాణానికి సేకరించిన రెండు ఎకరాల స్థలాన్ని జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. స్థలాన్ని చదును చేసి శంకుస్థాపనకు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రి క్షేత్రస్థాయిలో సందర్శించి కొత్తగా 150 పడకల ఆసుపత్రి సాంక్షన్ అయినందున ఇప్పుడున్న పాత ఆసుపత్రి భాగాన్ని కూల్చేసి దాని స్థానంలో కొత్త భవన నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని టీజీ ఎంఎస్ ఐడిసి అధికారులకు జిల్లా కలెక్టర్ తెలిపారు. పాత భవనంలోని పలు విభాగాలు కొత్తగా నిర్మించిన ఎం సి హెచ్ లోకి మార్చాలని తెలిపారు.కలెక్టర్ వెంట జిల్లా గ్రంథాలయ చైర్మన్ లింగమూర్తి, ఆర్డిఓ రామ్మూర్తి, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ తదితరులు ఉన్నారు.

## పౌర్ణమి సందర్భంగా తిరుమలలో గరుడ సేవ

తిరుమలలో పౌర్ణమి గరుడసేవ అత్యంత వైభవంగా జరిగింది గరుడ వాహనం పైన తిరుమల శ్రీవారు తిరువీధుల్లో ఊరేగారు స్వామివారిని చూడడానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరవడం జరిగింది వేసవి సెలవులు కొనసాగుతున్న నేపథ్యంలో తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది బ్రహ్మోత్సవాల్లో గరుడ వాహన సేవను తిలకించలేని భక్తులు ఈ గరుడ సేవలో పాల్గొని స్వామివారి వాహన సేవను తిలకించి మ్రొక్కులు చెల్లించుకున్నారు ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా టీటీడీ కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవడం జరిగింది

## అగ్రహారం జాతరకు ఏర్పాట్లు

శ్రీకాళహస్తి మే 13 నేడు గంగమ్మ జాతర పట్టణంలోని బి.పి అగ్రహారం గంగ జాతర సందర్భంగా ఏర్పాట్లు ఘనంగా జరుగుతున్నాయి. తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ జాతర అయిన తరువాత రోజున ఇక్కడ వేడుకలు నిర్వహించడం సంప్రదాయంగా వస్తోంది. పట్టణానికి సమీపంలోని ఏ. ఎం పుత్తూరులో జ్యోతి గంగమ్మ మహోత్సవం అత్యంత సంబరంగా జరపనున్నారు. ఈ సందర్భంగా అగ్రహారం ఏ. ఎం పుత్తూరు వద్ద విద్యుద్దీపాలతో కటౌట్లు ఆకర్షణీయంగా ఏర్పాటు చేశారు. మంగళవారం ఉదయం పట్టణంలోని పొన్నాలమ్మకు విశేష రీతిలో పొంగళ్లు పెట్టి మహిళలు మొక్కులు తీర్చుకొనున్నారు. అర్ధరాత్రి న అగ్రహారంలో గంగమ్మ ఉత్సవమూర్తికి విశేష అలంకరణలు చేపట్టనున్నారు. ఏ. ఎం పుత్తూరులోని జ్యోతి గంగమ్మను సర్వాలంకృతంగా అలంకరించి జాతర వేడుకలు జరపనున్నారు. ఈ విశేషత సందర్భంగా స్థానికులతో పాటు బయటి నుంచి వచ్చే భక్తులు గంగమ్మను దర్శించుకుని మొక్కులు సమర్పించుకోవడం విశేషం

## కిషోరి వికాసం సమ్మర్ కాంపైన్ కార్యక్రమం

చాగలమర్రి లో 2,3,5, సచివాలయ పరిధిలోని కిషోరి బాలికలకు, బాలురకు బాలల యొక్క హక్కులు, చట్టాలు, పోక్సో చట్టం గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సుశీల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఇంకా ఈ కార్యక్రమానికి డిసిపిఓ స్వప్న ప్రియదర్శిని హాజరై పోక్సో చట్టం గురించి బాలల హక్కుల చట్టాల గురించి తెలియజేశారు. బాల్య వివాహాలు జరిగినప్పుడు అమ్మాయికి 18 సంవత్సరాలు నిండకపోయినా , అబ్బాయికి 21 సంవత్సరాలు నిండకపోయిన వారికీ పెళ్లి చేసి కాపురానికి పంపితే అబ్బాయి తరపు వారు అబ్బాయి తల్లిదండ్రులు అబ్బాయికి సంబంధించి పెళ్లికి సహకరించిన వారందరికీ కూడా 2 సంవత్సరంలు జైలు శిక్ష, మరియు లక్ష రూపాయలు జరిమానా విధించబడుతుందని, ఫోక్సో చట్టం అమలు జరిగితే అబ్బాయికి 07 సంవత్సరంల నుంచి 20 సంవత్సరం ల వరకు జైలు శిక్ష విధించబడుతుందని డిసిపిఓ స్వప్న ప్రియదర్శిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా సచివాలయాల మహిళా పోలీసులు , ఏఎన్ఎం లు, ఆశా వర్కర్లు, అంగన్వాడి కార్యకర్తలు,మరియు కిశోర బాలికలు పాల్గొనడం జరిగింది.

## 15న పిడుగురాళ్లలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

### ముఖ్య అతిథులుగా ఎంపీ లావు, ఎమ్మెల్యే యరపతినేని, కలెక్టర్ అరుణ్ బాబు

పిడుగురాళ్ల, పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గ స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ఈనెల 15వ తేదీన గురువారం ఉదయం 9 గంటలకు పిడుగురాళ్ల పట్టణంలోని మన్యం పుల్లారెడ్డి జిల్లా పరిషత్ ప్రభుత్వం లత పాఠశాల నందు నిర్వహించడం జరుగుతుందని పిడుగురాళ్ల మండల తహసిల్దార్ మధుబాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు శ్రీకృష్ణదేవరాయలు, గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు, పల్నాడు జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు హాజరుకానున్నట్లు తహసిల్దార్ మధుబాబు తెలిపారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో జిల్లా, మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు హాజరుకానున్నారని తహసిల్దార్ మధుబాబు తెలిపారు.

## రేవంత్ రెడ్డి ధాన్యపు రాశులను గాలికి వదిలేసి అందాల రాశుల చుట్టూ తిరుగుతున్నాడు




:హైదరాబాద్ అందాల పోటీల కోసం రివ్యూలు చేస్తున్నాడు అందాల భామలకు కుక్కలు కనబడకుండా కుక్కలను ఎత్తుకు పోయి చంపుతున్నారు. కాని దేశానికి అన్నం పెట్టే రైతన్న కోసం రివ్యూ చేయడానికి కనీస సమయం లేదు,వేలాది మంది పోలీసులను, ప్రభుత్వ అధికారులను నియమించి అందాల రాశులకు ఇబ్బంది కలగకుండా చూస్తున్నాడు కానీ రైతుల ఇబ్బందులను పట్టించుకోవడం లేదు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు.

## కార్బైడ్ వాడకాన్ని తగ్గించి...

### సహజ పద్ధతులలోనే పండ్లను మాగించి అమ్మాలి.

### .జిల్లా ఆహార భద్రత శాఖ అధికారుల సూచన

ఆళ్లగడ్డ కార్బైడ్ రసాయనం వాడి పండ్లను మాగించి వినియోగదారులకు అమ్మితే పండ్ల దుకాణాల వ్యాపారస్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఆహార భద్రతా శాఖ అధికారి వెంకటరాముడు హెచ్చరించారు. ఆళ్లగడ్డ లోని ఎం ఏ ఎస్ ఫ్రూట్స్ గోదాము ఆవరణలో మంగళవారం పండ్ల వ్యాపారస్తులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్బైడ్ వాడకం వల్ల కలిగే అనర్థాలపై రైతులు, వ్యాపారస్తులకు ఆయన అవగాహన కల్పించారు. కార్బైడ్ రసాయనం వాడకాన్ని 2013 వ సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం నిషేధించింద న్నారు. ఇది దుష్ప్రభావాలు కలిగి ఉండడం వల్ల ప్రాణాంతకమైన వ్యాధులు వచ్చే అవకాశం ఉందని ఆయన హెచ్చరించారు. కార్బైడ్, ఇథోపిన్ లను వాడి పండ్లను మాగించరాదని అధికారులు సూచించారు. సహజ సిద్ధంగా పండ్లను మాగించేందుకు వరిగడ్డిలో ఉంచడం, చీకటి గదిలో ఉంచి మాగించుకోవడం వంటి పద్ధతులు కూడా ఉన్నాయని ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ వెంకటరాముడు తెలిపారు. ఈ సందర్భంగా రసాయనాలు వాడకం వల్ల కలిగే అనర్థాలను గురించి వ్యాపారస్తులకు అధికారులు అవగాహన కల్పించారు.

# 14న విశ్వసుందరీమణుల రామప్ప సందర్శనకు సర్వం సిద్ధం

## పర్యాటకులు, ప్రజలు సహకరించాలి
## ములుగు జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర





72వ మిస్ వరల్డ్ -2025 పోటీల్లో పాల్గొనేందుకు ప్రపంచం నలుమూలల నుండి హైదరాబాద్ వచ్చిన సుందరిమణులు ఈనెల 14న సాయంత్రం 4:30 కి ములుగు జిల్లా రామప్ప చారిత్రాత్మక ఆలయాన్ని సందర్శించనున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ములుగు జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర తెలిపారు.

ఈ నెల 14న దాదాపు 35 మంది సుందరిమణులు హైదరాబాద్ నుండి బయలుదేరి ములుగులోని హరిత హొటల్కు చేరుకుంటారని అక్కడి నుండి సాంప్రదాయ వస్త్రాల్లో రామప్ప దేవాలయాన్ని సందర్శిస్తారని తెలిపారు. అనంతరం దేవాలయ ప్రాంగణంలోని సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షిస్తారని పేర్కొన్నారు.

ఈ నేపథ్యంలో చారిత్రాత్మక రామప్ప సంస్కృతిని వివరించే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు వివిధ ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. తెలంగాణ జరూర్ ఆనా.. పేరుతో నిర్వహిస్తున్న ఈ సందర్శనలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు చేశామని అన్నారు. ఎటువంటి ఘటనలు జరగకుండా భారీ పోలీస్ బందోబస్తు ఉంటుందని అన్నారు. అధికారులంతా సమన్వయంతో వారికి కేటాయించిన పనులను పూర్తి చేశారని అన్నారు.

సుందరీమణుల పర్యటన నేపథ్యంలో ఈ నెల 14న రామప్ప ఆలయానికి సందర్శకుల అనుమతి లేదని అన్నారు. భక్తులు ప్రజలు సహకరించాలని కోరారు. భద్రత దృశ్య రామప్ప నుండి ఐదు కిలోమీటర్ల వరకు డ్రోన్ కెమెరాలు ఎగురవేయడం పూర్తిగా నిషేధించామని అన్నారు. కార్యక్రమ విజయవంతానికి ప్రతీ ఒక్కరూ సహకరించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేసారు

# పుల్కల్ మండలం లో దారుణం

## అంగన్వాడి టీచర్ ను హత్య చేసి ఆపై కాల్చివేసిన దుండగులు
## గుర్తు తెలియని శవంగా గుర్తించి పూడ్చివేసిన పోలీసులు
## చేగుంట సమీపంలో జయమ్మ శవాన్ని గుర్తించిన పోలీసులు
## 6,అదృశ్యం 12, ఆచూకీ లభ్యం



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి (మే 13 ప్రజాబలం)** సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గంలోని పుల్కల్ మండల బస్వాపూర్ గ్రామానికి చెందిన జయమ్మ 56, సం, విధి నిర్వహణలో భాగంగా అంగన్వాడీ టీచర్ విధులకు వెళ్లి అదృశ్యమైంది, ఆరు రోజుల తర్వాత చేగుంట పోలీస్ స్టేషన్ సమీపంలో జాతీయ రహదారి పక్కన శవమై తేలింది, ఆమెను ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు, అంగన్వాడి సెంటర్ నుంచి కిడ్నాప్ చేసి, ఎక్కడో హత్య చేసి, అనుమానం రాకుండా చేగుంట మీదుగా తూప్రాన్ వెళ్లే ప్రధాన రహదారి పక్కన, శవాన్ని పడవేసి కాల్చివేశారు, ఈ విషయాన్ని గత మూడు రోజుల క్రితం, చేగుంట పోలీసులు గుర్తుతెలియని శివంగా గుర్తించి, పూర్తిగా కాలిపోయి ఉన్న మృతదేహాన్ని ప్లాస్టిక్ కవర్లో పెట్టి రెండు రోజుల పాటు ఉంచారు, ఎవరు ఆమెకు సంబంధించిన సమాచారం కానీ, గుర్తుపట్టకపోవడంతో, చేగుంట పోలీసులు పోస్టుమార్టం అక్కడే నిర్వహించి, దహన సంస్కరణలను కూడా నిర్వహించారు, కాగా చేగుంట పోలీసులు గుర్తు తెలియని మహిళా శవం లభించిందంటూ, వివిధ వాట్సాప్ గ్రూప్ లలో ఫోటోలు షేర్ చేయడంతో, జయమ్మ, కు సంబంధించిన కుటుంబ సభ్యులు, పుల్కల్ ఎస్సై క్రాంతి కుమార్ పాటిల్, చేగుంటకు వెళ్లి పరిశీలించారు, అదృశ్యమైన రోజు జయమ్మ, ఒంటిపై ఉన్న చీర ఆధారంగా శవం జయమ్మదే,అని నిర్ధారించారు, దీంతో చేసేదేమీ లేక కుటుంబ సభ్యులు బోరున ఏడ్చారు, ఇదిలా ఉంటే, ఆమె ఒంటిపై ఉన్న కమ్మలు పుస్తెలతాడు పట్టగొలుసులు చేతి వేలుకి పెట్టుకునే రింగు ( బంగారు వస్తువులు ఏమీ లేకపోవడంతో) జయమ్మను బంగారం కోసమే హత్య చేశారా, ఇంకా ఏమైనా ఇతర కారణాలు ఉన్నాయా అనే కోణంలో పోలీసులు విచారణ చేస్తున్నారు, ఈనెల 6న అదృష్టమైన జయమ్మ, ఆమె పెద్ద కుమారుడు క్రాంతి,ఏడవ, తారీఖున మా అమ్మ కనిపించడం లేదంటూ పుల్కల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు, ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని, అనుమానితులను సైతం విచారించారు, ఈ సందర్భంలోనే చేగుంట సమీపంలో శవం లభించడం, పలు అనుమానాలకు దారితీస్తుంది, ఉద్దేశ పూర్వకంగానే ఆమెను ఇక్కడి నుంచి తీసుకెళ్లి, ఎవరికి దొరకకుండా ఉండేందుకు గాను, అడవి ప్రాంతంలో ఉంచి కాల్చివేసినట్టు తెలుస్తుంది, అసలు బస్వాపూర్ గ్రామానికి చెందిన వ్యక్తులే కనుక ఆమెను కిడ్నాప్ చేసి హత్య చేస్తే చేగుంట వరకు ఎలా తీసుకువెళ్లారు, ఏ వాహనంలో వెళ్లారు అనే కోణంలో, పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు , గ్రామంలో మాత్రం, ఆమె హత్యకు కోడలుతో ఓ వ్యక్తి అక్రమ సంబంధం పెట్టుకోవడమే కారణమని ఆరోపణలు కూడా ఉన్నాయి, నిజంగానే అలా అయితే ఆమెను అంత దూరం తీసుకువెళ్లి హత్య చేయవలసిన పరిస్థితి ఎందుకు వస్తుంది, తమపై అనుమానం రావద్దని ఉద్దేశంతోనే అంతదూరం తీసుకెళ్లార అనే అనుమానాలు కూడా వ్యక్తం అవుతున్నాయి, ఇదిలా ఉంటే పుల్కల్ పోలీసులు మాత్రం కచ్చితంగా హత్య చేసిన నిందితులను త్వరలోనే పట్టుకుంటామని తెలిపారు...

# రాజన్న ఆలయం మూసివేతపై ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వివరణ.

**ప్రజలు, నాయకులు అనువంశికుల సూచనలను, పరిగణలోనికి తీసుకొని ముందుకు వెళ్తున్నాం.**

**ఒకరిద్దరు విమర్శించిన వారిని అనుకూల దృక్పథంతోనే చూస్తున్నాం.**

**విప్పి కుప్ప పెట్టేది లేదు... విస్తరణ మాత్రమే చేస్తున్నాం...**

**శీఘ్ర దర్శనం కల్పించేలా ఏర్పాట్లు... ఆలయం మూసివేత తర్వాత భీమేశ్వర ఆలయంలో దర్శనాలు.**

**వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.**



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** శృంగేరి పీఠాధిపతుల సలహాలు సూచనలు మేరకే రాజన్న ఆలయ అభివృద్ధి చేస్తున్నామని వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఆలయానికి వచ్చే భక్తుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో ఆలయాన్ని విస్తరిస్తున్నమని, వచ్చే భక్తులకు శీఘ్ర దర్శనాన్ని కల్పించే విధంగా ఏర్పాట్లను చేస్తున్నమని ఆయన అన్నారు. ఆలయాన్ని బంధి చేసి విస్తరణ పనులు చేయబోమని, గర్భగుడిలో నిత్యం పూజలు జరుగుతాయని అన్నారు. రాజన్న భక్తులకు భీమేశ్వరాలయంలో దర్శనాలు కల్పిస్తున్నామని తెలిపారు. దశాబ్దికాలంగా వెనుకబడిన ఆలయ అభివృద్ధిని మేం చేస్తుంటే కొందరు వ్యక్తులు అడ్డుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాజన్న ఆలయ అభివృద్ధిపై రాజకీయ పక్షాల నాయకులు, వేములవాడ పట్టణ ప్రజలు, రాజన్న భక్తులు పూర్తిస్థాయిలో సహకరించాలని ఆయన కోరారు.

# బద్ది పోచమ్మ ఆలయానికి పోటెత్తిన భక్తులు.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయమైన శ్రీ బద్ది పోచమ్మ అమ్మవారి ఆలయానికి మంగళవారం రోజున భక్తులు బోనాలతో పోటెత్తినారు. మంగళవారం వేకువ జాము నుండి భక్తులు కుటుంబ సమేతంగా బద్ది పోచమ్మ అమ్మవారికి నైవేద్యం తయారుచేసి, నెత్తిన బోనం ఎత్తుకొని, డప్పు చప్పుల మధ్య లయబద్ధంగా నృత్యాలు చేస్తూ, బద్ది పోచమ్మ ఆలయానికి చేరుకున్నారు. క్యూలైన్లలో చిన్నాచితక, ముసలి ముతక, మహిళ, పురుష భేదాలు లేకుండా గంటల తరబడి వేచియుండి బద్ది పోచమ్మ అమ్మవారికి బోనంతో పాటు, బెల్లం శాఖ, కల్లు శాఖ, పసుపు, కుంకుమలు సమర్పించి, తమ పాడి పంటలను, తమ పిల్లలను, చల్లంగా చూడు తల్లి అంటూ మొక్కుకున్నారు. బద్ది పోచమ్మ అమ్మవారి ఆలయంలో బోనం సమర్పించడానికి మంగళవారం రోజున సుమారు మూడు గంటల సమయం పట్టింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ అధికారులు తగిన ఏర్పాట్లు చేసినారు.

# రాజన్న ఆలయ అభివృద్ధిని, రోడ్డు వెడల్పు పనులను అడ్డుకోవడం తగదు.

## వేములవాడ రూరల్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వకుళావరణం శ్రీనివాస్.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 సంవత్సరాలు అవుతుంది.. పైగా నరేంద్ర మోడీ వేములవాడ రాజన్న ఆలయానికి వచ్చిన అది రాజకీయం కోసం మాత్రమే వచ్చారు అని, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఒక్క రూపాయి రాజన్న ఆలయానికి ఇవ్వలేదని, కనీసం అభివృద్ధి చేస్తాను అని ప్రకటన కూడా చేయలేదని వేములవాడ రూరల్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వకులాభరణం శ్రీనివాస్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశాడు.

ఇన్ని సంవత్సరాలు రాజన్న ఆలయ అభివృద్ధి కోసం ఏనాడు కూడా ఒక్క ధర్నా చేయని వారు, రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని అంటే అడ్డుకోవడం ఏమిటని..? ఇట్టి విషయంపై వేములవాడ పట్టణ ప్రజలు, రాజన్న భక్తులు ఆలోచన చేయాలని అన్నారు.

కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని చెప్పి పది సంవత్సరాలు మోసం చేశారని, ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందని, పైగా వేములవాడకు వచ్చి ప్రతి సంవత్సరం 100 కోట్ల రూపాయలతో వేములవాడ ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని, ఆలయ విస్తరణ పనులు మొదలు పెడతామని చెప్పిన నేటికీ ఒక్క రూపాయి ఆలయ అభివృద్ధికి గత ప్రభుత్వం కేటాయించలేదని ఇట్టి విషయాన్ని వేములవాడ పట్టణ ప్రజలు గ్రహించాలని ఆయన కోరారు.

రాజన్న దేవుడు మీ సొంతం కాదు రాజకీయం చేయడానికి, కోట్లాదిమంది భక్తుల ఇలవేల్పు, భక్తులకు సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.

కోట్లాదిమంది భక్తులు ప్రతినిత్యం వేములవాడ దైవ దర్శనానికి వస్తున్న సందర్భంగా ఆగమ శాస్త్ర ప్రకారమే, అర్చకులు అభిప్రాయాల ప్రకారమే, పీఠాధిపతుల సూచనల ప్రకారమే ఆలయ అభివృద్ధి పనులు జరుగుతాయని అని పేర్కొన్నారు.

రాజన్న ఆలయంలో దేవుడికి నిత్యం జరిగే పూజలు యధావిధిగా కొనసాగుతాయి అని తెలిపారు.

రాజన్న భక్తులకు ప్రత్యామ్నాయంగా భీమేశ్వర ఆలయంలో దర్శనాలు, పూజలు, కోడె మొక్కులు యధావిధిగా కొనసాగుతాయని తెలిపారు.

బుధవారం జరిగే వేములవాడ పట్టణ బందుకు ప్రజలు సహకరించకండి.

రాజన్న ఆలయ అభివృద్ధి, రోడ్డు వెడల్పు పనులు ఆగవని, ఎవరైతే స్వార్థం కోసం బంద్ చేస్తున్నారో పట్టణ ప్రజలకు తెలుసు అన్నారు.

# అందోల్ శ్రీ రంగనాథ స్వామి జాతర ఉత్సవాలు

## ఈనెల 13 నుంచి 19 వరకు నిర్వహణ



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి (మే 13ప్రజాబలం )** సంగారెడ్డి జిల్లా, ఆందోల్ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రమైన ఆందోల్ గ్రామంలోని, శ్రీ రంగనాథ స్వామి దేవాలయ జాతర వార్షికోత్సవలు ఈనెల 13 నుండి 19 వరకు నిర్వహించడం జరుగుతుందని, ఆలయ కమిటీ వారు తెలిపారు, కొన్ని వందల సంవత్సరాల క్రితం, నిర్మాణం చేసిన శ్రీ రంగనాథ స్వామి ఆలయ జాతర, ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని, ఈరోజు వివిధ కార్యక్రమాలు నిర్వహించి, ఈనెల 19న రథోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు..

# వేములవాడ రాజన్న ఆలయం మూసివేత వచ్చే నెలలో కాదు.

రాజన్న ఆలయం పై వస్తున్న వదంతులను నమ్మకండి.
భీమేశ్వర ఆలయంలో సౌకర్యాలు ఏర్పాటు చేసిన తర్వాతనే పునర్నిర్మాణ పనులు మొదలు.
రాజన్న ఆలయ అభివృద్ధికి దేవస్థానం నిధులు వాడడం లేదు, రాష్ట్ర ప్రభుత్వ నిధులతోనే పునర్నిర్మాణ పనులు మొదలు.
మీడియా సమావేశంలో వెల్లడించిన ఆలయ ఈ ఓ వినోద్ రెడ్డి,



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణం ఏర్పట్లపై మంగళవారం రోజున సాయంత్రం ఆలయ ఈవో వినోద్ రెడ్డి రాజన్న ఆలయ ఓపెన్ స్లాబ్ లో మీడియా సమావేశంలో వివరణ ఇవ్వడం జరిగింది. జూన్ 15వ తేదీన ఆలయం మూసివేస్తున్నట్లు సోషల్ మీడియాలో వస్తున్న వదంతులను ఎవరు కూడా నమ్మవద్దని, అది కేవలం అపోహాలు మాత్రమేనని ఆయన కొట్టి పారేశారు. రాజన్న ఆలయ పునర్నిర్మాణ పనులు చేపడితే ముందుగా వచ్చేటటువంటి భక్తులకు భీమేశ్వరాలయంలో సకల సౌకర్యాలు ఏర్పాటు చేసిన తర్వాతే అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని ఆయన వివరించారు. శృంగేరి పీఠాధిపతి అనుమతులు, దేవాదాయ ధర్మాదాయ శాఖ సలహాలు, సూచనలు, రాష్ట్ర ప్రభుత్వ తోడ్పాటు, స్థానిక ఎమ్మెల్యే కృషితో ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దబోతున్నట్లు దీనికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన కోరారు. ఆలయ నిర్మాణ పనులు ఎప్పుడు చేపడతామన్నది మరి కొద్ది రోజుల్లోనే మీడియా ముందు స్పష్టత ఇస్తామని ఆయన వ్యాఖ్యానించారు. రాజన్న ఆలయ అభివృద్ధికి ఆలయ నిధులు వాడడం లేదని, కేవలం రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్న నిధులనే ఆలయ పునర్నిర్వాణానికి వాడకం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

## 23 సినిమా పోస్టర్ లాంచ్

## ఈనెల 16వ తేదీన రిలీజ్ అవుతున్న 23 సినిమా పోస్టరు





**ఖమ్మం ప్రతినిధి మే 13 (ప్రజాబలం)** ఖమ్మం %AR ACP% నీరటి నరసయ్య ఊరేగింపు మరియు అనేక సినిమాలు నిర్మించిన నిర్మాత మరియు నటులు ప్రముఖ వ్యాపారవేత ఖమ్మం కళాపరిషత్ అధ్యక్షులు డాక్టర్ నాగబత్తిని రవి ఖమ్మం జిల్లా విజయ డైరీ డైరెక్టర్ మురళి హైకోర్టు న్యాయవాది పల్లా రాజశేఖర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు లింగాల రవి ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మట్టే గురుమూర్తి ఆవిష్కరించినారు ఈ సినిమాలో ఖమ్మం కొనిజర్లకు చెందిన ప్రముఖ గాయకులు జాన్ ఫోక్ సాంగ్ పడటం జరిగింది.. ఈ సినిమాని చూసి ఆదరించవలసిందిగా ఏసిపి నాగబత్తిని రవి డిడి మురళి తెలియజేసినారు ఈ కార్యక్రమంలో కళాకారులు మిమిక్రీ సుధాకర్ ప్రముఖ గాయకులు జాన్ పాగి వెంకన్న నకిరేకంటి వెంకటేశ్వర్లు పరకాల అజయ్ ఎం కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# జిల్లా పౌరసంబంధాల అధికారిగా యం.కృష్ణ మూర్తి బాధ్యతల స్వీకరణ



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మే13** : మంచిర్యాల జిల్లా పౌరసంబంధాల అధికారిగా యం. కృష్ణమూర్తి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. మంచిర్యాల జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో జిల్లా కలెక్టర్,జిల్లా అదనపు కలెక్టర్ లను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. ప్రస్తుతం ఓ.డి.పై జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పని చేస్తుండగా పూర్తి అదనపు బాధ్యతలతో ఇక్కడకు వచ్చారు.

## ముగ్గురు ఉగ్రవాదులను లేపిసిన ఆర్మీ

శ్రీనగర్, మే 13 జమ్ముకశ్మీర్‌లోని షోపియాన్‌లో ఉగ్రవాదుల కదలికలు గుర్తించిన భారత బలగాలు అప్రమత్తమయ్యాయి. షోపియాన్‌లో జరిగిన ఎన్‌కౌంటర్ లో ముగ్గురు ఉగ్రవాదులు హతమయ్యారని సమాచారం. షోపియాన్‌లోని కెల్లర్ అడవి ప్రాంతంలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ సమయంలో టెర్రరిస్టులు కాల్పులు జరిపారు. దాంతో అప్రమత్తమైన బలగాలు ఎదురుకాల్పులు జరపగా కొందరు ఉగ్రవాదులు హతమయ్యారు. షోపియాన్ ప్రాంతంలో ఇంకా ఎదురుకాల్పులు కొనసాగుతున్నాయి. షుక్రూకెల్లర్ ప్రాంతంలో ఉగ్రవాదులు ఉన్నారనే సమాచారంతో తనిఖీలు చేపట్టగా భద్రతాబలగాలపై ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. అప్రమత్తమైన భద్రతా బలగాలు ఉగ్రవాదుల కాల్పులను తిప్పికొడుతున్నాయి. ఆ ప్రాంతంలో ఏమైనా బాంబులు అమర్చరా అని తనిఖీలు చేపట్టారు. ఇటీవల పహల్గాం ఉగ్రదాడి.. అనంతరం భారత్, పాక్ మధ్య ఉద్రికత్తల నేపథ్యంలో పలు ప్రాంతాల్లో భారత ఆర్మీ ఆపరేషన్ కొనసాగిస్తోంది. ఉగ్రవాదుల ఏరివేతకు అన్ని చర్యలు చేపట్టింది. అనుమానస్పదంగా కనిపించిన వారిని సైతం వివరాలు ఆరా తీసి, తనిఖీలు కొనసాగిస్తు?న్నారు.పహల్గాం ఉగ్రవాద దాడిలో పాల్గొన్న ముగ్గురు ఉగ్రవాదుల పోస్టర్లను భద్రతా సంస్థలు ఏర్పాటు చేశాయి. షోపియాన్‌లోని వివిధ ప్రాంతాలలో కనిపించిన ఈ పోస్టర్లు 2019లో పుల్వామా తరువాత కాశ్మీర్ లోయలో జరిగిన అత్యంత దారుణమైన ఉగ్రదాడికి పాల్పడిన ఉగ్రవాదుల గురించి సమాచారం ఇచ్చిన వారికి రూ. 20 లక్షల బహుమతిని ఇస్తామని ప్రకటించారు. ఉగ్రవాదుల సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని, ఏ భయం లేకుండా తమకు సమాచారం ఇవ్వాలని అధికారులు హామీ ఇచ్చారు.

# వేములవాడ నేటి బంద్ ను విజయవంతం చేయండి.

అభివృద్ధికి మేము అడ్డు కాదు, అభిషేక ప్రియుడికి దర్శనాలు ఆపొద్దు.
వ్యక్తిగూర్చి, వ్యవస్థ గూర్చి కాదు మా పోరాటం.
బిజెపి పట్టణ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** రాజన్న ఆలయ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో బుధవారం రోజు నిర్వహించే వేములవాడ పట్టణ బంద్ ను పట్టణ ప్రజలు వ్యాపార వర్తక సంఘాలు విజయవంతం చేయాలని వేములవాడ పట్టణ బిజెపి అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్ పిలుపునిచ్చారు. వేములవాడ పట్టణంలో మంగళవారం రోజున మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. అభివృద్ధికి మేము అడ్డుపడడం లేదని, అభివృద్ధి జరగాల్సిందేనని కానీ అభివృద్ధి చేసే క్రమంలో ప్రసిద్ధ ఆలయాలు అయోధ్య, తిరుపతి, యాదగిరిగుట్ట ఆలయాలను సైతం మూసి వేయలేదని, భక్తులకు దర్శనాలు, స్వామివారికి కైకర్యాలు నిర్వహించారు. కానీ వేములవాడ రాజన్న ఆలయాన్ని మూసి వేస్తాం అనడం శోచనీయమన్నారు. మహాశివుడు అభిషేక ప్రియుడు శివుడికి అభిషేకాలు నిర్వహించకపోతే వేములవాడకు ఏమవుతుందోనని ప్రజలు భయాందోళనలో ఉన్నారన్నారు. ఒక వ్యక్తి గురించి, వ్యవస్థ గురించి ఆలయ పరిరక్షణ సంస్థ ఏర్పడలేదని ఆయన స్పష్టం చేశారు. పుర ప్రముఖులతో సమావేశం ఏర్పాటు చేసి అందరి ఆలోచనలను, సూచనలను పరిగణలోకి తీసుకొని, ఆలయ అభివృద్ధిని కొనసాగించాలని వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను ఆయన కోరారు.

## మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థులను సిద్ధం చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మే 13 :** మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థులను సిద్ధం చేయాలని, ఉపాధ్యాయులతోనే సమాజ మార్పు సాధ్యం అవుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ మండలం తీగల్ పహాడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.యాదయ్యతో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...ఉత్తమమైన, ఆదర్శనీయమైన సమాజ స్థాపనలో విద్యార్థులను సిద్ధం చేయవలసిన గురుతర బాధ్యత ఉపాధ్యాయులదేనని అన్నారు.విద్యార్థి సంపూర్ణ మూర్తిమత్వ సాధన కేవలం ఉపాధ్యాయులతోనే జరుగుతుందని,మంచి ఉపాధ్యాయులు ఉత్తమ విద్యార్థులను తయారు చేయగలుగుతారని, సామర్థ్యాల పెంపుకై నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమానికి ప్రతి ఉపాధ్యాయుడు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఉపాధ్యాయుడు నిత్య విద్యార్థి అని,తాను నేర్చుకుంటూ విద్యాబోధన చేసినప్పుడే విద్యార్థులలో గుణాత్మకమైన మార్పు సాధ్యమవుతుందని తెలిపారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాలు నూతనమైన విషయాలను తెలియజేస్తాయని,ప్రతి ఉపాధ్యాయుడు శిక్షణలో అందిస్తున్న అంశాలను ఆకళింపు చేసుకొని పాఠశాల స్థాయికి తీసుకువెళ్ళి విద్యార్థులలో ఆశించిన మార్పుల సాధన లక్ష్యంగా పని చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్షసమన్వయకర్తలు చౌదరి,సత్యనారాయణమూర్తి,కోర్స్ డైరెక్టర్ జి.రామన్న, రిసోర్స్ పర్సన్లు మహేష్, రాజేశ్వరి,రమేష్,రాజన్న, వివిధ మండలాలకు చెందిన సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జిల్లాలో టి.బి.ముక్త్ భారత్ అభియాన్ పకడ్బంధీగా నిర్వహించాలి

## జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజ్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మే 13 :** దేశ వ్యాప్తంగా చేపట్టిన టి.బి.ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని జిల్లాలో సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజ్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ప్రోగ్రామ్ అధికారులు, వైద్యాధికారులు, ఎం.ఎల్.హెచ్.పి.సూపర్వైజర్లు, టి.బి. నియంత్రణ అధికారులు, సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ టి.బి. ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం జిల్లాలో 19 నుండి ప్రారంభించడం జరుగుతుందని,ఈ కార్యక్రమం 100 రోజుల పాటు కొనసాగుతుందని తెలిపారు.టి.బి.ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా తొందరగా వ్యాధిని గుర్తించడం,సరైన చికిత్స అందించడం,ప్రజలలో మధుమేహం,హెచ్.ఐ.వి., క్యాన్సర్,గుండె,కిడ్నీ, కాలేయ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న వారిని గుర్తించి పరీక్షలు చేయించడం జరుగుతుందని,జిల్లాలోని 100 శాతం ప్రభావిత ప్రాంతాలలో వైద్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి గ్రామంలో ఆశా, ఆరోగ్య కార్యకర్తలు, ఎం.ఎల్.హెచ్.పి.ల ద్వారా ప్రభావిత వ్యాధిగ్రస్తులను గుర్తించి వారికి గ్రామంలోనే పరీక్షలు నిర్వహించేందుకు గాను 2 వాహనాలు కేటాయించి ఎక్స్రే, పరికరాలు,సాంకేతిక నిపుణులను అందుబాటులో ఉంచడం జరుగుతుందని,60 సంవత్సరాల పైబడిన వారికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.జిల్లాలోని 100 ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలలో 10 వ్యాధి లక్షణాలలో జ్వరం, 2 వారాలకు మించి దగ్గు, ఛాతినొప్పి,ఆకలి మందగించడం,బరువు తగ్గిన,గవద బిళ్ళలు, వాపులు,తెమడలో రక్తం రావడం వంటి లక్షణాలు ఉన్నట్లయితే పరీక్షలు చేయడం జరుగుతుందని, వ్యాధి నిర్ధారణ అయి వారికి నిక్షయ పోషణ్ పథకం క్రింద ప్రతి నెల 1 వేయి రూపాయలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఎక్స్రే పరీక్ష ద్వారా 24 గంటలలో వ్యాధి నిర్ధారణ చేయడం జరుగుతుందని, గ్రామంలో వ్యాధి వ్యాప్తి చెందకుండా ప్రజాప్రతినిధులు, మీడియా,స్వచ్ఛంద సంస్థలు, ప్రైవేట్ వైద్యులు, ప్రముఖులు,స్వయం సహాయక సంఘాల సభ్యులు,యువజన సంఘాలు,టి.బి.వ్యాధి వచ్చిన కోలుకున్న వారు, నిక్షయ మిత్రల సహాయంతో ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. 2 రోజులలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో అవగాహన కార్యక్రమాలు చేపడుతూ ప్రజలకు తెలిసే విధంగా విస్తృత ప్రచారం నిర్వహించేందుకు కార్యచరణ రూపొందించుకోవాలని తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం మాతా శిశు సంరక్షణ, టీకాల కార్యక్రమం, హెచ్.ఐ.వి.ఎయిడ్స్,లింగ నిర్ధారణ,ప్రైవేట్ ఆసుపత్రులలో వైద్య సేవలు, ఆసుపత్రి ప్రసవాలు అంశాలపై ప్రోగ్రామ్ అధికారులకు అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ సుధాకర్నాయక్,డాక్టర్ ఎస్.అనిత,డాక్టర్ ఎ.ప్రసాద్, డాక్టర్ కృపాబాయి,డాక్టర్ అనిల్, జిల్లాలోని 150 మంది వైద్యాధికారులు, ఎం.ఎల్.హెచ్.పి.లు, పర్యవేక్షకులు, జిల్లా టి.బి. మేనేజర్ సురేందర్, మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా డెయిరీ ఏర్పాటుతో మహిళల ఆర్థికాభివృద్ధి



**పరకాల నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి** పరకాల నియోజకవర్గంలోని దామెరలో మహిళలు ఆర్థికాభివృద్ధిని సాధించేందుకు మహిళా డెయిరీని ఏర్పాటు చేస్తున్నట్లు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు.

మంగళవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ మహిళా సొసైటీలో పరకాల నియోజకవర్గం లోని మహిళా రైతులకు శిక్షణ కార్యక్రమానికి హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు పి. ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి గారు పాల్గొన్నారు.



ఈ సందర్భంగా ముల్కనూర్ సొసైటీ ద్వారా పాడి రంగంలో మహిళలు ఏ విధంగా పురోభివృద్ధి సాధిస్తున్నారనే వివరాలను నిర్వాహకులను ఎమ్మెల్యే, కలెక్టర్లు అడిగి తెలుసుకున్నారు. మహిళా రైతులకు అందిస్తున్న శిక్షణ కార్యక్రమాలను గురించి సొసైటీ నిర్వాహకులు ఎమ్మెల్యే, కలెక్టర్లకు వివరించారు.

అనంతరం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ.... మహిళా డెయిరీ గురించి తెలుపుతూ 6 మండలాలలోని మహిళా రైతులతో డెయిరీని ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.ఇందుకు గాను 53 కోఆపరేటివ్ సంఘాలను రిజిస్ట్రేషన్ చేయించినట్లు పేర్కొన్నారు. ఏర్పాటు చేయనున్న డెయిరీని నిర్వహించే విధంగా పాల డెయిరీని గత కొన్నేళ్లుగా స్ఫూర్తిదాయకంగా, విజయవంతంగా నిర్వహిస్తున్న ముల్కనూరు డెయిరీ ద్వారా శిక్షణ ఇస్తునట్లు పేర్కొన్నారు.త్వరలో దామెర మండలం లో డెయిరీ ఏర్పాటు చేస్తునట్టు తెలిపారు. మహిళా రైతుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న పాల డెయిరీ ద్వారా కల్తీ లేని స్వచ్ఛమైన పాలు సరఫరా చేయడం, మహిళలని వ్యాపారరంగం లో ముందుకు తీసుకెళ్ళాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నట్లు చెప్పారు. డెయిరీ ఏర్పాటు ద్వారా మహిళల ఉపాధి కల్పనకు సాధ్యమవుతుందని తెలిపారు. 6 మండలాలలో పాడిపశువుల సర్వే, పాల దిగుబడుల సర్వే పూర్తయి నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో హనుమకొండ వరంగల్ జిల్లాల గ్రామీణ అభివృద్ధి అధికారులు మేన శ్రీను, కౌసల్య దేవి, ఇతర అధికారులు, మహిళా రైతులు పాల్గొన్నారు.

## సజావుగా జరుగుతున్న టి.జీ పాలీసెట్ ప్రవేశ పరీక్ష :: జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

### పాలిసెట్ ప్రవేశ పరీక్ష కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్



**రాజన్న సిరిసిల్ల జిల్లా, మే-13 (ప్రజాబలం ప్రతినిధి)** సిరిసిల్ల జిల్లాలో పాలిసెట్ ప్రవేశ పరీక్ష సజావుగా జరుగుతుందని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తంగళ్ళపల్లి,గీతా నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న టి.జి.పాలిసెట్ - 2025 ఎంట్రెన్స్ ఎగ్జామ్ పరీక్ష కేంద్రాలను పరిశీలించారు.ఈ పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాల తరగతి గదులన్నింటిని తిరిగి పరీక్ష విధానాన్ని తనిఖీ చేశారు. పాఠశాలలో ఏర్పాటుచేసిన సీ.సీ.టి.వి. కెమెరాలు పనితీరు వివరాలను అడిగి తెలుసుకున్నారు. పాలీసెట్ ప్రవేశ పరీక్ష సజావుగా ప్రశాంతంగా జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.తంగళ్ళపల్లి జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో నిర్మిస్తున్న అదనపు తరగతి గదులను త్వరగా పూర్తి చేయాలని ప్రిన్సిపల్ శంకర్ నారాయణ ఆదేశించినారు. అదే విధంగా పాఠశాల ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన బోరునకు మోటర్ ఏర్పాటు చేయాలని ప్రిన్సిపాల్ కోరగా పంచాయతీ సెక్రటరీకి ప్రతిపాదనలు సమర్పించవలసిందిగా ప్రిన్సిపల్ కు తెలిపారు.ఈ తనిఖీల్లో జిల్లా కలెక్టర్ వెంట (ప్రిన్సిపాల్) చీఫ్ సూపర్డెంట్లు శంకర్ నారాయణ, శారద, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.







## ఉరి వేసుకొని వ్యక్తి మృతి

**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ మే 13 :** మంచిర్యాల జిల్లాలోని లక్షెట్టిపేట పట్టణంలోని గోదావరి రోడ్డుకు చెందిన తొగరి రాజేశ్ ఏ ఎల్లయ్య అనే 40 సంవత్సరాల వ్యక్తి మంగళవారం ఇంట్లో ఎవరు లేని సమయంలో లుంగీతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకొని మృతిచెందాడు. మృతునికి బార్య ఇద్దరు ఆడ పిల్లలు ఉన్నారు.గత కొంతకాలంగా బార్యకు తనకు కుటుంబ కలహాలు రావడాంతో బార్య సుమలత తన ఇద్దరు పిల్లలను తీసుకొని తన తల్లిగారు ఊరు అయిన చొప్పరిపల్లి నెల రోజుల క్రితం వెల్లిపోయింది.బార్య పిల్లలు వెళ్ళిన నుండి మృతుడు తీవ్ర మనస్తాపానికి గురై మద్యానికి బానిస అయ్యాడు.అదే క్రమంలో ఇంట్లో ఎవరు లేని సమయంలో ఆత్మహత్య చేసుకొని మృతి చెందాడు. మృతుని అక్క మామిడి రాయబోసు ఫిర్యాదు మేరకు లక్షెట్టిపేట ఎస్సై జి సురేష్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేయడం జరుగుతుంని తెలిపారు.

# మైనారిటీ సంక్షేమ గురుకులాల్లో ప్రవేశాలకు ఆహ్వానం

## కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అడ్మిషన్ల పోస్టర్ ఆవిష్కరణ



**రాజన్న సిరిసిల్ల జిల్లా, మే -13 (ప్రజాబలం ప్రతినిధి)**జిల్లాలోని అర్హులైన మైనార్టీ విద్యార్థులు మైనార్టీ సంక్షేమ గురుకులాల్లో చేరాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పిలుపునిచ్చారు. మైనార్టీ సంక్షేమ విద్యాసంస్థల్లో ప్రవేశాలకు సంబంధించిన పోస్టర్లను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో విద్యాసంస్థ బాధ్యులతో కలిసి మంగళవారం ఆవిష్కరించారు అనంతరం కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడలో మైనార్టీ గురుకుల సంక్షేమ విద్యాసంస్థలు ఉన్నాయని తెలిపారు. ఆయా విద్యాసంస్థల్లో ఐదవ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు తరగతులు కొనసాగుతాయని వెల్లడించారు. ఈ విద్యా సంవత్సరం ఐదవ తరగతిలో ప్రవేశానికి 60 సీట్లు (మైనార్టీ పిల్లలకు) కలవని, 6 నుంచి 8వ తరగతి వరకు బ్యాక్ లాగ్ సీట్లు భర్తీ చేస్తారని పేర్కొన్నారు. సిరిసిల్ల విద్యాసంస్థలో ఇంటర్ ఫస్టియర్ ఎంపీసీ, బైపిసిలో కలిపి మొత్తం 80 సీట్లు కలవని, వేములవాడలోని విద్యాసంస్థలో ఎం ఎల్ టీ (మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్) 30, డెయిరీ టెక్నాలజీ కోర్సులో 40 సీట్లు కలవని వివరించారు. పూర్తి వివరాలకు సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు..

79950 57908

73311 70865 జిల్లాలోని అర్హులైన విద్యార్థులందరూ అడ్మిషన్ పొందాలని సూచించారు.పోస్ట్ ఆవిష్కరణ కార్యక్రమంలో మైనార్టీ గురుకుల విద్యాసంస్థల జిల్లా ఇన్చార్జ్ భారతి, ఆయా విద్యాసంస్థల ప్రిన్సిపాళ్లు లక్ష్మీనారాయణ, ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

## పెళ్లి రోజు,పూట్టిన రోజు సందర్భంగా పేదింటి మహిళా పెళ్లికి లక్షెట్టిపేట ఆర్యవైశ్య సంఘం సహాయం





**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ మే 13 :** మంచిర్యాల జిల్లాలోని లక్షెట్టిపెట మున్సిపాలిటీ వ్యాపారస్తులు పల్లెర్ల మహేందర్,గౌరిశెట్టి శ్రీధర్,చింతల సతీష్ వారి పెళ్లి రోజు పుట్టిన రోజు సందర్భంగా లక్షెట్టిపేట ఐక్య వ్యాపార సంఘం అధ్యక్షులు మైలారం సుధాకర్ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబంలోని పెళ్లి కి నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. మంగవారం మంచిర్యాల జిల్లాలోని లక్షెట్టిపేట మండలం దౌడపల్లి గ్రామానికి చెందిన గుగ్గిళ సత్తయ్య సత్త్య కూతురు పెళ్లి కూతురు శివ ప్రియా ఈ నెల 18 తారికున జరగ బోయే పెళ్లికి 10 వేల విలువ గల కిరాణం సామానులు ఆ గ్రామ కార్యదర్శి సుజాత ద్వారా పేదింటి మహిళకు అంద జేయడం జరిగింది అని,నిరు పేద మహిళకు సహాయం చేయడం అభినంద నియం అని,పలువురు ఆర్యవైశ్య వ్యాపారులు నిరుపేదల అవసరాలకు ముందుంటారని ముందు ముందు రోజుల్లో కూడా తమ దృష్టికి నిరుపేదలు ఎవరైనా ఉంటే వారికి కూడా తమ వంతుగా సహాయం చేస్తామని ఐక్య వ్యాపార సంఘం అధ్యక్షులు మైలారపు సుధాకర్ హామీ ఇచ్చారు, అలాగే ఈరోజు నా తోటి వ్యాపారులు చేసిన సేవ కార్యక్రమం అభినందనీయం రాబోవు రోజుల్లో కూడ నాతోటి వ్యాపారులు మిత్రులు ఇటువంటి పెళ్లి రోజు పుట్టిన రోజు సందర్భంగా మీకు తోచిన విదంగా పేద వారికీ సహాయం అంద చేయాలని కోరుకుంటున్నాను అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పల్లెర్ల శ్రీనివాస్,కాశినాథం పాల్గొన్నారు.

## మహిళా కమిషన్ సభ్యురాలు రేవతి సందర్శన



**రాజన్న సిరిసిల్ల జిల్లా, మే-13 (ప్రజాబలం ప్రతినిధి)** తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు రేవతి రాజన్న సిరిసిల్ల జిల్లాను సందర్శించడం జరిగింది. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కలిసి జిల్లాలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను సంక్షేమ కార్యక్రమాలను చర్చించారు అంగన్వాడీ కేంద్రాలకు 50 కొత్త భవనాలు 46 పాత భవనాలకు నిధులు మంజూరు చేయడం పట్ల మహిళా శిశు సంక్షేమ శాఖ పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని మహిళల అభ్యున్నతికి కృషి చేస్తున్నందుకు కలెక్టర్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు అభినందనలు తెలియజేశారు... అలాగే సఖి కేంద్రంను సందర్శించి అక్కడ గృహహింస బాధితులు ఎదుర్కొంటున్నటువంటి పలు సవాళ్లను సమస్యలను అడిగి తెలుసుకున్నారు తదనంతరం జిల్లా సంక్షేమ అధికారితో రివ్యూ నిర్వహించి జిల్లాలో గృహహింస బాధితులకు సత్వర న్యాయం అందించేలాగా కృషి చేయాలని సూచించారు తదనంతరం మండేపల్లిలోని ప్రభుత్వ వృద్ధుల ఆశ్రమము సందర్శించి అక్కడ మహిళలకు వృద్ధులకు అందుతున్నటువంటి సదుపాయాల గురించి ఆరా తీశారు. ప్రత్యేకంగా అక్కడ ఏర్పాటు చేసిన గార్డెనింగ్, ఏసి వసతులను చూసి చాలా సంతోషం వ్యక్తపరచడం జరిగింది. రాజన్న సిరిసిల్ల జిల్లా మహిళా సంక్షేమంలో ముందున్నదని కొనియాడడం జరిగింది... ఈ కార్యక్రమంలో మహిళా సాధికారికత సిబ్బంది రోజా, రమ్య, సఖి కేంద్రం సిబ్బంది మమత, ప్రభుత్వ వృద్ధుల ఆశ్రమం సిబ్బంది మమత పాల్గొన్నారు

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com